సంపుటి-12, సంచిక-5
15వ శాసనసభ
సమావేశము-X

వెల : రూ.17-00
మార్చి 20, 2023
సోమవారం
(శక సంవత్సరము-1944
ఫాల్గుణ-28)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం	పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు)	1
2.	వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు, సభా కార్యక్రమం	1 - 13
3.	ప్రతిపక్షసభ్యుల సస్పెన్షన్	13 - 14
4.	ప్రతిపక్షసభ్యుల సస్పెన్షన్‌పై చర్చ	15 - 51
5.	వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు కొనసాగింపు	52 - 59
6.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	59 - 60
7.	డిమాండ్స్ ప్రవేశపెట్టుట	60 - 62
8.	కోత ప్రతిపాదన ప్రవేశపెట్టుట	62
9.	డిమాండ్స్‌పై చర్చ	63 - 83
10.	కోత ప్రతిపాదన వీగిపోవుట	83
11.	డిమాండ్స్ ఆమోదం	83 - 84
12.	2022 - 2023 సంవత్సరపు వ్యయ అనుబంధ అంచనాలు సభకు సమర్పణ	84 - 85
13.	గౌరవ సభాపతిచే ప్రకటనలు	85
	1. ఎంఎల్‌సిఎన్నిక సందర్భంగా లాబీల్లోకి అనుమతి నిరాకరణ	
	2. కౌన్సిల్‌లో ఆమోదం పొంది వచ్చిన బిల్లుల గురించి	
14.	ప్రభుత్వ బిల్లుల చర్చ, ఆమోదం	86 - 88
	1) The Andhra Pradesh Education (Amendment) Bill, 2023.	
	2) The Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2023.	

J.NO. 43/44

15. ప్రభుత్వ బిల్లుల ప్రవేశం, చర్చ, ఆమోదం 88 – 102

3. The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2023.
4. The Andhra Pradesh State Minorities Commission (Amendment) Bill, 2023.
5. The Registration (Andhra Pradesh Amendment) Bill, 2023.
6. The Andhra Pradesh Excise (Amendment) Bill, 2023.
7. The Andhra Pradesh Prohibition (Amendment) Bill, 2023.
8. The Andhra Pradesh 'Advocates' Welfare Fund (Amendment) Bill, 2023.
9. The Andhra Pradesh Commission for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes in the State of Andhra Pradesh (Amendment) Bill, 2023.
10. The Andhra Pradesh Milk Procurement (Protection of Farmers) and Enforcementof Safety of Milk Standards Bill, 2023

16. స్వల్ప వ్యవధి చర్చ 102 – 127

(ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు – పెట్టుబడులు – యువతకు నైపుణ్యాభివృద్ధి – ఉపాధి)

17. సభ వాయిదా (సా.గం.4.22ని.లకు) 128

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ఃఃః

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

సోమవారం, మార్చి 20, 2023

(సభ ఉ.9.00 గం.లకు ప్రారంభమైనది – గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

****

MR.SPEAKER: Now, Question hour. Question No.1768.

(సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష పార్టీ ఉప నేత శ్రీ కె. అచ్చెన్నాయుడు వాయిదా తీర్మానం ఇచ్చాము అధ్యక్షా, చర్చకు తీసుకోండి అన్నారు)

చూశాను చూశాను. ప్లీజ్. Don't try to dictate the terms to the Chair. చైర్‌కు డిక్టేట్ చేయకు. ఇచ్చారు, చూశాను. అప్రాప్రియేట్ టైంలో నేను నా నిర్ణయం చెబుతాను. అంతేగానీ, మీరు చైర్‌ను డిక్టేట్ చేయడమేంటి, కూర్చోండి.

(మీకు ఎంత హక్కు ఉందో సభ్యులుగా మాకు కూడా అంతే హక్కు ఉందని ప్రతిపక్ష పార్టీ ఉప నేత శ్రీ కె. అచ్చెన్నాయుడు అన్నారు)

ఉందో, లేదో నాకు తెలుసు.

(మాకు కూడా హక్కు ఉంది అని ప్రతిపక్ష పార్టీ ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు అన్నారు)

మీకు కూడా హక్కు ఉంది. హక్కులు లేవని నేను చెప్పడం లేదు, హక్కులను సద్వినియోగపరుచుకోండి. I have seen it.. Now, it is an appropriate time?

(ప్రతిపక్ష పార్టీ ఉప నేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మీకు ఎంత హక్కు ఉందో మాకు కూడా అంతే హక్కు ఉందన్నారు)

నాకు వార్నింగ్ ఇవ్వడం కాదు, నువ్వు చైర్‌కు డిక్టేట్ చేయకు అంటున్నాను. Do not dictate the terms to the Chair. All the times you are dictating the terms. Be careful.

ప్రశ్న నం.1768 (51) **ఆర్‌బికెల ద్వారా ధాన్యం సేకరణ**

సర్వశ్రీ డా.నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనగాని సత్యప్రసాద్ , ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలలో తేమ ఉన్న కారణంగా వరిని తిరస్కరించడమవుతున్నదనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేవడమయిందా?

ఆ) రైతు భరోసా కేంద్రాలలో ఇప్పటివరకు తీసుకువచ్చిన, కొనుగోలు చేసిన వరి పరిమాణం వివరాలేమిటి?

ఇ) రైతుల నుండి మొత్తం వరిని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**గౌరవనీయులైన పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ కారుమూరి నాగేశ్వరరావు)ఃఃః

మీరు వాయిదా తీర్మానం ఇచ్చారు, నేను చూశాను. అప్రాప్రియేట్ టైంలో నిర్ణయం తీసుకుంటానని చెప్పాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

Yes, I know the beauty of the Parliamentary Democracy in India, I know the beauty of decency of the parliamentary democracy. Your people also give respect to the democratic values. You must know the respect of the Parliamentary Democracy. Please sit down.

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU) (MINISTER FOR WATER RESOURCES (IRRIGATION): అధ్యక్షా, అచ్చెన్నాయుడుగారికి, వారి మిగతా సభ్యులందరికీ మనవి చేసేదేమంటే, ఇవాళ కూడా వారు సస్పెండ్ కావాలని నిర్ణయించుకుని వచ్చారా? లేకపోతే సభలో వారేమైనా చర్చించాలని వచ్చారా అనే విషయాన్ని తేల్చుకోవాల్సిన అవసరం ఉంది. గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారు కూడా ఆవేశపడుతున్నారు. అధ్యక్షా, ఇవాళ ఈ పంచాయతీ తొందరగా తేల్చుకుందాం. తొందరగా తేల్చుకోవడమంటే, క్వశ్చన్ అవర్‌లో వాళ్లని సస్పెండ్ చేయాలా? లేకపోతే క్వశ్చన్ అవర్ అయిపోయిన తరవాత సస్పెండ్ చేయాలా? ఏమిటి? రోజూ మమ్మల్ని సస్పెండ్ చేయండి అనే పథకంతో వారందరూ పోడియం వద్దకు వస్తున్నారు. ఇది ధర్మం కాదు. అచ్చెన్నాయుడుగారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. జీఓ నం.1 తెచ్చారని ఇవన్నీ ఏదో చెబుతున్నారు వారు. వారు పాంప్లెట్స్ తీసుకొచ్చి ప్రదర్శన చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నమే తప్ప ఈ సభలో ప్రశ్నలకు సమాధానం రాబట్టాలని గానీ, లేదా చర్చలో పాల్గొనాలనే ఉద్దేశమే వారికి లేదు. వారికి బయట చాలా పనులున్నాయి. చంద్రబాబునాయుడుగారి దగ్గరకు వెళ్లాలి. ఆయనతో ప్రెస్‌మీట్లలో పాల్గొనాలి. వారి దగ్గర ఏవో మాటలు చెప్పాలి. కాబట్టి సభను బాయ్‌కాట్ చేసి వెళ్లడం కంటే సస్పెండ్ చేయించుకుని వెళితే మంచిదనే పద్ధతిలో వారున్నారు. దయచేసి గౌరవ సభ్యులందరికీ మనవి చేసేదేమంటే డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిగారికి, గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారికి, అచ్చెన్నాయుడుగారికి, అయ్యా, తమరు ఈ రోజున సభ నుంచి సస్పెండ్ అవ్వటానికి సిద్ధమై వచ్చారా? లేక సభలో చర్చలో పాల్గొనడానికి వచ్చారా? లేకపోతే ప్రశ్నలకు సమాధానాలు తీసుకునే ఉద్దేశంతోనే వచ్చారా అన్నది తేల్చుకోవలసిన అవసరం ఉంది. రోజూ ఈ డిస్టబెన్స్ కరెక్ట్ కాదు. ఇంకా మూడు రోజులు మాత్రమే శాసనసభ ఉంది. ఈ రోజు తరవాత రెండు రోజులు సెలవు ఉంది, ఆ తరవాత మళ్లీ రెండు రోజులు ఉంది. కాబట్టి ఈ మూడు రోజులు అయినా కనీసం వారు విజ్ఞతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

వారు నాతో మాట్లాడుతున్నారు, చాలా సంతోషం. బుచ్చయ్య చౌదరిగారు వయసులో చాలా పెద్దవారు. కానీ, చిన్న పిల్లాడిలా వ్యవహరిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. క్వశ్చన్ అవర్ అయిపోయిన తరవాత వారేదైనా చెప్పదలుచుకుంటే, సభాపతి అలౌ చేస్తారో లేదో తరవాత విషయం. అంతే తప్ప, ఈ విధంగా రోజూ పోడియం వద్దకు వెళ్లి డ్యాన్స్ వేయడం, కేకలు వేయడం, ప్లకార్డులు పట్టుకోవడం లాంటి కార్యక్రమాలు చేయడం సరైన విధానం కాదు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

పోడియం వద్ద మైకు లేకపోయినా ఇప్పటికైనా చాలా బాగా మాట్లాడుతున్నారు, సంతోషం. దయచేసి వారిని వెళ్లి తమ తమ స్థానాల్లో కూర్చోవలసిందిగా అందరి తరఫున కోరుతున్నాను. లేకపోతే సస్పెండ్ చేయమని అడగమనండి. లేదా వెళ్లదలుచుకుంటే బాయ్‌కాట్ చేసి వెళ్లమనండి. తెలుగుదేశం పార్టీ ఆఫీసులో చంద్రబాబునాయుడుగారిని కలవడానికి వెళ్లాలనే కుతూహలమే వారికి ఉంటే బాయ్‌కాట్ చేసి వెళ్లమనండి సర్. దానికి సస్పెండ్ చేయించుకుని వెళ్లడం ఎందుకు? మళ్లీ ఈనాడులోనో, ఆంధ్రజ్యోతిలోనో 11మంది తెలుగుదేశం సభ్యుల సస్పెన్షన్ అనే వార్త కోసం వారు తాపత్రయ పడుతున్నట్టుంది తప్ప, వారిది చిత్తశుద్ధి లేని వ్యవహారం, చిత్తశుద్ధి లేని శివపూజలాగా జరుగుతోంది. క్వశ్చన్ అవర్‌లో కూడా అడ్డం వచ్చే కార్యక్రమం వారు చేస్తున్నారు. తొందరగానే పంపించాల్సిన అనివార్యమైన పరిస్థితిని వారు తెచ్చుకుంటే దానికి చేయగలిగింది ఏమీ లేదు.

(ప్రతిపక్ష సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారు అభ్యంతరం తెలిపారు)

బుచ్చయ్య చౌదరిగారు తమరు పెద్దవారు. వారు చాలామందిని చూశారు. వారే అలా మాట్లాడితే ఎలా? ఏదో మొన్న గెలిచారు, సంతోషం. ఈసారి గెలుస్తారో, లేదో తెలుస్తుంది. తొందర పడాల్సిన అవసరమేమీ లేదు. అర్థమయిందా?

వెలగపూడి రామకృష్ణబాబుగారు కూడా గొడవ చేయడానికి ఇప్పుడే సభలోకి వచ్చారు. దయచేసి వాకౌట్ చేసి వెళితే మంచిది. సస్పెండ్ అవుతారా? కాసేపు గొడవ చేయదలుచుకున్నారా, చేయమనండి. ఈనాడు, ఆంధ్రజ్యోతిలో పెద్ద పెద్ద హెడ్డింగ్‌లను వేయించదలుచుకున్నారా వేయించుకోమనండి. వార్తల కోసం ఈ నాటకాలేంటి, పోడియం చుట్టూ చేరడం ఏమిటి? ప్లకార్డులను పట్టుకొని తిరగడం ఏమిటి? ఇది సరైన విధానం కాదు.

(గౌరవ సభాపతి స్థానం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు జీఓ నం.1 రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు)

ఏమి చేయాలి వాళ్లను? వాళ్లను పంపించడమే మంచిదని నా ఉద్దేశం. వాళ్లను పంపించేదాకా ఇలానే చేస్తారు. ఇందులో ఏమీ సందేహం లేదు. వాళ్లను సస్పెండ్ చేస్తే వెళ్లిపోతారనే బాడీ లాంగ్వేజ్‌తో వాళ్లు ఉన్నారు.

(నినాదాలు కొనసాగింపు)

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (DEPUTY CHIEF MINISTER (ENDOWMENTS): అధ్యక్షా, సభ ప్రారంభం కావడంతోనే తమరు వచ్చి అందరికీ ప్రతి నమస్కారం చేశారు. చైర్‌ను డిక్టేట్ చేసే విధంగా అచ్చెన్నాయుడుగారు ఆ రకమైన భాష, ఆ ఉచ్చరణ, అసెంబ్లీకి తగునా? అసలు అసెంబ్లీలోకి ప్లకార్డులు తీసుకురావచ్చా? వారికి తెలియదా? చంద్రబాబునాయుడుగారికి దగ్గరికి వెళ్లి సభలో వాళ్లు ఏమి పొడిచారో చెప్పుకోవడానికి, ఇలా గొడవ చేశాం, గందరగోళం చేశాం అని చెప్పుకోవడానికి తప్ప, ఇవాళ జీఓ నం.1 ఎందుకు ఇచ్చారు, ఏ పరిస్థితిలో ఇచ్చారో వాళ్లకు తెలియదా? జీఓ నం.1 వీళ్ల ఒక్కళ్ల కోసమే ఇచ్చారా? జీఓ నం.1 అందరికీ వర్తిస్తుందని ఆరోజే చెప్పారు. అది వాళ్లకు తెలియనిది కాదు.

ఉ.9.10

(ప్రతిపక్షసభ్యుల నినాదాలు కొనసాగింపు)

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (DEPUTY CHIEF MINISTER (ENDOWMENTS)ः అధ్యక్షా, రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించాలి, సభకు వచ్చి గందరగోళం చేసి, బాజా భజంత్రీ వాయించే మా పేపర్లో బ్యానర్ ఐటమ్ రావాలి. మేం ఇక్కడ ఏదో పొడిచేశాం అని చెప్పాలి. ఇది తప్ప వాళ్ల దగ్గర సబ్జెక్ట్ ఏమైనా ఉందా? జీవో నం.1 టీడీపీకి మాత్రమే అని ఏమైనా ఇచ్చారా? ప్రభుత్వం జీవో ఎందుకు ఇస్తుంది? అవాంతరమైన పరిస్థితులు వచ్చినప్పుడు దానిని కంట్రోల్ చెయ్యడానికి జీవో ఇవ్వడం జరిగింది. వాళ్లు ఎంతమంది ప్రాణాలు తీసేశారో? వాళ్ల స్వార్థం కోసం, వాళ్ల రాజకీయ ప్రయోజనం కోసం, వాళ్ల వెనకాల మనుషులు లేరని తెలిసి వారికి ఇష్టం వచ్చినట్టు వాళ్లు చేసిన నిర్వాకం వల్ల జీవో నం.1 తీసుకురావడం జరిగింది. ఆ విషయం వాళ్లకు తెలిసి కూడా కావాలని గందరగోళం చెయ్యడానికి, వాయిదా తీర్మానం ఇవ్వడం సబబు కాదు. అధ్యక్షా, వాళ్లను సీట్లలో కూర్చోమనండి. సభను ఆర్డర్‌లో పెట్టండి. క్వశ్చన్ అవర్‌లో చెప్పాల్సిన అంశాలు ఉన్నాయి. వాళ్లు కూడా క్వశ్చన్స్ వేశారు. ఆ క్వశ్చన్‌లకు సమాధానాలు రాబట్టుకోవాలి. వాళ్లకు అవేమీ అక్కర్లేదు. సభకు వచ్చి గందరగోళం చెయ్యడం సబబు కాదు.

(నినాదాల కొనసాగింపు)

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI) (DEPUTY CHIEF MINISTER (MINORITY WELFARE): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులందరు కూడా ఈ అసెంబ్లీ సమావేశాల మొదటి రోజు నుంచి ఈ విధంగా చేస్తున్నారు. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజలందరు వాళ్ల సమస్యల గురించి ప్రజాప్రతినిధులు ఇక్కడ చర్చిస్తారని ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అవన్నీ పక్కన పెట్టేసి వీళ్లు ప్రవర్తిస్తున్న తీరు చైర్‌ను డిక్టేట్ చేసే విధంగా ఉంది. మొదటి రోజు నుంచి వాళ్ల పంథా చూస్తుంటే వాళ్ల అధ్యక్షుడు వాళ్లకు చెప్పి పంపించినట్టుగా ఉంది. మీరు వెళ్లి గొడవ చెయ్యండి. వాళ్లు సస్పెండ్ చేస్తారు. సస్పెండ్ చేశాక మీరు బయటకు వచ్చేయండి అని హితబోధ చేసినట్టుగా ఉంది. నిజంగా ఎంతోమంది ఎదురు చూస్తుంటారు. వాళ్లకు సంబంధించిన ప్రశ్నకు ప్రభుత్వం ఏవిధంగా సమాధానం ఇస్తుందని ప్రతి ఒక్కరు ఎదురు చూస్తుంటారు. అలాంటి క్వశ్చన్ అవర్‌ను కూడా జరగనియ్యకుండా చేస్తున్నారంటే వాళ్ల ఉద్దేశం ఏమిటో ఒక్కసారి రాష్ట్ర ప్రజలందరూ గమనించాల్సిన అవసరం ఉంది. ఈ సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు. ఈరోజు చూడండి ఎంత దారుణం? మీరు వచ్చి అందరికీ నమస్కారం పెట్టి చైర్‌లో కూర్చున్న తరవాత గౌరవసభ్యులు అచ్చెన్నాయుడు ఏవిధంగా మీకు డిక్టేట్ చేశారో చూశాం. ప్రశ్నపై గౌరవ మంత్రి గారు సమాధానం ఇస్తున్నా కూడా దానిని లెక్క చేయకుండా పోడియం ఎక్కి మీ చుట్టూ నిలబడ్డారు. గత మూడు రోజుల నుంచి పేపర్లు చించి మీ మీద వేస్తున్నప్పటికీ మీరు సహనంగా ఉంటున్నారు. మీ సహనానికి మా జోహార్లు. వారు చేస్తున్న ఈ కార్యక్రమాలన్ని చూస్తుంటే ఇక్కడ కూర్చున్న వాళ్లందరికీ కూడా కోపం, ఆక్రోశం ఎక్కువ అవుతోంది. దీనిని కచ్చితంగా అరికట్టాల్సిన బాధ్యత మీపైన ఉందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(నినాదాల కొనసాగింపు)

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (SRI CHELLUBOINA SRINIVASA VENUGOPALA KRISHNA) (MINISTER FOR BC WELFARE, INFORMATION AND PUBLIC RELATIONS&CINEMATOGRAPHY): అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రవర్తిస్తున్న తీరు శాసనసభకు కళంకం తెచ్చే విధంగా ఉంది. శాసనసభ అధ్యక్షస్థానంలో కూర్చున్న వ్యక్తిని గౌరవించాల్సి ఉన్నా అచ్చెన్నాయుడు గారు, బుచ్చయ్య చౌదరి గారు ప్రతిరోజు చేసేది ప్రజలు అంతా చూస్తున్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్న వేస్తారు. ప్రశ్న గురించి జవాబు రాబట్టలేరు. చెప్తే వినరు. కేవలం వారు సభా సమయాన్ని వృథా చెయ్యడానికి, పోడియం దగ్గర కాదు, స్పీకర్ చైర్

దగ్గరకు వెళ్తే వాయిస్ వస్తుందని, స్పీకర్ గారి చైర్ దగ్గరకు వెళ్లి వారు మాట్లాడే తీరు సబబు కాదు. పలు సందర్భాల్లో మేం చెప్పాం. ఈరోజు సభా సమయాన్ని వృథా చెయ్యడమే వారి లక్ష్యమా? జీవో నం.1 ఎందుకు వచ్చిందో వారికి తెలియదా? వారు చేసిన మారణకాండకు అడ్డుకట్ట వెయ్యడం కోసం వచ్చిన జీవో. వారు మాట్లాడే మాటలను రాష్ట్ర ప్రజలందరూ చూడలేదనుకుంటున్నారా? అధ్యక్షా, వీరిది కేవలం ఒకటే అజెండా. రావడం, అల్లరి చెయ్యడం సస్పెండ్ చేయించుకోవడం. వీళ్ల దగ్గర ఏ మాత్రం ప్రశ్నించే తత్వం, జవాబు వినే తత్వం లేదు. అధ్యక్షా, ఈ తరహా ప్రవర్తన గురించి, గతంలో మీరు రూలింగ్ ఇచ్చారు. పోడియం ముందుకు వచ్చి, పైకెక్కిన, వాళ్లు కచ్చితంగా సస్పెండ్ అయ్యేట్టుగా ఒక రూలింగ్ ఇవ్వండి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలందరు ఆలోచిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బయట ప్రవర్తించే విధంగా సభలో ప్రవర్తిస్తే భావితరాలకు మంచిది కాదు. మీ దగ్గర పేపర్లు చింపడం, విసరడం వంటివి చేస్తున్నారు. జీవో నం.1 ఎందుకు ఇచ్చారో వారికి తెలియదా? 13మంది చనిపోవడానికి కారణమైన పరిస్థితుల్లో ప్రజల ప్రాణాల రక్షణ కోసం తీసుకువచ్చిన జీవో. దానిపై చట్టం చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. చేసింది. దాని గురించి వారు మాట్లాడతారా? ఈ తరహా ప్రవర్తన శాసనసభకు మంచిది కాదు. ఇది దేవాలయం లాంటిది. చూడండి (ప్రతిపక్షసభ్యులవైపు చూపిస్తూ).

(గౌరవ సభాపతి స్థానం చుట్టుముట్టిన ప్రతిపక్షసభ్యులు జీవో నం.1 రద్దు చెయ్యాలి అని గౌరవ సభాపతిపై పేపర్లు విసురుతూ, ప్లకార్డులను పట్టుకుని నినాదాలు చేయసాగారు)

వాళ్ల ప్రవర్తన చూడండి. ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవలసిన అవసరం కూడా ఉంది. వారు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? దేనికి వస్తున్నారు? మాట్లాడేదేమిటి, చేసేదేమిటి? ఇంత అనుభవం ఉన్న బుచ్చయ్యచౌదరి గారు ఇలా ప్రవర్తించడం మంచిది కాదు, కచ్చితంగా వారు వెళ్లిపోవాలనుకున్నప్పుడు వెళ్లిపోవాలి. అధ్యక్షా, తక్షణమే వారి పైన చర్యలు తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

(మాకు కూడా మైకు ఇవ్వండి అని ప్రతిపక్షసభ్యులు శ్రీ అచ్చెన్నాయుడు అన్నారు)

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు వ్యవహరిస్తున్న తీరు చాలా భయంకరంగా ఉంది.

(గౌరవ సభాపతి స్థానం చుట్టుముట్టిన ప్రతిపక్షసభ్యులు ఓ అని అన్నారు)

స్పీకర్ గారి దగ్గరకు పదే పదే వెళ్లడం ఎవరైనా సరే పోడియం దగ్గరకు వస్తే సస్పెండ్ చెయ్యాలి. వీళ్లను ఉపేక్షించకూడదు. ఈ జీవో నం.1 ఎందుకు తీసుకురావాల్సి వచ్చిందంటే నెల్లూరు జిల్లాలో

చంద్రబాబునాయుడి గారి సభలో తొక్కిసలాట జరిగి ప్రజల ప్రాణాలు పోయిన సందర్భంలో ఒకపక్క కొంతమంది చనిపోయి వారి బంధువుల హాహాకారాలు వినిపిస్తుంటే, 'నేను హాస్పిటల్ వరకు వెళ్లివస్తాను. మీరంతా ఇక్కడే ఉండండి' అని చెప్పిన వ్యక్తి చంద్రబాబునాయుడు గారు. అలాగే గుంటూరు జిల్లాలో తెలుగుదేశంపార్టీ పెట్టిన సభలో తొక్కిసలాట జరిగి ప్రజలు చనిపోతే జీవో నం.1 తీసుకురావాల్సి వచ్చింది. గుంటూరు జిల్లాలో సంఘటన జరిగిన తరవాత చంద్రబాబునాయుడు గారు డైరెక్ట్‌గా ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి ఎయిర్‌పోర్టు నుంచి హైదరాబాదుకు వెళ్లిపోయారు. కనీసం చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించాలన్న ఆలోచన లేని వ్యక్తి చంద్రబాబునాయుడు గారు. బుచ్చయ్యచౌదరి గారి నియోజకవర్గం రాజమండ్రిలో పుష్కరాలలో చంద్రబాబునాయుడి గారి వల్ల ఎంతమంది చనిపోయారు? జీవో నం.1పై తెలుగుదేశానికి చిత్తశుద్ధి ఉంటే ఈ రోజు సభలో చర్చించమనండి. సభలో మాట్లాడమనండి. ఏ అంశం సరైనదో, కాదో చెప్పమనండి. అంతే తప్ప ఒక బీసీ వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్‌గా ఉన్న తరుణంలో వారందరూ పైకి వెళ్లి గొడవ చెయ్యడం సరైన విధానం కాదు. కచ్చితంగా బడ్జెట్ సమావేశాలు అయ్యేంతవరకు వాళ్లను సభ నుంచి బహిష్కరించాల్సిన అవసరం ఉంది. చంద్రబాబునాయుడు గారికి దమ్ముంటే సభకు రమ్మనండి. ఆయనను మాట్లాడమని చెప్పండి. వీళ్లను పంపించి ప్రభుత్వ కార్యక్రమాలకు, సభలో జరిగే బిజినెస్‌కు అడ్డం తగలాలనే కుట్రతో, కుతంత్రంతో ఆయన ఇదంతా చేస్తున్నారు. కాబట్టి తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న విధానాన్ని శాసనసభ తీవ్రంగా ఖండిస్తోంది. అలాగే సభాపతిగారిపై గత నాలుగు, ఐదు రోజులుగా చేస్తున్న విధానాన్ని ఈ శాసనసభ గర్హిస్తోంది.

(ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU) (MINISTER FOR WATER RESOURCES (IRRIGATION): అధ్యక్షా, మొత్తం వీళ్లు 23 మంది గెలిచారు. నలుగురు వారి పార్టీకి దూరమయ్యారంటున్నారు. చంద్రబాబునాయుడు గారు రాలేదు. నేను లెక్కవేస్తే 11మంది వచ్చారు.

(మీ సభ్యులు ఎంతమంది వచ్చారో చూసుకోండి అని గౌరవ సభాపతి స్థానం చుట్టుముట్టిన ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మిగతా సభ్యులు ఏవయ్యారు? మా సంగతి సరే. వారి సభ్యులు ఏమైపోయారు? 11మంది వచ్చారు.

(అసలు కోరమ్ లేదని ప్రతిపక్షసభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

అయితే అచ్చెన్నాయుడు గారిని ముగ్గురి కింద లెక్కవెయ్యవచ్చు. అది వేరే అంశం. వారికి చిత్తశుద్ధి లేదు. ఆందోళన చెయ్యడానికి సభ్యులు కలిసిరాని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నారు. వారు ఇక్కడకు వచ్చి ఘీంకారం చేస్తున్నారు. వారు ఏమిటో నాకు అర్థంకాలేదు.

ఉ.9.20

(గౌరవ సభాపతి స్థానానికి కుడివైపు తెలుగుదేశం పార్టీ సభ్యులు డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, శ్రీ ఏలూరి సాంబశివరావు, గౌరవ సభాపతి స్థానానికి వెనక శ్రీ బెందాళం అశోక్ ప్లకార్డులు పట్టుకుని నిల్చున్నారు – గౌరవ సభాపతి స్థానానికి ఎడమవైపున కొంత మంది టీడీపీ సభ్యులు కూడా ప్లకార్డులు పట్టుకుని జీవో నెం.1ను రద్దు చేయాలి అని నినాదాలు చేస్తున్నారు)

అధ్యక్షా, గొట్టిపాటి రవి కుమార్ గారు కాగితాలు తీసుకువెళ్లి రామకృష్ణబాబు గారికి ఇస్తున్నారు. రామకృష్ణబాబుగారు ఆ కాగితాలు చింపి పైకి విసురుతున్నారు. ఈ చీప్ ఎత్తుగడలు ఏమిటి? ఏమి *** వచ్చింది వారికి? ఇంత చీప్‌గా ఎందుకు బిహేవ్ చేస్తున్నారు? వారు వెళ్లదలచుకుంటే వచ్చి (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) మా చేత ఎందుకు మీరు బహిష్కరింపబడాలనుకుంటారు? ఈనాడు పత్రికలో వేసుకోవడానికా? లింగు లిటుకు మంటూ 11 మంది వచ్చారు. మిగతావాళ్లు బయట కూర్చున్నారు. మీకు *** లేదా అని అడుగుతున్నాను. ***, *** లేకపోతే ఎలాగ చెప్పండి? ఊరికే కాగితాలు చింపి స్పీకర్ గారి మీద వేసి అది లైవ్‌లో రావాలని తాపత్రయపడుతూ ఎందుకు దిగజారతారు? దమ్ముంటే బయటకు వెళ్లండి. షంషేర్‌గా చెప్పుకోండి. మూడు ఎంఎల్‌సీ స్థానాలు గెలిచాం, మా ప్రభుత్వం వచ్చేస్తుంది, వచ్చేస్తుంది, వచ్చేస్తుంది అని చెబుతున్నారుగా? బయటకు వెళ్లి చెప్పుకోండి. చీప్‌గా, ఇంత న్యూసెన్స్ ఎందుకు చేస్తున్నారయ్యా? మీకు దణ్ణం పెడతాం, బయటకు వెళ్లండి. లేకపోతే సస్పెండ్ చేయాలి. మాచేత ఎందుకు సస్పెండ్ చేయించుకుంటారు? గౌరవ సభ్యులు కాస్త ***, *** వ్యవహరిస్తే మంచిది. అచ్చెన్నాయుడు కిందనే ఉండి వారి సభ్యుల్ని మీపైకి ఉసిగొల్పుతాడు. ఆయన పైకి ఎక్కితే ప్రమాదం అనుకున్నాడో, ఏమో మరి అర్థం కాలేదు. బుచ్చయ్య చౌదరి గారూ అందరికన్నా పెద్దవారు. అనుభవజ్ఞులు. వారు చీప్‌గా ఎందుకు బిహేవ్ చేస్తున్నారు? ఆ కాగితాలు ఎందుకు చింపుతారు?

(ప్రతిపక్ష సభ్యులు ఎజెండా ప్రతులను చింపి గౌరవ సభాపతి స్థానం పైకి విసిరారు– శ్రీ గొట్టిపాటి రవి కుమార్, శ్రీ కె.అచ్చెన్నాయుడు మినహా మిగతా టీడీపీ సభ్యులు పోడియం పైకి ఎక్కారు)

**** Expunged as ordered by the Chair

శ్రీ అచ్చెన్నాయుడు పార్టీ లేదు, ఏదో లేదని ఆయన అన్నాడు. రాజ్యాంగం గురించి చంద్రబాబు నాయుడుగారు మాట్లాడారు. ఈ రాష్ట్రంలో రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన మొదటి వ్యక్తి చంద్రబాబు నాయుడు తప్ప మరొకరు కాదు. వారి పచ్చ కాగితాలు చూపించుకోవడానికి ఈ సభ దొరికిందా? అయ్యా వారికి దండం, బయలుదేరి వెళ్లమనండి. చంద్రబాబు నాయుడుగారి చెంతకు వెళ్లండి. మమ్మల్ని సస్పెండ్ చేస్తే తప్ప మేము వెళ్లం అనే చీప్ ఎత్తుగడలకు ఎందుకు దిగజారుతారు? ఇప్పటికైనా ఆలోచించి బాయ్‌కాట్ చేసి వెళ్లమనండి. సభ జరుగుతుంది. లేదంటే సస్పెండ్ చేయడం తప్ప మరొక మార్గం లేని అనివార్యమైన పరిస్థితిని వారు క్రియేట్ చేస్తున్నారు. ఇది దుర్మార్గం.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI) (GOVERNMENT WHIP): సార్, వాళ్లకు పెదబాబుతో అపాయింట్‌మెంటు ఉంది. ఆ పెదబాబు రూములో కూర్చుని డైరెక్షన్ ఇస్తున్నాడు. వాళ్లు వెంటనే వెళ్లిపోవాలి. మరలా సాయంత్రం వెళ్లి చినబాబుతో టూర్‌కు వెళ్లాలి. సమయమంతా ఆ విధంగా సద్వినియోగం చేసుకుందామని ఏదో రకంగా సస్పెండ్ అవ్వాలన్న ఉద్దేశంతో వాళ్లు చేస్తున్న ఎత్తుగడ తప్ప జీవో వల్ల ఏముంది? అమాయక ప్రజలను ఇంకా ఎంత మందిని వాళ్లు చంపేస్తారు? గుంటూరులో, నెల్లూరులో జరిగిన దాని వలన ఎంత మంది చనిపోయినా ఫరవాలేదు గానీ వీళ్లు మాత్రం బాగుండాలి. వీళ్లకు దండం పెట్టాలి. ఎందుకంటే ప్రజల ప్రాణాలను గంగలో ముంచి ఇష్టమొచ్చినట్లు చేస్తున్నారు. అధ్యక్షా, మీకు ఇంత ఓర్పు ఉండకూడదు. మీలో మార్పు రావాలి. ఎందుకంటే ఈ ఎత్తుగడను ఎలా ఉపేక్షించాలి? వాళ్లల్లో అనుభవజ్ఞులు అంత మంది ఉన్నారు, వాళ్లకు నిజంగా తెలియదా? ఇక్కడేమో బూతులు మాట్లాడతారు, బయటేమో నీతులు చెబుతారు. ఇలాంటి వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దు. మీరు తక్షణమే చర్య తీసుకోవాలి. లేకపోతే ప్రజల్లోకి రాంగ్ ఇండికేషన్ వెళుతుంది. ఏదో లొసుగు ఉందనుకుంటారు. ఆ లొసుగులు, ముసుగులు వాళ్లకే ఉన్నాయి. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే వాళ్లను సస్పెండ్ చేయవలసిన అవసరముంది. సభలో ఈ విధంగా ప్లకార్డులు పట్టుకుని రావడం తప్పని అక్కడున్న వాళ్లకు తెలియదా? వారు గలాటా సృష్టించారని అనిపించుకోవడానికే చేస్తున్నట్లుంది. ఒక మాట అనుకుందాం స్పీకర్ గారూ... అమాయక ప్రజల ప్రాణాలు తీయాలని గట్టి సంకల్పంతో ఉన్నారు తప్ప జీవో నం.1 గురించి వాళ్లకు తెలియదా? ఎంత మంది ప్రాణాలు పోయాయండీ?

(అంతరాయం)

డా.ఆదిమూలపు సురేశ్ (DR.AUDIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): అధ్యక్షా, అక్కడ ప్రొటెస్ట్ చేస్తున్న సభ్యుల్లో చాలా వరకూ సీనియర్ సభ్యులున్నారు. మూడుసార్లు, నాలుగుసార్లు

గెలిచారు. సభా సంప్రదాయాలు వాళ్లకు తెలుసు. అధ్యక్షా, గతంలో కూడా చూశాం. పోడియం పైకి ఎక్కడం ఎక్కడా లేదు. తమరు ఒక రూలింగ్ ఇవ్వాలి. తమరి మొహం మీద గౌరవ సభ్యులు ప్లకార్డులను ఏ విధంగా పెడుతున్నారో....

(డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జీవో నం.1 ని రద్దు చేయాలి అని రాసివున్న ప్లకార్డును గౌరవ సభాపతి ముఖానికి అడ్డుగా పెట్టారు.)

అధ్యక్షా, ఈ విధంగా ఎప్పుడైనా జరిగిందా? నేను ఒకటే అడుగుతున్నాను. ఈ సభలో ఆ జీవోని ఎలా రద్దు చేయాలో వాళ్లు చెప్పాలి. వాళ్లు ఎలా అడుగుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఏదైనా proper formatలో రమ్మనండి. Let them come in proper format. గతంలో ఈ విధంగా ఎప్పుడైనా జరిగిందా? అచ్చెన్నాయుడుగారు, గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారు చెప్పాలి. సభ ప్రారంభమైనప్పుడు ఎవరైనా వస్తారు. ప్రొటెస్ట్ చేస్తారు. తరవాత వాళ్ల నిరసన, లేదా వాయిదా తీర్మానం తీసుకోవాలని సభ దృష్టికి తీసుకువస్తారు. తరవాత వెళ్లి కూర్చుంటారు. తరవాత ప్రొసీడింగ్స్ జరుగుతాయి. కానీ ఈ విధంగా నేను ఎక్కడా చూడలేదు. నేను మూడుసార్లు ఎంఎల్ఏగా ఎన్నికయ్యాను. వాళ్లంతా సీనియర్ సభ్యులు. నేను ఒకటే చెబుతున్నాను. ఈ జీవోలో తప్పేముంది అచ్చెన్నాయుడు గారూ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు చెప్పాలి. లేని ప్రజాదరణ కోసం ప్రాకులాడటం, లేని ప్రజాబలం నిరూపణ చేసుకునే ప్రయత్నం చేయడం, వారు సందుల్లో, గొందుల్లో ప్రజలకు సౌకర్యాలు లేని చోట్ల..... నెల్లూరులో వారేమి చేశారు? వారిని మీటింగ్ ఎక్కడ పెట్టుకోమన్నారు? వారు పెట్టుకోవలసిన స్థలం ఎక్కడ? వారు పెట్టుకున్న మీటింగ్ ఎక్కడ? హైవేల్లో మీటింగ్ ఎట్లా పెట్టుకుంటారు? జీవో నం.1 అందరికీ వర్తిస్తుంది. మాకు కూడా వర్తిస్తుంది. ఒక జీవోని అసెంబ్లీలో రద్దు చేయమని అడగటం ఎప్పుడైనా జరిగిందా? వాళ్లను ప్రాపర్ ఫార్మాట్‌లో రమ్మనండి. ఏలూరు సాంబశివరావుగారూ, this is not the way. సార్, సభలో ఒక జీవోని రద్దు చేయమని అడగటం ఎక్కడైనా జరిగిందా? Let them come in a proper format. Question hour లో అడగమనండి. షార్ట్ డిస్కషన్‌లో పెట్టుకోమనండి. ఇక్కడకు వచ్చి జీవో రద్దు చేయాలని స్పీకర్ గారి ముందు ప్లకార్డులు పెట్టడం కరెక్టు కాదు. అధ్యక్షా, తమరు ఒక రూలింగ్ ఇవ్వండి. పోడియం మీదకు ఎవరూ ఎక్కకూడదు. పోడియం మీదకు ఎక్కి మీ మీద ప్లకార్డులు పెట్టడం ఏమిటి? మీకు కూడా ఓపిక పెరిగిపోతున్నది. ఇంత ఓపిక అనవసరం. పేపర్లు చింపి వేయడం కరెక్టు కాదు. ఇది ఎక్కడా లేదు. సభ్యులు హుందాగా ప్రవర్తించాలి. సభా గౌరవాన్ని కాపాడాలి. సభా సంప్రదాయాల్ని పాటించాలి. ఇది కరెక్టు కాదు. సమయం ఆసన్నమైంది. వాళ్లు సభకు

అవసరం లేదు. (డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి నుద్దేశించి) ఏమి చేస్తున్నావయ్యా? ఇది కరెక్టు కాదు. అధ్యక్షా, తొందరగా ఒక నిర్ణయం తీసుకోమని మిమ్మల్ని కోరుతున్నాను.

(ఎజెండా కాపీలను చింపి గౌరవ సభాపతి స్థానం మీదకు ప్రతిపక్ష సభ్యులు విసిరారు)

(అడ్డుగా ఉన్న ప్లకార్డుని గౌరవ సభాపతి పక్కకు నెట్టారని ప్రతిపక్ష సభ్యులు డా.డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తన మీద మ్యాన్ హ్యాండ్లింగ్ చేశారంటూ గౌరవ సభాపతితో వాగ్వాదానికి దిగారు – ఇతర సభ్యులు జీవో నం.1ని రద్దు చేయాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కొనసాగించారు)

శ్రీ ముదునూరి ప్రసాదరాజు (SRI MUDUNURI PRASADA RAJU) (GOVERNMENT CHIEF WHIP): అధ్యక్షా, ఏడు రోజులుగా అసెంబ్లీ జరుగుతున్నది. ఏడు రోజుల్లో కనీసం ఒక గంట కూడా ప్రతిపక్ష సభ్యులకు డిస్కషన్‌లో పాల్గొనలేదు. ఏడు రోజులుగా చూస్తున్నాం. మొన్న బీఏసీలో రాముడు మంచి బాలుడు అన్నట్లుగా అచ్చెన్నాయుడు గారు అనేక అంశాల మీద చర్చకు అవకాశం ఇవ్వమని అంటే ముఖ్యమంత్రిగారు వారు ఏ అంశాలను కోరితే ఆ అంశాల మీద చర్చకు అనుమతించమన్నారు. శనివారం, ఆదివారం కూడా సభను నడిపించమని అచ్చెన్నాయుడు గారు రిక్వెస్ట్ చేస్తే శనివారం, ఆదివారం కూడా వారి అభ్యర్థన మేరకు సభను కంటిన్యూ చేయడం జరుగుతోంది. ఇన్ని అవకాశాలు ఇచ్చినా వారు చర్చలో పాల్గొనకపోవడం దుర్మార్గం.

(గౌరవ సభాపతితో టీడీపీ సభ్యులు డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తమ మీద మ్యాన్ హ్యాండ్లింగ్ చేశారని వాదిస్తుండగా అధికారపక్ష సభ్యులు శ్రీ ఉన్నమట్ల ఎలీజా పోడియం పైకి ఎక్కి గౌరవ సభాపతి స్థానానికి పక్కన ఉన్న డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని వెనక్కు లాగేందుకు చేసిన ప్రయత్నంలో కొంత తోపులాట జరిగింది.)

(వైకాపా సభ్యులు శ్రీ టి.జె.ఆర్.సుధాకర్ బాబు పోడియం పైకి ఎక్కి డా.డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామిని వెనక్కు లాగుతుండగా సభ్యులు డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కింద పడ్డారు. ఈ సందర్భంలో టీడీపీ సభ్యులు శ్రీ బెందాళం అశోక్ కోపంతో శ్రీ టి.జె.ఆర్. సుధాకర్‌బాబుని బలంగా వెనక్కు నెట్టగా ఆయన కూడా కిందపడ్డారు, తదుపరి మరి కొంత మంది అధికార పక్ష సభ్యులు పోడియం వద్దకు వచ్చారు. వైకాపా సభ్యులు, తెలుగుదేశం పార్టీ సభ్యుల మధ్య వాగ్వాదం)

MR.SPEAKER: The House is adjourned for a small break.

(The House then adjourned at 9.28 am.)

ఉ. 10.00

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉదయం గం.10.01ని.లకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చీఫ్ విప్ గారూ...

శ్రీ ముదునూరి ప్రసాదరాజు (SRI MUDUNURI PRASADA RAJU) (GOVERNMENT CHIEF WHIP): అధ్యక్షా, వారం రోజులుగా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ప్రతిపక్ష సభ్యులు కనీసం ఒక గంట సమయం కూడా సభలో బడ్జెట్ సమావేశాలకు కేటాయించకపోవడం దురదృష్టకరం. ప్రతి నిత్యం సభను డిస్టర్బ్ చేయడం ప్రతిపక్ష సభ్యులకు పరిపాటి అయింది. మొట్టమొదటి రోజునే సభలో గవర్నర్ గారి ప్రసంగం మొదలవ్వగానే ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేసి బయటకు వెళ్లారు. బడ్జెట్ ప్రసంగం ఇంకా మొదలవ్వక ముందే ఆ రోజు కూడా ప్రతిపక్ష సభ్యులు సభకు అంతరాయం కలిగించి మీ ద్వారా సస్పెన్షన్ చేయించుకుని బయటకు వెళ్లారు. ఆ విధంగా వారం రోజులుగా ప్రతిపక్ష సభ్యులు సభలో ఏదో ఒక గందరగోళం సృష్టించి సస్పెన్షన్ చేయించుకుని బయటకు వెళ్లాలనే ఆలోచనతో ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు జరిగిన సంఘటన కూడా దురదృష్టకరం. వాళ్ల ప్రవర్తనను సభ ద్వారా గౌరవ సభ్యులు, బయట టీవీల ద్వారా ప్రజానీకం చూశారు. Sir, with your permission, I beg to move:

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 20th March, 2023 ".

1) Sri Atchannaidu Kinjarapu
2) Sri Nimmakayala China Rajappa
3) Sri Bendalam Ashok
4) Sri Gorantla Butchaiah Chowdary
5) Sri P.G.V.R.Naidu (Gana Babu)
6) Sri Gadde Ramamohan
7) Sri Velagapudi Ramakrishna Babu
8) Sri Mantena Ramaraju
9) Sri Gottipati Ravikumar (Bujji)
10) Sri Yeluri Sambasiva Rao
11) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy

MR.SPEAKER: Motion moved. Now, the question is.

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 20th March 2023".

1) Sri Atchannaidu Kinjarapu
2) Sri Nimmakayala China Rajappa
3) Sri Bendalam Ashok
4) Sri Gorantla Butchaiah Chowdary
5) Sri P.G.V.R.Naidu (Gana Babu)
6) Sri Gadde Ramamohan
7) Sri Velagapudi Ramakrishna Babu
8) Sri Mantena Ramaraju
9) Sri Gottipati Ravikumar (Bujji)
10) Sri Yeluri Sambasiva Rao
11) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Members named are suspended from the service of the House for today i.e. 20th March, 2023.

These people are suspended from the House for one day. మార్షల్స్, వాళ్లను బయటకు తీసుకువెళ్లండి. Please, you are suspended from the House. బయటకు వెళ్లండి.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)(కొండేపి): సస్పెండ్ చేయడం కరెక్ట్ కాదు సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఈనాటి మీ సస్పెన్షన్ కరెక్టో, కాదో నాకు తెలుసు. మీరు బయటకు వెళ్లండి. ప్రజలు గమనిస్తున్నారు, మీరు బయటకు వెళ్లండి.

Please, మీరందరూ సస్పెన్షన్ తీర్మానాన్ని గౌరవించి బయటకు వెళ్లండి. ప్లీజ్ బయటకు వెళ్లండి.

(మార్షల్స్ డా.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి గారిని బయటకు మోసుకుని వెళ్లారు, సస్పెండ్ అయిన మిగతా ప్రతిపక్షసభ్యులు "స్పీకర్ వైఖరి నశించాలి" అంటూ నినాదాలు చేస్తూ బయటకు వెళ్లారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): డెప్యూటీ సీఎమ్, నారాయణ స్వామి గారూ... (ఆ సమయంలో వారు సభలో అందుబాటులో లేరు) రాంబాబు గారు, మీరు మాట్లాడండి.

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU) (MINISTER FOR WATER RESOURCES) (IRRIGATION): అధ్యక్షా, ఈరోజు జరిగిన సంఘటన చాలా బాధాకరమైనది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన శాసనసభలో ఎప్పుడూ రిపీట్ కాకూడదని నేను మనసావాచా కోరుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ రకమైన ధోరణి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన రోజు నుంచి ప్రతిపక్షసభ్యుల్లో కనిపిస్తోంది. ప్రతి నిత్యం క్వశ్చన్ అవర్ పూర్తి అయిన తరవాత ఒక ప్లాన్ ప్రకారం వారు సస్పెండ్ అయి బయటకు వెళ్లిపోవాలని, నెక్స్ట్ రోజు వాళ్లకు సంబంధించిన దినపత్రికల్లో, టీవీ ఛానల్స్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యులను సభ నుండి సస్పెండ్ చేశారనే వార్తలు వినాలని తద్వారా రాజకీయంగా ఏదో లబ్ధి పొందాలనే ఆశతో ప్రీప్లాన్డ్‌గా ప్రతిపక్ష సభ్యులు ఈ సెషన్లో ప్రవర్తిస్తున్న తీరును కొద్దిగా ఆలోచిస్తే ఎవరికైనా అర్థమవుతుంది.

ఇదివరకే మీరు ఒక రెడ్ గీతను పెట్టారు. పెట్టిన రెడ్ గీతను ఏ సభ్యుడు అతిక్రమించినా వాళ్లు deemed to have been suspended అనే పద్ధతిని మనం సభలో ప్రవేశపెట్టుకున్నాం. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు రెడ్ గీతను దాటి వస్తున్నారు. అయినా కూడా మీరు వారి పట్ల చూసి చూడనట్టుగా పోతున్నారు. ఆ తరవాత నిరసన తెలుపుతూ వెల్ దగ్గరకు కూడా వాళ్లు వస్తున్నారు. దాన్ని కూడా అలా చేస్తున్నారు. చివరకు వాళ్లు పోడియం పైకెక్కి మీ స్థానాన్ని చుట్టుముడుతున్నారు. పోడియం చుట్టు ప్రతిపక్షసభ్యులు చేరి వారు తీసుకువచ్చిన పచ్చ పేపర్లపై వారు వ్రాసిన స్లోగన్స్‌ను బహిరంగ సభల్లోనో లేదా వాళ్లకు కావలసిన టీవీ ఛానల్స్‌లో చూపించినట్టుగా మీ దగ్గరకు వచ్చి, కెమెరా మిమ్మల్ని చూపిస్తుంటుంది కాబట్టి మీ కళ్ల ముందు పెట్టి మీరు టీవీలో కనబడకుండా వారి స్లోగన్స్, పేపర్లు కనిపించాలనేదే వారి తాపత్రయం, చొకబారు ఎత్తుగడ. గొట్టిపాటి రవికుమార్ గారు పేపర్లు ఇస్తే మరో సభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు గారు వాటిని చింపి మీ మీదకు విసిరి వికృత ఆనందాన్ని పొందుతూ వచ్చారు. అంతవరకు మీరు చాలా ఓర్పుగా వ్యవహరించారు. సహచర సభ్యుల పట్ల మనం దురుసుగా వ్యవహరించి వెంటనే సస్పెండ్ చేస్తే సమాజం ఏమైనా అనుకుంటుందేమో అనే బెరుకుతో మీరు చాలా ఓర్పుగా ఉంటూ చివర్లో ఎప్పుడో సస్పెండ్ చేస్తున్నారు. ఇవాళ ఏమి జరిగిందంటే, సస్పెన్షన్ కొద్దిగా ఆలస్యమైంది. ఆలస్యాన్ని భరించలేక వాళ్లలో ఒక సభ్యుడు డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి గారు, సరే వీరాంజనేయులుగారికి ఆ పేరు కూడా బాగానే పెట్టారనుకోండి, అది వేరే అంశం. వీరాంజనేయులు గారు ప్రతిరోజు అందరికన్నా భిన్నంగా వ్యవహరిస్తారు. అలా వ్యవహరించే విధంగా

వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఉంటాయి. ఎందుకంటే వారికున్న సామాజిక బ్యాక్‌గ్రౌండ్ వలన ఆయన్ను ముందుకు తోసే కార్యక్రమం చేస్తున్నట్టుగా కొద్దిగా ఆలోచిస్తే మనకు అర్థమవుతుంది. ఆయన సభకు రోజూ ముందే వస్తాడు. ఇవాళ వారి ప్రవర్తన చూసి మాకు కూడా భరించలేక చిన్న ఆవేశం వచ్చింది.

ఉ.10.10

సభాపతిగా మీరు ఆ స్థానంలో కూర్చున్నప్పుడు పోడియం మీదకు వచ్చి మీకు వారు కాగితాలు అడ్డంగా పెడుతుంటే, మీరు, మీ పక్కనున్న సిబ్బంది ఆ కాగితాలను పక్కకు తీస్తున్నారు. సరే, అంత వరకూ ఫర్వాలేదు. చివరకు మిమ్మల్ని పొడిచే కార్యక్రమం చేస్తున్నారు. మీతో వాదనకు దిగే కార్యక్రమం చేస్తున్నారు. ఆ విధంగా చేస్తున్న వారికి ఎలా ఉందో నాకు తెలియదు. స్పీకర్ గారిని వారు ఎందుకిలా చేస్తున్నారని సభలో కూర్చుని ఉన్న గౌరవ సభ్యులందరికీ చాలా బాధగా ఉంది. మాకు ఆవేశం వచ్చినా ఏమీ చేయలేము. దీనిని ఆసరాగా చేసుకుని వారు మరింత రెచ్చిపోయి పాండిమోనియాన్ని సభలో సృష్టించి అధ్యక్షస్థానాన్ని అగౌరవపరచి, శాసనసభ మొత్తాన్ని అగౌరవపరిచే పద్ధతుల్లో వారు వ్యవహరించడం చాలా బాధ కలిగించే అంశం. అంతేగాక, వారు మా సభ్యుల మీదకు రావడం, చివరకు సభలో గందరగోళ పరిస్థితులు సృష్టించడం చేస్తున్నారు. నేను ఉమ్మడి రాష్ట్రంలో కూడా శాసనసభ్యుడిగా పనిచేశాను. నేను ఏనాడూ శాసనసభలో ఇటువంటి సంఘటనలు చూడలేదు. ఏదో ఒక విధంగా ప్రచారం కోసం స్పీకర్ గారితో మరియు సభ్యులతో తగాదా పెట్టుకోవాలనే దురుద్దేశంతో వారు సభకు వస్తున్నారు. ఇది చాలా బాధాకరమైన సంఘటన.

అధ్యక్షా, ఈ సభలో చాలామంది సీనియర్ సభ్యులు ఉన్నారు. సభ్యులు అచ్చెన్నాయుడు గారు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. మన పార్టీలో గెలిచి, ఆ పార్టీకి వెళ్లిన రవికుమార్ గారు ఉన్నారు. పార్టీ మారిన వారిలో ఆయన ఒక్కరే గెలిచారు. వారైనా మిగిలిన సభ్యులకు చెప్పి సభ సక్రమంగా జరిగే విధంగా చూడాలి. ఎప్పుడైతే వారి నాయకుడు సభను బహిష్కరించి వెళ్లిపోయాడో నాయకుడు లేడు కాబట్టి సభలో ఎంత అరాచకం అయినా సృష్టించవచ్చని, మా నాయకుడిపై ఏమీ రాదనే పద్ధతుల్లో వారు వ్యవహరిస్తున్నట్లుగా నాకు అర్థమవుతోంది. శాసనసభలో వేసిన ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెబుతారు, సభలో ప్రజా సమస్యలపై చర్చ జరుగుతుంది, ఎవరెవరు ఎలా మాట్లాడతారో విందామని టెలివిజన్ల ముందు కూర్చునే వారికి ఇటువంటి సంఘటనలు చూడడం చాలా బాధాకరం. సంప్రదాయ పద్ధతికి విరుద్ధంగా, దుర్మార్గంగా చంద్రబాబు నాయుడు గారు సభలోకి రావడం లేదు కాబట్టి ఏదో విధంగా సభలో గందరగోళం సృష్టించాలని, నేను రాని సభ సర్వనాశనం కావాలనే ధోరణితో వీరందరినీ ఆయన రెచ్చగొడుతున్నాడు.

మొత్తం 23మందికి నేడు 11మంది సభ్యులు సభకు వచ్చారు. చంద్రబాబు నాయుడు గారు శపథం చేసి వెళ్లిపోయాడు. ఆయన ఈ సభకు శాశ్వతంగా రాడని మీ సాక్షిగా నేను ఈరోజు చెబుతున్నాను. ఈ విషయాన్ని రాసుకోమని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, మరొకాయన బాలకృష్ణ గారు అప్పుడపుడు విజిట్ చేసి వెళ్లిపోతాడు. ఆయన షూటింగ్స్ బిజీలో ఉంటాడు. ఆయన వచ్చినా ఏమీ మాట్లాడడు. మొత్తం 23మంది సభ్యుల్లో, నలుగురు సభ్యులు అటు, ఇటు కాకుండా వెళ్లిపోయారు. మిగిలిన వారిలో ఐక్యత లేదు. వారు ఏదో ఒక రకంగా సభలో ఘర్షణ పడాలనే ఉద్దేశంతో మా సభ్యులు సుధాకర్ బాబుగారిపై దౌర్జన్యం చేశారు. వినడానికి కూడా చాలా కర్ణకఠోరంగా ఉన్న పదాలతో వీరాంజనేయులు గారు, ఇతర సభ్యులు మాట్లాడే ధోరణి చాలా బాధ కలిగిస్తోంది. సభలో చర్చలో భాగంగా ఘాటైన విమర్శలు చేసుకోవచ్చు. కానీ, సభను, సభ్యులను అగౌరవపర్చడం, మిమ్మల్ని అగౌరవపర్చడం వారికి పరిపాటిగా మారిపోయింది. గౌరవ స్పీకర్ గారికి దూరంగా నిలబడి మాట్లాడితే ఫర్వాలేదు. సభలో ఒళ్లు ఒళ్లు రాసుకోవడం, గుద్దడం ఏమిటి? ఈ పరిస్థితులను సభ్య సమాజం హర్షిస్తుందా? ఇది తప్పా, ఒప్పా అనేది సభ్యులు, ప్రజలు, యావత్ ప్రపంచం ఆలోచించాలి. మీరు జాలితో వారిని ఒక్కరోజే సస్పెండ్ చేశారు. వారిని శాసనసభ నుంచి మిగిలిన మొత్తం కాలానికి సస్పెండ్ చేయవలసిన అవసరముందని నేను భావిస్తున్నాను. వారు మళ్లీ సభకు వచ్చినపుడు వారిలో కొంచెమైనా మార్పు రావాలని భగవంతుడిని, మహాత్మాగాంధీ గారిని నేను కోరుకుంటున్నాను. వారు నిరసన తెలియజేయాలంటే రెండు మాటలతో నిరసన తెలిపి, వీలైతే బాయ్‌కాట్ చేసి వెళ్లిపోవాలి. లేదంటే సభాపతి సస్పెండ్ చేసినపుడు వెళ్లిపోవాలి. మేము సభ నుంచి వెళ్లము. మార్షల్స్ వచ్చి మోసుకువెళ్లవలసిందే అనే విధంగా వారు ప్రవర్తిస్తున్నారు. మార్షల్స్ వచ్చి వీరాంజనేయులును మోసుకుని వెళ్లగానే మిగిలిన సభ్యులంతా వానర సైన్యం లాగా ఆయన వెనకాలే నడుచుకుంటూ బయటకు వెళ్లిపోయారు. ఇది చాలా దురదృష్టకరమైన పరిస్థితి. ఈ పరిస్థితిని ఈ సభ తీవ్రంగా ఖండిస్తుందని, ఇటువంటి సంఘటనలు రిపీట్ కాకుండా చూడాలని తమరికి, సభలో ఉన్న సభ్యులకు, సభ నుంచి వెళ్లిపోయిన సభ్యులకు, గౌరవ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారికి కూడా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఆయన సభకు రాకపోయినా స్పీకర్ మీద దాడి చేయాలని వారి సభ్యులకు శిక్షణ ఇచ్చి సభకు పంపవద్దని మీ ద్వారా నేను మనవి చేస్తున్నాను. బహుశ మీకు, వారికి పూర్వపు కక్షలు ఉన్నాయా అన్నట్లుగా వారు సభలో ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే, మిమ్మల్ని స్పీకర్‌గా ఎన్నుకున్న రోజున కూడా గౌరవ ప్రతిపక్ష నాయకులు వచ్చి సాంప్రదాయాన్ని పాటించలేదంటే ఎక్కడో వారికి బాధ ఉన్నది. బాధ ఉంటే తప్పు లేదు. మీపై కక్ష

ఉన్నదేమోనన్న అనుమానం కలుగుతోంది. ఈ కక్షతో ఆయన బయట ఉండి ఇదంతా చేస్తున్నాడనే భావన నాకు కలుగుతోంది. ఇది సరైనదా, కాదా అనేది ప్రజలంతా ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను. ఇటువంటి సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇవి పునరావృతం కాకూడదని, ఇకనైనా తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు సభలో గౌరవప్రదంగా ప్రవర్తించే విధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

డా.సీదిరి అప్పలరాజు (DR.SEEDIRI APPALARAJU) (MINISTER FOR ANIMAL HUSBANDRY, DIARY DEVELOPMENT AND FISHERIES): అధ్యక్షా, ధన్యవాదాలు. శ్రీకాకుళం జిల్లాకు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిచ్చిన గొప్ప గౌరవం ఈ రాష్ట్ర శాసనసభకు స్పీకర్‌గా మిమ్మల్ని ఎన్నుకోవడం. చంద్రబాబు నాయుడు గారు సభకు వచ్చిన సందర్భంతో పాటు అనేకసార్లు మిమ్మల్ని అవమానించే విధంగా వారు ప్రవర్తించడం జరిగింది. గతంలో కూడా దీనిపై నేను మాట్లాడడం జరిగింది. సభ్యులు వీరాంజనేయస్వామి గారు వృత్తిపరంగా వైద్యులు. ఆయన పరిస్థితి శాసనసభలో మనం గమనిస్తే, ఉద్దేశపూర్వకంగా కామెంట్లు చేయడం, ఉద్దేశపూర్వకంగా అధికార పార్టీ సభ్యులను రెచ్చగొట్టడం, ఉద్దేశపూర్వకంగా ఒక రకమైన community disharmony సృష్టించాలనే లక్ష్యంతోనే ప్రతి సందర్భంలో ఆయన ప్రవర్తిస్తూ ఉన్నారు. ఆయనకు అది స్వతహాగా ఉండే నేచర్ కాకపోయి ఉండవచ్చు. ఇది వారి నాయకుడు చంద్రబాబు గారికి ఉన్న నేచర్. ఆయన వారికి ఉన్న ఏకైక సభ్యుడు. నేను ఎవరినీ తక్కువ చేసి మాట్లాడడం లేదు. సభలో నాకు అనిపించిన భావనను నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి వ్యవహారశైలి ఒకసారి గమనిస్తే, దళితుల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని గతంలో కామెంట్ చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. బీసీలను అనేక సందర్భాల్లో ఆయన అవమానించడం జరిగింది. మత్స్యకారులు ఒకసారి ఆయనను కలిసినపుడు ఒక సందర్భంలో ***తీస్తాం, *** తీస్తాం అని అన్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్య గురించి చెప్పుకుందామని నాయీ బ్రాహ్మణులు ఒకసారి ఆయనను కలిస్తే మీ *** కట్ చేస్తానని ఆయన చెప్పడం జరిగింది. ఇలా అనేక సందర్భాల్లో బీసీలను, ఎస్సీలను, ఎస్టీలను కమ్యూనిటీ పరంగా అవమానించిన చరిత్ర చంద్రబాబు నాయుడు గారికి ఉంది. ఎలాగైనా ఆ రకమైన మచ్చను మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారికి కూడా అంటించాలనే కుట్రతో ఈ విధంగా చేస్తున్నారని ఈరోజు నాకైతే అనిపించింది. నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనారిటీ అని మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి

**** Expunged as ordered by the Chair

గారు ఎప్పుడూ చాలా గర్వంగా చెబుతూ ఉంటారు. వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బహుజన పార్టీ అని మాకు కూడా అనిపిస్తుంది. జగన్మోహన్ రెడ్డి గారు బహుజన మనిషని మేము కూడా చాలా గర్వంగా చెప్పుకుంటూ ఉంటాము. ఈ రకమైన పరిస్థితిని చెడగొట్టాలనే కుట్రతో వీరాంజనేయ స్వామి గారిని మీ పోడియం వద్దకు ప్రతిరోజూ చంద్రబాబు గారు పంపించడం, వారు మీచుట్టూ చేరి రకరకాలుగా అల్లరి చేయడం జరుగుతోంది. మీరు కూడా ఎంతవరకూ భరించగలరు? ఏమి జరుగుతుందో అని నేను అలా చూస్తూ ఉన్నాను. మేము కొత్తవాళ్లం కాబట్టి దుందుడుకుగా ఒక అడుగు వేస్తే మమ్మల్నందరినీ భూతద్దంలో చూపిస్తారనే భయంతో చాలా క్రమశిక్షణతో ఉండడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. ఇటు పక్కన ఉన్న ఆయన అటువైపు వచ్చి మీ పక్కనున్న మీ అటెండర్‌ను పక్కకు తోసేసి మీపై పడిపోవడం రికార్డుల్లో కూడా ఉంది. అవసరమైతే ఆ సంఘటనను మీరు టెలివిజన్‌లో కూడా చూపించండి.

ఉ.10.20

ఒక దళిత శాసనసభ్యునిపై దాడి అని అచ్చెన్నాయుడు, చంద్రబాబు నాయుడు మాట్లాడుతున్నారు. సభనుండి బయటకు వెళ్లి అలా మాట్లాడుతుంటే బాధ అనిపించదా అధ్యక్షా. అటువంటి సభ్యులపై తీవ్రమైన చర్యలు తీసుకోవలసి ఉంటుంది. గౌరవ మంత్రి రాంబాబు గారు చెప్పినట్లుగా ఒక రోజు సస్పెండ్ చేస్తే చాలదు అధ్యక్షా. గత ప్రభుత్వంలో అప్రజాస్వామ్యం అంటే ఏంటో చూశాం. శ్రీమతి ఆర్.కె.రోజా గారిని సంవత్సరం పాటు సస్పెండ్ చేశారు. కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా కూడా సభకు రానివ్వలేదు. అటువంటి నీచాతి నీచమైన చరిత్ర చంద్రబాబునాయుడుగారిది. ఇంత కన్నా దౌర్భాగ్యం మరేముంది? గౌరవ సభాపతి వద్ద చేరి కొట్టి, దాడి చేసేంతటి పరిస్థితి వచ్చినా తమరు ఒక్కరోజు సస్పెన్షన్‌తోనే సరిపెట్టడం మాలాంటి సభ్యులందరికీ జీర్ణించుకోలేని విధంగా ఉందని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మీరు ప్రతిపక్ష సభ్యులపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. తద్వారా సమాజానికి, ఈ సభకు మరింత గౌరవాన్ని ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పినిపె విశ్వరూపు (SRI PINIPE VISWARUPU) (MINISTER FOR TRANSPORT)ः అధ్యక్షా, ఈ రోజు ఉదయం జరిగిన సంఘటనకు మనందరం ప్రత్యక్ష సాక్షులమే. తమ స్థానానికి ఎడమ వైపున కూర్చునే ప్రతిపక్ష సభ్యులు నిన్నటి నుంచే మీకు కుడివైపుకు వచ్చి చాలా విధాలుగా మిమ్మల్ని హింసించిన పరిస్థితులు చూస్తున్నాం. మీరు కూడా గతంలో ఎప్పుడూ లేని విధంగా సభ్యులను సస్పెండ్ చేయకూడదని మీ మీద పేపర్లు చింపి వేసినా కూడా ఓపికతో భరిస్తూ వచ్చారు. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి గారు ప్లకార్డు పట్టుకుని మీ దగ్గరకు వచ్చిన సందర్భంలో ప్లకార్డు మీ

కంటికి తగిలిన సందర్భంలో మీ చేత్తో ఇలా అన్నారు. వెంటనే ఒక దళిత శాసనసభ్యుడిపై దాడి చేస్తారా, స్పీకర్ దౌర్జన్యం అంటున్నారు. నిజంగా మేమంతా ఆశ్చర్యపోయాము. గౌరవ సభ్యులు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టి అతను మిమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడన్న ఉద్దేశంతో అదే ఎస్సీ సామాజికవర్గానికి చెందిన సుధాకర్‌బాబుగారు మీకు రక్షణగా, మీ వద్దకు చేరుకున్నారు. ఇది చాలా దురదృష్టకరం. అక్కడున్న గౌరవ ప్రతిపక్ష సభ్యుల సంఖ్య పదకొండు. ఈనాటి సభలో అధికార పక్షానికి చెందిన సుమారు 120మంది సభ్యులం ఆ సమయంలో సభలో ఉన్నాం. సభలో ఉన్న అధికారపక్ష సభ్యులమైన మేము ఉద్రేకానికి లోనై ఉన్నట్లైతే ఏవిధంగా జరిగి ఉండేదో ఒకసారి ఆలోచించండి. ఇది చాలా దురదృష్టకర సంఘటన. మీపై భౌతికంగా దాడి చేస్తూ మీ కంటికి ప్రతిపక్ష సభ్యుని చేతిలోని ప్లకార్డు తగలగా, మీరు ఆ ప్లకార్డును పక్కకు నెట్టినందుకు మీ మీదనే.. దళితుడిపై దాడి అంటూ మాట్లాడారు. ఇదంతా ముందస్తు ప్రణాళిక. గౌరవ సభాధ్యక్షునిగా ఉన్న తమ పట్ల ఈ విధంగా వ్యవహరించిన సభ్యులపై సరైన చర్య ఉండాలి. అంటే సభ నుండి శాశ్వతంగా బహిష్కరించాలని కోరుతున్నాను. గౌరవ సభాపతి స్థానాన్ని ప్రతి ఒక్కరం గౌరవించాలి. గౌరవ ప్రతిపక్ష సభ్యులకు కొన్ని హక్కులు, పరిమితులు ఉన్నాయి. కానీ ఈ రోజు ఆ పరిమితులు దాటి ప్రవర్తించారు. గౌరవ ప్రతిపక్ష సభ్యులు వీరాంజనేయ స్వామి అక్కడ కూర్చోని డెప్యూటీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి గారి మీద నువ్వెక్కడ డెప్యూటీ సీఎం, పనికి మాలిన డెప్యూటీ సీఎం అంటూ నేరుగా వ్యక్తిగత దూషణలు చేశారు. మేమంతా ఖండిస్తున్నాము. ఇటువంటి వ్యక్తిగత దూషణలపై తమరు రూలింగ్ ఇచ్చి నియంత్రించాలి. ఈనాటి సభలో గౌరవ ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుని సభ్య సమాజం తీవ్రంగా గర్హించాలి.

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (SRI CHELLUBOINA SRINIVASA VENUGOPALA KRISHNA) (MINISTER FOR BC WELFARE, INFORMATION AND PUBLIC RELATIONS&CINEMATOGRAPHY): అధ్యక్షా, ఈ రోజు సభలో ప్రతిపక్ష సభ్యులు ప్రవర్తించిన తీరు ముందు నుండి కూడా వారు సభాపతి స్థానాన్ని ఏవిధంగా కించపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారో చూస్తున్నాం. తమరు సభాపతి స్థానంలో కూర్చున్నప్పటి నుండి ఇప్పటివరకు చూస్తే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బలహీన వర్గాల వారి పట్ల ప్రతిపక్షానికి ఉన్న చిన్న చూపుగా భావించిన మేము చాలా సందర్భాల్లో బాధపడ్డాం, బాధను వ్యక్తం చేశాము. మీ సహనాన్ని, మీ ఓర్పును వారు అలుసుగా తీసుకుంటున్నారా లేక కేవలం ఏదో రాద్ధాంతం చేసి ప్రజల దృష్టిని మరల్చాలనే ప్రయత్నం చేస్తున్నారా? గత ఏడు రోజులుగా సభకు రావడం ప్లకార్డులు ప్రదర్శించడం, పేపర్స్ చింపడం సభా సంప్రదాయమా అధ్యక్షా? శాసనసభ అత్యున్నతమైన దేవాలయం, గౌరవ సభాపతి ఒక దేవుడుగా చేసే కొన్ని నిర్ణయాలు మా ప్రయోజనాలను కాపాడుతాయని ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారు.

గౌరవ ప్రతిపక్ష సభ్యులు మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించవచ్చు. ప్రభుత్వాన్ని అడగవచ్చు. కానీ గతంలోనే తమరు ఎవరైనా రెడ్ మార్క్ దాటి పోడియం వైపు వస్తే, వారు ఆటోమేటిక్‌గా సస్పెండ్ అవుతారంటూ ఒక రూలింగ్ ఇచ్చారు. కానీ నేడు ప్రతిపక్ష సభ్యులు పోడియం పైకి చేరుకుంటున్నారు. తమరు సూచనలు చేసే సందర్భంలోనే వారి వాయిస్ వినిపించాలనే ప్రయత్నం చేస్తున్నారు. ప్లకార్డులు పట్టుకున్నారు. సభ్యులు వీరాంజనేయ స్వామి మీ కుడివైపుకు వచ్చారు. తరవాత మీ మీద దాడిచేసే ప్రయత్నం చేశారు. అంటే ఈ సభను వారు ఏ విధంగా ఉపయోగించుకోవాలనుకుంటున్నారు? జీఓ నం.1 ఎందుకు వచ్చిందనే విషయం వారికి తెలియదా? అక్కడ సీనియర్ సభ్యులు బుచ్చయ్య చౌదరి గారున్నారు. ఆయన వయసురీత్యా పెద్దవారు. ఆయన రెచ్చగొట్టాలనే ప్రయత్నం చేస్తున్నారు. పలు సందర్భాల్లో సహచర సభ్యులు అందరు కిందకు వెళ్లాలని రిక్వెస్ట్ చేశారు. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తన కారణంగా గౌరవ సభాపతి స్థానానికి భంగం కలుగుతుందని భావించిన అధికారపక్ష సభ్యుల్లో కొందరు తమకు రక్షణగా ఉండాలనే మీ వద్దకు చేరుకోవాలనే ప్రయత్నం చేశారు. నేను చూశాను అధ్యక్షా, వీరాంజనేయ స్వామి గారిని మార్షల్స్ లిఫ్ట్ చేసే ప్రయత్నంలో మార్షల్స్‌ను తమ చేతులతో గుద్దుతున్నారు. కేవలం ఏదో ఒక గొడవ సృష్టించాలి, తద్వారా ప్రయోజనం పొందాలి అన్నట్లు మాత్రమే వారి ప్రవర్తన ఉంది తప్ప ఏనాడూ ప్రజా ప్రయోజనకర సమస్యల మీద కానీ ప్రజావసరాలు తీర్చే విధంగా కానీ, ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల మీద కానీ ఎక్కడా సూచనలు చేయలేదు. కనీసం ఎక్కడా వినే పరిస్థితి లేదు.

ప్రజలు కోరుకుంటున్న విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న తీరును ఈ సభ ద్వారా తెలుసుకోవాలని వారికి లేదు. మేము కొత్తగా ఎన్నిక కాబడి ఈ సభకు వచ్చాము. సభాస్థానం పట్ల గౌరవం, శాసనసభ్యుల ప్రవర్తన పట్ల ఉండాల్సిన గౌరవం కచ్చితంగా ఈ సమాజానికి తెలియాలి. ఈ రోజు సభలో ప్రతిపక్ష సభ్యుల తీరును చూసిన తరవాత ఏదో విధంగా సస్పెండ్ చేయించుకుని సభ నుండి వెళ్లిపోవాలనే ఉన్నారు. ఎంతసేపు జీఓ నం.1, జీఓ నం.1 అనడం చాలా బాధాకరం. నేను బలహీనవర్గాలకు చెందిన శాసనసభ్యునిగా, వ్యక్తిగతంగానూ బాధపడుతున్నాను. బీసీల పట్ల చంద్రబాబు నాయుడు గారికి ఉన్న చులకన, చిన్నచూపు.. బీసీగా తమరు శాసనసభాపతిగా కూర్చున్నప్పుడు కనీసం తోడుగా వచ్చి కూర్చోబెట్టలేని వ్యక్తి. పలు సందర్భాలలో ఒక దళిత సోదరుడిని సభాపతిగా ఉన్న తమ స్థానం వద్దకు పంపించడం, అల్లరి చేయించడం చేస్తున్నాడు. డా.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పట్ల మనకున్న ప్రేమ, మంచి ఉద్దేశం, మీరు చూపుతున్న ప్రేమను

అలుసుగా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారా? డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి గారిని రెచ్చగొడుతూ బయట నుండి వస్తున్న సలహాలు, సూచనలను మనం ఖండించాల్సిన అవసరం ఉంది.

ఈరోజు జరిగిన ఘటనలో మీరు దయార్ద్ర హృదయంతో వీరాంజనేయ స్వామి గారిని ఒక్కరోజే సస్పెండ్ చేశారు. కానీ ఇప్పటికైనా వారిలో మార్పు రావాలి. వారి ప్రవర్తన ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విధంగా ఉందా? కాపాడే ప్రయత్నం చేశారా? ఇటువంటి ప్రవర్తనను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉంది. రేపటి నుండి ఏ సభ్యుడైనా తమ నిరసనను తెలియజేయాలంటే వారి స్థానం నుండి మాత్రమే చేయాలి. వారి స్థానం నుండి ముందుకు వచ్చి మీరు పెట్టిన రెడ్ మార్కును దాటి ముందుకు వస్తే వారు ఆటోమేటిక్‌గా సభ నుండి సస్పెండ్ అయ్యేవిధంగా అమలు చేయాలి. ఈ సభకు ఎన్నికై వచ్చి సభా సంప్రదాయాన్ని గౌరవిస్తానని, రక్షిస్తానని మనస్సాక్షిగా ప్రమాణం చేసిన సభ్యులు అందుకు వ్యతిరేకంగా సభా సంప్రదాయాన్ని మంటకలిపే విధంగా ప్రవర్తిస్తున్న ప్రతిపక్ష సభ్యుల తీరు పట్ల నేను తీవ్ర మనస్తాపాన్ని వ్యక్తపరుస్తున్నాను. ఈనాటి ప్రతిపక్ష సభ్యుల తీరును తీవ్రంగా ఖండిస్తారని గౌరవ సభ్యులందరికీ తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి (SRI KALATTUR NARAYANASWAMY) (DEPUTY CHIEF MINISTER (EXCISE) : అధ్యక్షా, ఈ రోజు జరిగిన సంఘటన చూస్తుంటే.. శాసనసభను పవిత్రమైన దేవాలయంగా భావిస్తారు. గౌరవ సభాపతి స్థానంలో ఉన్న తమరిని పూజింపదగిన వ్యక్తిగా మేమంతా భావించి మిమ్మల్ని అధ్యక్షా అని సంబోధిస్తూ ప్రజా సమస్యల్ని మీ అనుమతితో సభ దృష్టికి తీసుకువస్తుంటాము. ఈ దేవాలయానికి *** మూకలు ఏకమైనట్లు ఏకమై మీ వద్దకు వచ్చి ఎలా ప్రవర్తించారు? చంద్రబాబునాయుడుగారిని వ్యక్తిగతంగా నేనేమీ విమర్శించడం లేదు. ఆయన క్యారెక్టర్ గురించి చెప్పాలి. ఆయనకు, నాకు ఎటువంటి భూ తగాదాలు కానీ, ఇతర తగాదాలు కానీ లేవు. ఆయనకు మొదటి నుండి ఎస్సీలు అంటేనే పడదు.

ఉ.10.30

అక్కడుండే ఎస్సీలను టెంపుల్స్‌కు కూడా పంపించరని మీ సమక్షంలో అసెంబ్లీలోనే చెప్పాను. కనీసం అతని దగ్గరుండే, వాళ్ల ఇంట్లో పనిచేసేవారందరూ కూడా అతని సామాజికవర్గానికి చెందిన వారే ఉన్నారు. అతను ఎవరైనా ఎస్సీల్లో పుడతారా అని చెప్పినప్పుడే ఆ మహానుభావుడు డా.డోలా శ్రీ బాలావీరాంజనేయస్వామి ఎమ్మెల్యే అయ్యాడు. అసలు ఎస్సీగా పుట్టినవారు ఎవరూ కూడా ఆ ఎమ్మెల్యే

*** Expunged as ordered by the Chair

సీటు కోసం, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ కావచ్చన్న ఒక స్వార్థంతో ఆ పార్టీలోకి పోతున్నారే గాని, ఎస్సీగా పుట్టాలనుకుంటారా అన్న రోజే ఎస్సీలంతా దూరమై ఉండాలి. అతను ఆ పార్టీ వదిలి ఉండాలి. ఈ సభకు మీరు బుద్ధభగవానుడు అయిపోయారు. మిమ్మల్ని పొగడటం కాదు, అసలు ఎక్కడ మిమ్మల్ని కొట్టేస్తారేమోనన్న భయం మాకు వేసింది. పోయి పోయి ఒక ఎస్సీని వారు సభకు పంపించారు. వెనుకబడిన వర్గానికి చెందిన మీరు సభాపతిగా ఉన్నారు. ఎస్సీలకు, బీసీలకు తగాదాలు పెట్టడంలో ఆరితేరినవారు చంద్రబాబునాయుడుగారు. దీనిని కూడా ఉపయోగించుకుని, మీ మీద దౌర్జన్యం చేసినట్టు చూపించకుండా, మనమంతా పోయి ఒక ఎస్సీ మీద దౌర్జన్యం చేసినట్టు చూపించి, ఒక ఎస్సీ మీద పడ్డారని స్టేట్‌మెంట్ ఇచ్చే *** ఆయన. నువ్వు ఎస్సీగా వెళ్లి సభలో ఈ గలాటా చెయ్యి అని చెప్పి, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న బీసీలకంతా ఏదో జరిగిపోయింది, వాళ్లను కాపాడుతున్నాననే భావన కలిగే విధంగా ప్రవర్తించాడు ఆ ***. ఆ *** వచ్చి మీ మీద పడటం, ఆ చేయి మీకు తగలటం, అప్పటికీ మీరు ఓర్చుకున్నారు. మన ఎమ్మెల్యే ఎలీజాగారు ఏమి చేశారు సర్? ఈ కులానికి చెడ్డ పేరు రాకూడదు, ఈ కులస్తులంతా జగనన్నతో ఉన్నారు. బీసీలు, ఓసీలు, పేదవారు, మైనారిటీలంతా ఆయనతో ఉన్నారు. ఇక ఓట్లు మనకి రావు అనే ఒక దృక్పథంతో చంద్రబాబునాయుడుగారు ఈర్ష్య, పగ, ద్వేషంతో రగిలిపోతున్నాడు. ఆయన ప్రేమ, వాత్సల్యంతో ఆలోచించే మనస్తత్వం లేనివాడు కాబట్టే సభకు ఆయన్ని పంపించారు. ఎలీజాగారు ఎందుకు పరిగెత్తి వచ్చారంటే, మిమ్మల్ని కొట్టేస్తారు, అది ఎస్సీ కమ్యూనిటికే ఒక చెడ్డ పేరు వస్తుంది, ఎస్సీలు బీసీలను కొట్టారని చంద్రబాబునాయుడే మళ్లీ మాట్లాడతారనే ఒక భావనతో ఆయనను తీసుకురావడానికి వెళితే ఏమి జరిగిందో మీరు చూశారు. అతన్ని కింద పడేశారు. ఎస్సీతోపాటు చంద్రబాబునాయుడుగారి సామాజికవర్గానికి చెందిన నలుగురు కూడా పరిగెత్తి ఆయన్ని తోసేశారు. పి.జె.ఆర్. సుధాకర్‌బాబు పరిగెత్తే లోపల ఎలీజాగారిని కిందకు తోసేశారు. ఈ పరిణామాలు చూస్తుంటే, నిజంగా వాళ్లు ఏ విధంగా ఉన్నారంటే, ప్రజలు ఇక చంద్రబాబుని ఆదరించరు, ఎట్టి పరిస్థితిలో చంద్రబాబునాయుడు ఇక రారు. జగన్మోహన్ రెడ్డి ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారో ప్రజలు చూస్తున్నారు. ఆయన నిన్న కూడా నా నడక భూమిపైన అని ప్రజలతో చెప్పారు. చంద్రబాబునాయుడుగారి నడక కోటీశ్వరులపైన అంటారు. జగన్మోహన్‌రెడ్డిగారు గమ్మున ఉండకుండా ఆయన ప్రయాణం పేదవారితో అంటారు. చంద్రబాబునాయుడుగారు తన ప్రయాణం కోటీశ్వరులతో అంటారు. ఉద్యోగులకు జీతాలు

*** Expunged as ordered by the Chair

ఇచ్చేదాంట్లో ఎంత తపన కనపడుతుందో, అదే మాదిరి తాత, అవ్వలకు వ్యద్ధాప్య పింఛన్లు ఇస్తూ ప్రేమను చూపిస్తానంటే వాళ్లు ఎక్కడ సార్ ఓర్చుకుంటారు?

జగనన్న గాలిలో గెలిచిన 23మందిని చంద్రబాబునాయుడుగారు తీసుకున్నారు. ఆ 23 మందిని అక్కడి నుంచి పంపించారు. రావణాసురుడు అంటే ఆయన భక్తుడు. ఈయన్ని రావణాసురునితో కూడా పోల్చడానికి లేదు. ఈ *** ఎట్లా ఉన్నాడంటే జగనన్నకు వాళ్లను కోవర్టులుగా పంపించారు. ఆ మహానుభావులు ఇక్కడికి వచ్చి చేరారు. నేను మీకే చెప్పాను. కాళ్లు కూడా పట్టుకున్నాను. వాళ్లను వద్దు సర్ అంటే, అన్నా, వాళ్లు వచ్చారులే పదండి అన్నారు. నన్ను అన్నా అంటారు కాబట్టి చెబుతున్నాను. వీళ్లందరూ నిన్నే అన్న అంటారు మమ్మల్ని అనరు అని మళ్లీ నాపైన పడతారు.

(సభలో నవ్వులు)

ఎందుకంటే ఉన్న వాస్తవాలు చెబుతున్నాను. గతంలో వైఎస్సార్‌సీపీ నుంచి గెలిచిన 67మందిలో 23మందిని చంద్రబాబునాయుడుగారు తీసుకోవడమే కాకుండా, రెడ్డి కులస్తులకు పదవులు ఇచ్చి రెడ్లను తిట్టించారు. అసలు వాళ్ల పార్టీలో మైనారిటీలు గెలవనే లేదు. అక్కడ ఒక్క మైనారిటీకి కూడా ఇవ్వలేదు. మళ్లీ అక్కడ తిట్టించి చివర్లో శాసనపరిషత్తులోని మైనారిటీ సభ్యుల్లో ఒకరికి మంత్రి పదవి ఇచ్చారు. ఎవరైనా ఎస్సీల్లో పుడతారా అని అనటమే కాదు, ఆయన కుట్రలు, కుతంత్రాలు మొదటి నుంచీ ఈ విధంగానే ఉన్నాయి. దయచేసి నా రిక్వెస్ట్ ఏమంటే, కులానికి కులానికి ఘర్షణ పెట్టే మనస్తత్వం ఉన్న చంద్రబాబునాయుడుగారికి సంబంధించి, ఈ రోజున మీపైన పడిన వాళ్లందరిపైన సీరియస్‌గా చర్యలు తీసుకోండి. బుద్ధుడు కూడా ఒకప్పుడు రాజే సర్. ఆయనేదో దేశంలో మార్పు తేవాలని బుద్ధుడు అయిపోయాడు. మీరు అదే విధంగా బుద్ధుడుగా ఉంటే మిమ్మల్ని ఆ *** వదిలిపెట్టరు. బుద్ధుడు కూడా మంచివాడు కాదు అనే ప్రవర్తనను తీసుకొచ్చి చూపించే కార్యక్రమం చేస్తున్నారు. దయచేసి మీరు వాళ్ల మీద కఠిన చర్యలు తీసుకోవాలి. మనం రామరాజ్యంలో పని చేస్తున్నామన్న భావన జనాల్లో ఉంది. డెప్యూటీ సిఎంగా ఉన్న నన్ను, *** అంటారా? నేనేమైనా మీ వద్దకు వచ్చానా? మీ దగ్గరకు అసలు నేను రాలేదు. నేను అక్కడికి వెళ్లి నిల్చుంటే, ఒరేయ్ *** అని అతను (డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి) అనలేదు సర్, అతను అంటే ఫర్వాలేదు. బుచ్చయ్య చౌదరితోపాటు ఆ నలుగురు చౌదరీలు అన్నారు. గొట్టిపాటి రవికుమార్ మన పార్టీలోకి వచ్చి మళ్లీ వాళ్ల పార్టీలోకి

*** Expunged as ordered by the Chair

వెళ్లిపోయారు. ఆయన మాత్రం ఆయన్ని ఎందుకు ఆ మాట అంటున్నారని వాళ్లతో అన్నారు. వాళ్లపైన ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టండి. జీవితంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టే మనస్తత్వం నాకు లేదు. ఈ రోజు మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాను. ఒక డెప్యూటీ సీఎంగా నాకు ఇచ్చే గౌరవం ఇదేనా? ఒక డెప్యూటీ సిఎంను పట్టుకొని వాళ్లు ఆ విధంగా అమర్యాదగా మాట్లాడుతుంటే, రాజ్యాంగంలో అంబేడ్కరుగారి ఆలోచనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సమానంగా అవకాశాలు ఇవ్వాలని మన ముఖ్యమంత్రిగారు తీసుకొస్తుంటే, వాళ్లు అస్తవ్యస్తంగా మాట్లాడుతుంటే వాళ్లమీద కచ్చితంగా మీరు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): ధన్యవాదాలు అధ్యక్షా. ఇది చాలా దుర్మార్గం. ఈ రోజు టీడీపీ సభ్యులు పోడియంకు వచ్చి మీ పట్ల ప్రవర్తించిన తీరు చూస్తే వారు పూర్తిగా సంస్కారం కోల్పోయారనేది స్పష్టంగా అర్థమవుతోంది. ఎంత మితిమీరిపోయారు, ***, *** ఎంత దిగజారిపోయారన్నది మనకు స్పష్టంగా అర్థమవుతోంది. ఎందుకంటే, ఈ రోజు జగనన్న సంక్షేమ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఏమి ఎలిగేషన్ చేయాలో కూడా అర్థం కాని పరిస్థితిలో ఈ రోజు టీడీపీ సభ్యులు ఉన్నారు. కాబట్టి దిక్కుతోచని పరిస్థితిలో, చేతగానితనంతో ఈ రోజు టీడీపీ వాళ్లు ఇలాంటి కుసంస్కారాలకు, ఇలాంటి కల్చర్‌కు పాల్పడుతున్నారని మనకు స్పష్టంగా అర్థమవుతోంది. ఈ రోజు సభా సంప్రదాయాలకు విరుద్ధంగా వాళ్లు పాటిస్తున్న బ్యాడ్ కల్చర్‌ను అందరం కచ్చితంగా ఖండించాల్సిన అవసరం ఉంది.

అలాగే చంద్రబాబునాయుడుగారి హయాంలో బీసీలను ఏవిధంగా అవమానించారో, బీసీలను ఏవిధంగా మోసం చేశారో, అందులో మహిళలను ఏ విధంగా మోసం చేశారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. మరి ఈ రోజు స్పీకర్ చైర్‌లో ఉన్న మీకు ఇంతటి అవమానం వాళ్లు తలపెట్టడం నిజంగా చాలా దారుణం. కచ్చితంగా కొంచెం ప్రీ ప్లాన్డ్‌గానే కనిపిస్తోంది. ఎందుకంటే బీసీలంటే వాళ్లకు చులకన. ఈ రోజు వాళ్లు జీఓ నం.1 గురించి మాట్లాడతారు. According to the Police Act, 1861, మన జగనన్న ప్రభుత్వం ఈ జీఓ నం.1ను తీసుకొచ్చింది. అసలు ఈ జీఓ నం.1ను ఎందుకు తీసుకొచ్చాము? కందుకూరులో ఇరుకు వీధుల్లో నిర్వహించిన సభలో దాదాపు ఎనిమిదిమంది అమాయక ప్రాణాలను బలి తీసుకున్నారు. వాళ్ల సభల వల్ల, చంద్రబాబునాయుడుగారి పబ్లిసిటీ పిచ్చి వల్ల ఆ అమాయకులు బలైపోయారు.

*** Expunged as ordered by the Chair

అలాగే, మా గుంటూరు జిల్లాలో న్యూ ఇయర్ రోజు ఏవో సరకులు పంపిణీ చేస్తారని, ఏ విధంగా వాళ్లు అమాయక మహిళలను అక్కడికి తరలించి, చాలీచాలని సరకులతో ముగ్గురు మహిళల ప్రాణాలు బలి తీసుకున్న పరిస్థితులు మీకు తెలుసు. ఆ రోజు నేను, మా జిల్లాలో ఉన్న నాయకులు వెళ్లి ఆ చనిపోయిన కుటుంబాలకు, గాయపడిన వాళ్లకు అండగా ఉన్నాము. జగనన్న ప్రభుత్వం వాళ్లకు ఆర్థిక సహాయం కూడా అందించింది. కనీసం, ఘటన జరిగితే ఏమాత్రం కూడా పట్టించుకోకుండా, కనీసం ఏమైందని వాకబు కూడా చేయని పరిస్థితులను చూశాము. ప్రజాస్వామ్య పద్ధతిలో కొన్ని విధివిధానాలు ఉంటాయి. ఇలా అమాయకుల ప్రజల ప్రాణాలు పోతూ ఉంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనన్న చూస్తూ ఉండాలా? చంద్రబాబునాయుడుగారు 40సంవత్సరాల ఇండస్ట్రీ అంటారు. గతంలో గోదావరి పుష్కరాల్లో 29మంది ప్రాణాలను బలి తీసుకున్నారు. వాళ్ల పబ్లిసిటీ పిచ్చికి 40సంవత్సరాల ఇండస్ట్రీకి 40మంది ప్రాణాలను బలి తీసుకున్నారు. మరి ఇలాంటి పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఊరికే చూస్తూ ఊరుకోవాలా? అమాయక ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది కదా! కాబట్టే జగనన్న ఈ జీఓను తీసుకొచ్చారు. ఒక పద్ధతి ప్రకారం సభలు ఏర్పాటుచేసుకోవాలనే ఈ జీఓను తీసుకొచ్చారు. దీనిని చాలామంది హర్షించారు. మరి వాళ్లకెందుకు నచ్చట్లేదో మనకు అర్థం కావడం లేదు. ఎందుకంటే దుర్మార్గాలు చేయడం వాళ్లకు అలవాటు అయిపోయింది. ఎంత అలవాటు అయిపోయిందంటే చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉండగా అమిత్‌షా వస్తే అతని మీద రాళ్లు వేయించారు. ఇది గతంలో జరిగింది. ఇది చరిత్ర. అంటే, దీనిని బట్టి ఆలోచించండి. ఇలాంటి కుట్రలు, *** చంద్రబాబునాయుడుగారికి కొత్త ఏమీ కాదు. ఈ రోజు కూడా ప్రీ ప్లాన్డ్‌గానే ఇలా చేస్తున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. కాబట్టి యథా రాజా తథా ప్రజా అన్నారు. ఏదైతే చంద్రబాబునాయుడుగారు నేర్పిస్తారో, ఏదైతే చెబుతారో, టీడీపీ సభ్యులు అదే చేస్తారు. కాబట్టి మీద్వారా సభకు తెలియజేసేదేమంటే, టెంపరరీగా కాదు, పర్మనెంట్‌గా వాళ్లను సస్పెండ్ చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

ఉ.10.40

శ్రీ తోగూరు ఆర్థర్ (SRI THOGURU ARTHUR)(నందికొట్కూరు): ధన్యవాదాలు అధ్యక్షా మనం ఒకసారి చరిత్ర చూస్తే, గతంలో పరిపాలించిన రాజులు ఏ రాజ్యంలో అయినా ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, ప్రజల పట్ల ఎవరైనా వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించి ప్రజలకు భరోసాను ఇచ్చి రాజులు రాజ్యాన్ని సుభిక్షంగా ఉంచేవారు. అలాగే

*** Expunged as ordered by the Chair

మన పవిత్ర గ్రంథాలు మహాభారతం, ఖురాన్, బైబిల్ తీసుకున్నా తండ్రి చేత శిక్షింపబడని కుమారుడు వృద్ధిలోకి రాడనే ఉంది. వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఈ నాలుగు సంవత్సరాలలో శాసనసభలో తెలుగుదేశం పార్టీ సభ్యుల ప్రవర్తన చాలా జుగుప్సాకరంగా ఉంది. నేను అడిషనల్ ఎస్పీ కేడర్‌లో రెండున్నర సంవత్సరాలు చీఫ్ మార్షల్‌గా ఉమ్మడి రాష్ట్రంలో చేశానని మీకు కూడా తెలుసు. ఇక్కడ ఉన్న మంత్రులు, శాసనసభ్యులు చాలామంది ఆరోజు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రులుగా, శాసనసభ్యులుగా పనిచేశారు. వాళ్లు ఆ రోజు ప్రతిపక్షంలో ఉండగా సభలో మొత్తం ప్లకార్డులు వేసుకుని సభలో ఒకటి, రెండ్రోజులు సభలోనే గడపడం, అలాగే స్పీకర్ ఛాంబర్ బయట నిలబడి స్పీకర్‌ను బయటకు రాకుండా చేసిన చరిత్ర వీళ్లది. కానీ ఈ సమావేశంలో అందరూ మిమ్మల్ని చాలా మారిపోయారు అని చెబుతూ ఉంటే మాకు కూడా ఒక విధమైన బాధే. ఎందుకంటే శిక్షలు కఠినంగా ఉంటేనే సభ కూడా ఆనందంగా కొనసాగుతుంది. మీ పర్మిషన్ లేకుండా ఇక్కడ ఎక్కడైనా సభలోనే కాదు, శాసనసభ ప్రాంగణంలో కూడా ఏ పార్టీ వారు కూడా నిరసన తెలపడం, మీటింగ్ పెట్టడం జరగకూడదని మన రూల్స్‌లో ఉందని మీకు తెలుసు. అటువంటిది ప్రతిపక్షసభ్యులు ప్రతి రోజూ వెల్‌లోకి దూసుకువస్తున్నారు. స్పీకర్ పైన దాడి చెయ్యడం ఒకటే తక్కువ. సభాపతి స్థానంలో కూర్చున్న మీరు ఇంత సహనంతో, ఓర్పుతో వాళ్లను భరిస్తున్నందుకు మీకు హ్యాట్సాఫ్. యావత్ ప్రపంచంలో ఉన్న తెలుగువారు శాసనసభ జరుగుతోంది, ఎవరేం మాట్లాడతారు, మా నియోజకవర్గం గురించి ఏం చెబుతారో, ఏం అడుగుతారో అని ప్రతి శాసనసభ్యుడు మాట్లాడే మాటలు గురించి అందరూ ఎదురు చూస్తుంటారు. కానీ ప్రతిరోజూ సభ మొదలైన తర్వాత నుంచి ఒక క్వశ్చన్ అవర్, జీరో అవర్ ఏదీ జరగకుండా అడ్డుకుంటున్నారు. వాళ్ల ఎయిమ్ ఒకటే శాసనసభ జరగకూడదు. ఏ ఒక్క అంశం చర్చకు రాకూడదు. మేం కనిపించాలి. మేం కనిపించాలంటే స్పీకర్ గారి దగ్గరకు వెళ్లాలి. ఆయనకు అక్కడ మైక్ ఉంటుంది. ఆ మైక్‌లో వినిపించాలి అని. ఈరోజు మీ దగ్గర జరిగిన సంఘటనలో మా గౌరవ శాసనసభ్యులు సుధాకర్‌బాబును కొడితే, వేరే సభ్యులు ఆయనను గెంటితే, అక్కడ ఏమాత్రం అదుపు తప్పి పడిపోయి ఉంటే తల కిందకు పడేది. ఆయనను ఇప్పుడు మనం ఆసుపత్రిలో చూడాల్సిన పరిస్థితి ఏర్పడేది. ఆ సమయంలోనే మేం అక్కడకు రావాల్సి వచ్చింది. వాళ్లు మీ పైన దాడి చేస్తున్నారనే ఉద్దేశంతోనే మన గౌరవ శాసనసభ్యులు రావడం జరిగింది. మిమ్మల్ని కాపాడుకోవాలి. మీకు ఏమీ జరగకూడదు. ఇది చూసే వాళ్లకు బాగుండదు అనే ఉద్దేశంతో గౌరవ శాసనసభ్యుడు అక్కడకు వస్తే, ఈరోజు వాళ్లు ప్రవర్తించిన తీరు, ప్రతిరోజూ ఒక ఎస్సీ శాసనసభ్యుడిని ముందుకు తొయ్యడం, వాళ్లు వెనుక ఉండడం, వాళ్లు అరిచే అరుపులు, వాళ్ల ప్రవర్తన సభ్య సమాజం తలదించుకునేలా ఉంది.

వాళ్ల లీడర్ ప్రతిపక్షనాయకుడు చంద్రబాబునాయుడు గారు మన దగ్గర ఉన్న సీనియర్ నాయకులందరికీ తెలుసు. ప్రజలకు కూడా తెలుసు.

వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఎలా ప్రవర్తించారో చూశాం. వీళ్లు ఒక్కరే అలా ప్రవర్తించారు. ఆ రోజు తెలంగాణా ఇష్యూలో టీఆర్ఎస్ పార్టీ, మజ్లీస్ పార్టీ, ఎన్ని పార్టీలు ఉన్నా ఏ పార్టీ కూడా ఇలాంటి పద్ధతిలో స్పీకర్ పైన అటాక్ చెయ్యలేదు. కాబట్టి దయచేసి ఇటువంటి వాటిని ఖండించడానికి మీరు పాత స్పీకర్‌గారిలా మారాలి. మీరు మొట్టమొదట ఎలా సింహం ఉన్నట్టు ఉన్నారో, ఎలా మీ మాట వింటే, చూస్తే భయపడేవాళ్లో ఆ పద్ధతికి రావాలని, మీరు సంయమనం పాటించవద్దనీ తెలియజేస్తున్నాను. మీరు బుద్ధుడిలా మారారని అందరూ అంటున్నారు. మీరు అలా మారవద్దు. మీరు పులిలాగానే ఉండాలి. మీరు అలా ఉంటేనే ఇటువంటి వాళ్లకు కొద్దిగా భయముంటుంది. వాళ్లు వెల్‌లోకి ఎటువంటి పరిస్థితుల్లో రాకూడదు. వాళ్లు అంతసేపు మిమ్మల్ని మాట్లాడనివ్వకుండా మీపై పేపర్లు చించి వెయ్యడం ఏమిటి? గత ప్రభుత్వంలో ఇంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో ఎవరైనా లోపలికి రావాలంటే స్పీకర్ గారి పర్మిషన్ లేనిదే ఎవరూ వచ్చేవారు కాదు. మీకు అన్నీ తెలుసు కాబట్టి ఇక ఈ సంయమనాన్ని వదిలేసెయ్యండి. మీరు మా పాత స్పీకర్‌గా ఉండాలి. అప్పుడే వాళ్లకు ఒక భయం ఉంటుంది. ఆ భీకరత్వం, గంభీరత్వం మీలో మళ్లీ రావాలని కోటి దేవతలను ప్రార్థిస్తున్నాను. సంయమనం వద్దు ఆ సంయమనం పాటిస్తే మనం ఇక్కడ పనికి రాము. ఈరోజు జరిగిన దాన్ని మీరు ఒకసారి సీసీఫుటేజ్‌లో పరిశీలించి వారిపైన చర్యలు తీసుకోవాలని, మా సుధాకర్‌బాబుపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని మరొక్కసారి మీకు విన్నవించుకుంటున్నాను. మీరు వారిపై యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సామినేని ఉదయభాను (SRI SAMINENI UDAYA BHANU) (GOVERNMENT WHIP): అధ్యక్షా, ఈరోజు శాసనసభలో జరిగిన సంఘటన సభ్యసమాజం తలదించుకునేలా ఉంది. నేను గతంలో 1999-2004 రాజశేఖర్‌రెడ్డి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సభ్యునిగా ఉన్నాను. ఆ రోజు మీ జిల్లా వాసి ప్రతిభాభారతి గారు స్పీకర్‌గా ఉండేవారు. ఆవిడ స్పీకర్‌గా సభ నిర్వహించేటప్పుడు మేం ప్రతిపక్షసభ్యులుగా ఉన్నప్పుడు ఎప్పుడూ పోడియం మెట్ల దగ్గరకు వెళ్లలేదు. ఆవిడ చూపే చాలా భయంగా ఉండేది. అంత భయపెడుతూ సభ్యులు పోడియం మెట్లు ఎక్కితే మాత్రం సహించేది కాదు. వెంటనే సస్పెండ్ చెయ్యడం పది నిమిషాలలో జరిగిపోయేది. ఈ రోజు మీలో సహనం, ఓర్పు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇందాక తోటి శాసనసభ్యులు చెప్పినట్టుగా భయం, భక్తి ఉండాలి. ప్రతిపక్షసభ్యులు మొత్తం కలిపితే 15మంది లేరు. ప్రతిరోజు లక్షల రూపాయలు ఖర్చు అయ్యే సభా సమయాన్ని వృథా చేయడాన్ని, బయట టీవీలలో చూస్తున్న చాలామంది ప్రజలు మాకు సూచనలు చేస్తున్నారు.

స్పీకర్‌గారు అంత ఓర్పుతో, సహనంతో ఉంటే సభా సమయం అంతా వృథా అవుతోంది. సభ్యులందరూ శాసనసభలో శాసనాలు చెయ్యడానికి వచ్చాం. మా సమయాన్ని ఈ విధంగా వృథా చెయ్యకుండా ప్రతిపక్షసభ్యులపై కఠినంగా వ్యవహరిస్తే మళ్లీ మళ్లీ ఇటువంటి వ్యవహారం పునరావృతం కాదు. మీరు చాలా కఠినంగా ఉండాలని సూచిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అలజంగి జోగారావు (SRI ALAJANGI JOGARAO)(పార్వతీపురం): అధ్యక్షా, చట్టసభలో దళిత ఎమ్మెల్యే, మా స్నేహితుడు సుధాకర్‌బాబుని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు మరీ ముఖ్యంగా బెందాళం అశోక్, రామకృష్ణబాబు హేళన చేసిన విధానం మీ దృష్టికి తీసుకువస్తున్నాం. స్వతహాగా నారా చంద్రబాబునాయుడు గారికీ, తెలుగుదేశం పార్టీకి దళితులంటే చిన్నచూపు. మరీ ముఖ్యంగా బలహీన వర్గాలకు చెందిన మీరు మా ప్రాంత వాసిగా ఆ స్థానంలో ఉంటే మేం అందరం కూడా ఆనందంగా, ధైర్యంగా ఈ సభలో ఉన్న సందర్భాలు చాలా ఉన్నాయి. అయితే దళిత ఎమ్మెల్యే అయిన బాలవీరాంజనేయ స్వామి అనే *** ద్వారా మీ మీద ఒక చెయ్యి వేసి, మీ అసిస్టెంట్‌ను పక్కకు నెట్టి మీ ముఖం మీద చెయ్యి పెట్టి అనేక దుర్భాషలాడటం మేం విన్నాం.

ఉ.10.50

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్న దళిత ఎంఎల్ఏలమందరం ఒకే మాట అనుకుంటున్నాం. బాల వీరాంజనేయస్వామి ప్రవర్తన వలన ఈ రాష్ట్రంలో ఉన్న కోటి మంది దళితులు బాధపడుతున్నారు. ఇతని ప్రవర్తన మారాలి. కానీ చంద్రబాబు నాయుడు కుయుక్తులకు ఆయన పడిపోతున్నారు, జాతిని దిగజార్చేస్తున్నాడని అనేక సందర్భాల్లో మాట్లాడుకున్నాం. అధ్యక్షా, మా ఎంఎల్ఏ సుధాకర్ బాబుకి శాసనసభలోనే రక్షణ లేకుండా చంద్రబాబు నాయుడుగారు చేశారంటే ఇది ఎంతవరకు సమంజసమో మీరు ఆలోచన చేయవలసిన బాధ్యత ఉంది. ముఖ్యంగా సుధాకర్‌బాబు గారికి గాయమైంది. చంద్రబాబు నాయుడుగారు దళితుల పట్ల ఏవిధంగా మాట్లాడారో మీకందరికీ తెలుసు. ఆయన టీంలోని అచ్చెన్నాయుడు గారైతే ఒక దళిత మహిళను కాలితో తన్నిన సందర్భాలు ఉన్నాయి. వీళ్లందరికీ స్వతహాగా బలహీనవర్గాలన్నా, దళితులన్నా చిన్నచూపు కాబట్టి చంద్రబాబు నాయుడు గారు, తెలుగుదేశం పార్టీ దళిత ద్రోహులని చెప్పడానికి వేరే నిదర్శనం అక్కరలేదని మేము భావిస్తున్నాం.

అధ్యక్షా, మీకు విన్నవించుకుంటున్నాను. మా సోదర ఎంఎల్ఏని రక్షించవలసిన బాధ్యత మీపై ఉంది. ఆయనకు ప్రొటెక్షన్ ఇవ్వవలసిన బాధ్యత ఉంది. ఈ సభలోనే ఆయన మీద మ్యాన్‌హ్యాండ్లింగ్

*** Expunged as ordered by the Chair

చేస్తే రేపు భవిష్యత్తులో బయటకు వెళ్లిన తరవాత కూడా ఆయన మీద ఎటువంటి దాడి జరుగుతుందో అని మాకు భయంగా ఉంది. మా జాతి యావత్తూ కూడా మా జాతిని దిగజార్చవద్దని వీరాంజనేయస్వామిని రిక్వెస్ట్ చేస్తున్నాం. చంద్రబాబు నాయుడి కుయుక్తిలో ఆయన పడిపోయి జాతిని దిగజార్చి జాతి గౌరవాన్ని తగ్గిస్తున్నాడని మేము భావిస్తున్నాం కాబట్టి ఈ సంవత్సరం చివరి వరకు ఆయన(డా.డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి) ఈ శాసనసభకు రాకుండా చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్‌బాబు (SRI T.J.R.SUDHAKARBABU) (సంతనూతలపాడు)ః అధ్యక్ష ధన్యవాదాలు. బడ్జెట్ సెషన్ ప్రారంభమైనప్పటి నుండి తెలుగుదేశం పార్టీ సభ్యులు అసంబద్ధమైన వాదంతో పోడియం చుట్టుముడుతూ, వాయిదా తీర్మానాలను ప్రవేశపెడుతూ సభకు పదే పదే ఆటంకం కల్గిస్తున్న సందర్భాలను రాష్ట్ర ప్రజలందరూ చూశారు. ఈ రోజు బ్లాక్ డే. నారా చంద్రబాబు నాయుడు గారి కుటిల రాజకీయ పన్నాగంలో భాగంగా అతను ఈ సభలో లేకుండా వాళ్ల సభ్యుల ద్వారా చేయించిన వికృత చేష్టలకు పరాకాష్ట ఈ రోజుకు చేరింది. అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో బాల వీరాంజనేయస్వామి ఒక్కరే గెలవలేదు. ఈ సభలో ఏలూరి సాంబశివరావు గారు, గొట్టిపాటి రవి కుమార్ గారు ఎందుకు మాట్లాడటం లేదు? ఎందుకు మళ్లీ నారా చంద్రబాబు నాయుడు దళిత నాయకులను తన రాజకీయ వికృత క్రీడలో వాడుకుంటున్నాడు? 15వ శాసనసభా సమావేశాలు ప్రారంభమైన రోజు నుండీ బాలవీరాంజనేయ స్వామి అడ్డూ అదుపూ లేకుండా బూతులు మాట్లాడటం, అసభ్యంగా ప్రవర్తించడం, స్వయానా ముఖ్యమంత్రి గారిని*** అని కామెంట్ చేయడం అన్నింటినీ ఓపికతో, సహనంతో భరిస్తూ వచ్చాం. ఈరోజు స్వయంగా డెప్యూటీ సీ.ఎమ్. నారాయణస్వామిని *** అని సంభోదించారు. ప్లకార్డుల మీద A1 ముఖ్యమంత్రి అని ముఖ్యమంత్రి గారి గురించి రాశారు. అన్నీ భరించాం. మూడు రోజుల నుంచి మీ మీద పేపర్లు చించి చల్లుతున్నా, పోడియం చుట్టుముట్టి మీ మీద భౌతిక దాడి చేయాలని ప్రయత్నం చేసినా చూశాం, సహించాం. మీ ఓపికను మెచ్చుకుంటున్నాం. కానీ మేమూ మనుషులమే. మేమూ ప్రజలచే ఎన్నుకోబడి ప్రజా ప్రతినిధులుగా చట్టసభలోకి వచ్చాం. మా హక్కులకు భంగం కలుగుతున్నప్పుడు, ప్రశ్నోత్తరాలలో మా నియోజకవర్గాలకు ఉపయుక్తమైన ప్రశ్నకు మేము గౌరవ మంత్రి నుంచి సమాధానం రాబట్టుకోలేనప్పుడు మేము ఈ సభకు వచ్చి కూడా వృథా. 151 మంది సభ్యుల హక్కులను, 10, 11 మంది సభ్యులు ప్లకార్డులు తెచ్చి సభకు ఆటంకం కలిగిస్తుంటే ఈ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని వేడుకుంటున్నాను. అధ్యక్షా, ఈ రోజు కనీసం ఒక్క

*** Expunged as ordered by the Chair

ప్రశ్న కూడా అడగనీయకుండా వాళ్లు వాయిదా తీర్మానం పేరుతో జీవో నం.1 ని ప్లకార్డుల రూపంలో తీసుకుని వచ్చి ప్రదర్శిస్తున్నారు. వాళ్ల సీట్లల్లో వాళ్లు కూర్చుని వాళ్లు అడుగుతున్న డిమాండ్‌ని ప్లకార్డులలో చూపించవచ్చు. కానీ వాళ్ల మొదటి ఇంటెన్షన్ గొడవ పెట్టుకోవాలని. చంద్రబాబు నాయుడుగారు దళితులు, బలహీనవర్గాల మీద దాడి చేయించాలన్న కుటిల రాజకీయానికి పరాకాష్ట మీ మీద దాడి చేయించడం. అధ్యక్షా, మేము చూశాం. మీ అసిస్టెంట్‌ని బాల వీరాంజనేయ స్వామి పుష్ చేసి మీ దగ్గరకు వచ్చాడు. ఆయన ప్లకార్డుని మీ ముఖం మీద అడ్డుగా పెట్టాడు. ఈ ప్లకార్డుని నా ముఖం మీద పెట్టడం సమంజసం కాదని మీరంటున్నప్పుడు మీ మీద దాడి చేసే కార్యక్రమం జరుగుతుందని భయపడిన ఎలీజా గారు మీకు రక్షణగా పోడియం మీదకు వచ్చారు. ఆయన మీద దాడి జరుగుతున్నప్పుడు ఆయనకు రక్షణగా నేను వచ్చాను. స్వయంగా నన్ను ఈ విధంగా రక్తం వచ్చేలా గాయపరచిన తెలుగుదేశం పార్టీ సభ్యుల మీద మీరు కఠినమైన చర్యలు తీసుకోవాలి. (గాయం అయిందని మోచేయిని చూపించారు)

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మా సోదరుడు చెప్పినట్లు మా మనోభావాలు దెబ్బతింటున్నాయి. ఒక్క బాల వీరాంజనేయ స్వామిని ముందు పెట్టి బాల వీరాంజనేయస్వామి ద్వారానే నారా చంద్రబాబు నాయుడు గారు ఎందుకు అల్లరి చేయిస్తున్నాడనేది మాకు మానసిక వ్యథగా మారిపోయింది. ఇది మాకు అవమానకరంగా మారిపోయింది. నిజంగానే ఒక దళితుడు వచ్చి బలహీనవర్గానికి చెందిన మిమ్మల్ని పొరపాటున తాకితే.... ఇప్పటికే తాకాడు. మీ ముఖం మీద వేలు పెట్టాడు. మీ భుజం మీద చేయి వేశాడు. ప్లకార్డుని ముఖానికి అడ్డుగా పెట్టాడు. ఇది మేము అడ్డుకోకపోతే దళిత సమాజం రేపు మమ్మల్ని వెలివేస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు అవకాశాలిచ్చి చట్టసభలో ఈవిధమైన స్థానాన్ని ఇచ్చినప్పుడు మమ్మల్ని ఎన్నుకొన్న ప్రజలకు బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులుగా ఈ చట్టసభలో మా నైతిక బాధ్యతను నెరవేర్చడం కోసం, మిమ్మల్ని కాపాడుకోవడం కోసం అక్కడకు వచ్చాం. అధ్యక్షా, ఈ సంఘటన జరగడం దురదృష్టకరమైనప్పటికీ మాకు ద్వారాలన్నీ పూర్తిగా మూసుకుపోయాయి. నారా చంద్రబాబు నాయుడుగారు సభలో లేరు కాబట్టి ఈ సభలో ప్రజా సమస్యల పట్ల చర్చ జరగకూడదన్న కుట్రపూరితమైన రాజకీయ వ్యవహారానికి నిదర్శనమే ఈరోజు జరుగుతున్న అల్లర్లు. అధ్యక్షా, వాళ్లు దాడి చేయడానికి ప్రయత్నం చేశారు. వాళ్లు అవమానం చేశారు. మీ మీద పేపర్లు చింపి చల్లారు. కానీ వారికి అనుకూలమైన మీడియాలో మాత్రం మేము దాడి చేసినట్లుగా రిపర్స్‌లో దుష్ప్రచారం చేస్తున్నారు. నాకు జరిగిన గాయం మీద, నా మీద జరిగిన దాడి మీద మీరు దయచేసి సభా ఉల్లంఘన చట్టం కింద వాళ్లందరి మీదా చర్యలు తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

ఈరోజు నాకు జరిగిన అవమానం దళిత సమాజానికి జరిగిన అవమానం. నా మీద జరిగిన దాడి మా దళిత జాతి మీద జరిగిన దాడి. అంతకు ముందు కూడా నారా చంద్రబాబు నాయుడు దళితుల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అన్నప్పుడే మాకు అనుమానం కలిగింది. ఈ రాష్ట్రంలో మమ్మల్ని బతకనీయడని, ఈ రాష్ట్రంలో మమ్మల్ని రాజకీయంగా, ఆర్థికంగా సమాధి చేసే విధంగా నారా చంద్రబాబు నాయుడు రాజకీయ వ్యూహం పన్నాడని మాకు అప్పుడే అర్థమైంది. మా మీద ఆయన ప్రభుత్వంలో నైతిక, రాజకీయ, ఆర్థిక దాడులు జరిగాయి. ఈ రోజు స్వయంగా మీ సమక్షంలో ఈ చట్టసభలో దారుణాతి దారుణంగా అవమానం జరగడాన్ని మేము గర్హిస్తున్నాం. ఖండిస్తున్నాం. నారా చంద్రబాబు నాయుడు డౌన్ డౌన్ అని దిక్కులు పిక్కటిల్లేలా రేపు రాష్ట్రమంతా పర్యటిస్తాం. నారా చంద్రబాబు నాయుడిని శాశ్వతంగా సభలోకి రానీయకుండా, దళితవాడల్లో తిరిగి, బలహీనవర్గాల కాలనీల్లో తిరిగి ఆయన ఇక్కడ మీ చైర్‌ని ఏ విధంగా అవమానం చేస్తున్నాడో, మా మీద ఫిజికల్‌గా ఎలాగైతే దాడి చేస్తున్నారో ఒక *** ఒక దళిత శాసనసభ్యుడిని అడ్డు పెట్టుకుని.... వాళ్లు అంత మంది ఉన్నారు కదా! వాళ్లెవరూ మాట్లాడరు. ప్రతి రోజు బాల వీరాంజనేయ స్వామితోనే మాట్లాడిస్తారు. అదంతా ఒక రాజకీయ కుట్రగా మేము భావిస్తూ, మీరు కఠినమైన చర్యలు తీసుకొని, నాకు వ్యక్తిగతంగా రక్షణ కల్పించమని కోరుతున్నాను. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ వాళ్లు చేస్తున్న ఈ పన్నాగాలు చూస్తుంటే నిజంగానే నాకు భయమేస్తున్నది. వాళ్ల పన్నాగాలు ఏ స్థాయికి వెళతాయో రేపొద్దున ఎన్నికలు సమీపించే కొద్దీ ప్రజల్లో తిరుగుతున్నప్పుడు మా మీద భౌతికదాడులు జరిగే అవకాశం ఉంది కాబట్టి రక్షణ కల్పించమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు (SRI VELAGAPALLI VARAPRASAD RAO)(గూడూరు): ధన్యవాదాలు అధ్యక్షా . తెలుగుదేశం పార్టీ సభ్యులు ఏ విధంగా ప్రవర్తించారో సభ్యులు చాలా మంది మాట్లాడారు. నేను ఆ విషయం పెద్దగా మాట్లాడకుండా గత 40 సంవత్సరాలుగా చంద్రబాబు నాయుడుగారు దళితులకు ఏమి చేశారనేది ఆలోచించాలని కోరుతున్నాను. మొదటిరోజు మిమ్మల్ని సభాపతిగా ఎన్నుకొన్నప్పుడు చంద్రబాబు నాయుడుగారు ప్రతిపక్ష నాయకుడిగా ఏదో సంప్రదాయాల గురించి మాట్లాడినట్లు నాకు బాగా జ్ఞాపకం ఉంది. నేను మొదటిసారి ఎంఎల్ఏగా ఇక్కడకు వచ్చాను గనుక నిజంగా చంద్రబాబు నాయుడుగారు ఈ అసెంబ్లీలో సంప్రదాయాలను పాటిస్తారేమోనని ఎంతో ఎదురు చూశాను. కానీ సంప్రదాయాలకు చాలా విరుద్ధంగా ప్రవర్తించడం మనం చూస్తున్నాం. గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా దళితుల కొరకు ఒక్క

*** Expunged as ordered by the Chair

సంక్షేమ పథకం పెట్టిన చరిత్ర ఆయనకు లేదని మరొక్కసారి నేను రాష్ట్ర ప్రజలకు గుర్తు చేస్తున్నాను. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఫీజు రీయింబర్స్‌మెంటు ద్వారా కానివ్వండి, ఆరోగ్యశ్రీ ద్వారా కానివ్వండి, రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల లాభం పొందిన వాళ్లు ఎక్కువ మంది దళితులు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారున్నారు.

ఉ.11.00

చంద్రబాబు నాయుడు గారు వారి పాలనలో ఆయా వర్గాలను కేవలం అవమానించడమే పనిగా పెట్టుకునేవారు. నేను జగన్మోహన్ రెడ్డి గారి ఆశీస్సులతో, ప్రజల దయతో 2014నుంచి 2019వరకు ఎంపీగా ఉన్నాను. మా పార్టీ తరఫున ఎన్నికైన వాళ్లెవరూ చంద్రబాబు నాయుడు గారి హయాంలో జరిగే బహిరంగ సమావేశాలకు హాజరుకాకున్నా, వారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి గారు కదా అనే ఉద్దేశంతో దాదాపు 20 మీటింగ్‌లకు హాజరైతే చంద్రబాబు నాయుడుగారు నాకు ఒక్కసారి కూడా మాట్లాడే అవకాశం ఇవ్వలేదంటే ఎంత దురదృష్టకరమైన ముఖ్యమంత్రో ఒకసారి ప్రజలు తెలుసుకోవాలని కోరుతున్నాను. వారు మా గూడూరు ప్రక్కన ఉన్న చెన్నూరు గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. దత్తత తీసుకున్న రోజున అక్కడ జరిగిన మీటింగ్‌లో వారు పాల్గొన్నారు, మూడు గంటలపాటు మీటింగ్ కూడా జరిగింది. ఆ సందర్భంలో నేను దుగరాజుపట్నం విషయంతోపాటు ముఖద్వారాల విషయమై వారితో మాట్లాడాలనే ఉద్దేశంతో వారి వెనుక మూడు గంటలపాటు కూర్చుని సైగలు చేసి నాకు ఒక అవకాశం ఇవ్వమంటే, కేవలం నేను వైఎస్ఆర్‌సీపీ ఎంపీ అనే కారణంచేత మాట్లాడే అవకాశం కూడా ఆనాడు వారు ఇవ్వలేదు. ఏ విధంగా వారు దళితులకు హాని చేశారని గుర్తు చేసేందుకు నేను మరొక విషయాన్ని చెప్పదలచాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వరప్రసాద రావు గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు (SRI VELAGAPALLI VARAPRASAD RAO):ఎందుకంటే వారి హయాంలో వారిచేత దళితులు ఏ విధంగా అవమానపడ్డారనే విషయమై చెబుతున్నాను. సూళ్లూరుపేట దగ్గర ఇల్లుపూరు అనే గ్రామం ఉంది. నేను ఎంపీగా ఉన్న కాలంలో ఆ గ్రామంలో వంద ఇండ్లు ఉన్నచోట ఐదు బెల్ట్‌షాప్స్ ఏర్పాటుచేసి పేదవాళ్ల సొమ్మును దోచుకున్నారు. దళితుల్లో కలహాలు పెట్టించాలని చూసి వాళ్లకేదో రిజర్వేషన్లు కల్పిస్తామని భ్రమపెట్టి, మభ్యపెట్టి చివరకు చంద్రబాబు నాయుడుగారు వాళ్లకేమీ దోహదపడకుండా మాలో మాకు కలహాలు పెట్టిన చరిత్ర వారిది.

అధ్యక్షా, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి గురించి కూడా ఒక విషయం చెప్పాలి. నేనొక దళితుడిగా మాట్లాడుతున్నాను. ఎందుకంటే భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల

తరవాత నిజంగా ఎవరన్నా రాజ్యాంగాన్ని అవగాహన చేసుకుని, ఆదేశిక సూత్రాల్లో ఏముందని ఏ ముఖ్యమంత్రైనా అవగాహన చేసుకున్నారా అంటే తప్పనిసరిగా జగన్మోహన్ రెడ్డి గారని చెప్పవచ్చు. ఆయన ఏ విధంగా ఆదేశిక సూత్రాల్లో ఉన్నది ఉన్నట్టుగా చక్కగా ప్రజలకు అందేట్టుగా చూడ చక్కని సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారు. అందులో భాగంగా విద్యను అభివృద్ధి చేయడం, ఆరోగ్యం అందేట్టుగా చేయడం పేదప్రజలకు అవసరమయ్యే ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారు. ఇప్పుడు కాదు కదా, మరో జన్మలో కూడా దళితులెవ్వరూ చంద్రబాబు నాయుడు గారిని ఆదరించే ప్రసక్తి లేదు.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు పనిచేసినా కూడా దళితుడు జ్ఞాపకం పెట్టుకునే విధంగా ఏ ఒక్క పథకం కూడా మా సంక్షేమం కొరకు పెట్టలేదు. అందుకే ఈ జన్మకు కాదు కదా, మరో జన్మకు కూడా దళితులెవ్వరూ చంద్రబాబు నాయుడు గారిని, తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆదరించరని కూడా మరొకసారి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మాకు చేసిన సేవలకు కృతజ్ఞులుగా ఉంటాం. సామాజిక న్యాయం కొరకు పాటుపడిన ముఖ్యమంత్రి ఎవరన్నా ఉన్నారా అంటే కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి గారే అని చెప్పవచ్చు. నాకు అవకాశం కల్పించిన అధ్యక్షుల వారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఆదిమూలపు సురేశ్ (DR.AUDIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT)ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు శ్రీబాలవీరాంజనేయ స్వామి ప్రకాశం జిల్లా వాసులు. వారి గురించి ఈరోజు సభలో మనం మాట్లాడుకుంటున్నామంటే నిజంగా ప్రకాశం జిల్లా వాసులకు తలవంపులు తెచ్చే విధంగా వారు సభలో ప్రవర్తించిన తీరు ఉండటం విచారకరం. మాకు ఇదేమి కొత్తకాదు. మేము గత నాలుగు సంవత్సరాల నుంచి జిల్లాలో చాలాసార్లు వారి ప్రవర్తన చూశాం. జిల్లా సమీక్షా సమావేశాల్లో, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాల్లో వారు చేసే వాదన వింతగా ఉంటుంది. ఆయనొక డాక్టరై ఉండి కూడా ఎక్కడా ఆ లక్షణాలతో మెలిగేవారు కాదు. ఆయన మాట్లాడే విధానం, సంప్రదాయాలు విడ్డూరంగా ఉంటాయి. ప్రజలతో ముచ్చటించేప్పుడు కూడా ఆయన ఇంగితజ్ఞానంతో మాట్లాడే పరిస్థితి ఉండని కారణంగా చాలాసార్లు అపహాళనకు గురైనారు. వారి నియోజకవర్గమైన కొండపిలో గౌరవ ముఖ్యమంత్రిగారి మీద పరుష పదాలు వాడితే ప్రజలు తిరగబడి ఆయన మీద దాడి చేసిన సంఘటన కూడా నేను మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే సభలో ఆయన వింత ప్రవర్తన

ఈరోజు పరాకాష్టకు చేరింది. గత నాలుగు సంవత్సరాలుగా మేము చూస్తున్నాం. తెలుగుదేశం పార్టీ ఏవిధంగా కులాల మధ్య చిచ్చుపెట్టే కార్యక్రమాన్ని చేస్తూ ఆయన్ను ఫ్లోర్‌లీడర్‌గా పెట్టి నాలుగు సంవత్సరాలుగా సభా నాయకుడిని, అట్లాగే సభాపతి గారిని దూషించే కార్యక్రమం చేయడం మనం చూశాం. తమరు ఒకసారి చూసినట్లైతే గతంలో సభాపతి స్థానంలో కూర్చున్న వారు ప్రస్తుతం వారు ఈ లోకంలో కూడా లేరు కాబట్టి వారి గురించి మాట్లాడకూడదు. వారు సభాపతిగా ఉన్నప్పుడు మాపార్టీ గౌరవ సభ్యురాలిని ఏవిధంగా ఇబ్బందులపాలు చేసింది, చిన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని మొత్తం అసెంబ్లీ సమావేశాలకే హాజరుకాకుండా చేసింది ఒకసారి గమనించాల్సిన అవసరం ఉంది. చివరకు గౌరవ సభ్యురాలు కోర్టులను ఆశ్రయించడం, కోర్టులో తీర్పు అనుకూలంగా వచ్చిన తరవాత సభలో వారు అడుగుపెట్టిన పరిస్థితిని మనం గతంలో చూశాం. కానీ ఈరోజు కళ్లకు కట్టినట్టుగా సభలో మీపై వాళ్లు చేసిన దాడి ఆక్షేపణీయం. ముఖ్యంగా గౌరవ సభ్యులు ఒక దళితుడు కాబట్టి ఏదైనా చేయొచ్చు అనుకోవడం సరికాదు. నిజంగా బాబాసాహెబ్ బి.ఆర్.అంబేడ్కర్ గారి స్ఫూర్తికి విరుద్ధంగా వారు ఈ రోజు సభలో ప్రవర్తించారు. వారిని తమరు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించకూడదు. Please kindly note it, Sir. Especially గౌరవ సభ్యులు బాలవీరాంజనేయ స్వామి గారిని కచ్చితంగా ఈ టెన్యూర్ మొత్తం సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉంది. This is the mood of the House. సభలోని ప్రతి సభ్యుడూ ఇదే భావనలో ఉన్నారు. మీరూ విన్నారు. దయచేసి దాని మీద నిర్ణయం తీసుకోండి.

అట్లాగే గౌరవ సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు చాలాసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. వారు తన వయసును కూడా చూసుకోకుండా సభలో ఈరోజు ప్రవర్తించిన తీరు ముఖ్యంగా మా సభ్యుల మీద దాడి చేసిన తీరు గర్హనీయం. ఈ సభలో జరిగిన సంఘటనకు కొద్ది నిమిషాల ముందు నేను వారితో మాట్లాడాను. ముఖ్యంగా బాలవీరాంజనేయస్వామి గారు సభలో ప్రవర్తించిన తీరు సభ దృష్టికి తీసుకువచ్చాను. కానీ జరగరానిది జరిగిపోయింది. దయచేసి మీరు మౌనం వీడండి. గౌరవ సభ్యులు ఆర్థర్ గారు చెప్పినట్లుగా మీరు పాతరోజుల్లో ఉన్నట్టుగా స్పీకర్‌గా ఉన్న వ్యక్తి పులిగా మారాలి, సింహంగా మీరు మారాలి, మీకు రౌద్రమే అచ్చివస్తుంది. కాబట్టి బాలవీరాంజనేయస్వామి గారిని ఈ టెన్యూర్ మొత్తం సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉంది. అవసరమైతే మీరు వీడియోస్ కూడా పరిశీలించండి. ఎందుకంటే ప్రకాశం జిల్లా వాసులుగా మాకు వారి ప్రవర్తన తెలుసు, చూశాం. మా ప్రకాశం జిల్లాకు చెందిన గౌరవ సభ్యులు సుధాకర్‌బాబు గారి మీద ప్రతిపక్ష సభ్యులందరూ కలిసి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు తమరు ఇప్పటికే రెడ్ లైన్ వేయించారు, కొంచెం ముందుకు వెల్ ఉంది, మరి కొంచెం ముందుకు పోడియం ఉంది.

కానీ అన్నింటినీ అతిక్రమించి నిత్యం ప్రతిపక్ష సభ్యులు ఇదొక తంతుగా మీ స్థానం ప్రక్కన నిలుచుని చేతిలోని పేపర్లను చింపేసి వెదజల్లడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నాం. ఏదో ఒక రోజు వాళ్లు సభలో ప్రవర్తించారంటే ఆవేశం అనుకోవచ్చు, కానీ ప్రతిరోజూ ఇదే కార్యక్రమాన్ని చేస్తున్నారు. తమరు ఒకసారి పరిశీలించి కచ్చితంగా తమరు ఆదేశిస్తే అందుకు తగ్గట్టుగా లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు సభలో మూవ్ చేస్తారు. ఈ టెన్యూర్ మొత్తం బాలవీరాంజనేయస్వామిని సభ నుంచి సస్పెండ్ చేయాలని మరొకసారి మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ ఉన్నమట్ల ఎలీజా (SRI VUNNAMATLA ELIZA) (చింతలపూడి): అధ్యక్షా, ఈరోజు జరిగిన సంఘటనకు నేను చాలా బాధ పడుతున్నాను, సంఘటనను ఖండిస్తున్నాను. ఎందుకంటే గత మూడున్నర సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ ప్రతిపక్ష సభ్యులు సభలో ప్రవర్తిస్తున్న తీరు, అనుసరిస్తున్న పద్ధతులను మనం చూస్తున్నాం. ప్రతిసారి వాళ్లు సభను ఏవిధంగా అడ్డుకోవాలి, సభ సజావుగా సాగకూడదు, ప్రభుత్వం ప్రజల కోసం ఏవైతే మంచి పనులు చేస్తుందో, ప్రజా సమస్యలపై సభలో ఏదైతే చర్చ జరుగుతుందో, అది ప్రజలకు చేరకూడదనే దుర్మార్గమైన ఉద్దేశంతో సమావేశాలు మొదలైన రోజు నుంచి ఈరకమైన కార్యక్రమాలను చేస్తున్నారు. ఇప్పటివరకు చాలా ఓర్పు వహించాం. ఈరోజు జరిగిన సంఘటనకు సంబంధించి పోడియం దగ్గర అల్లరి జరుగుతున్నప్పుడు అధ్యక్షుల వారిని నేను రిక్వెస్ట్ చేశాను. అధ్యక్షా, మాకు కూడా హక్కులుంటాయి, సభలో ఇంత మంది సభ్యులున్నారు, కేవలం 10-11 మందికే కాదు హక్కులు, మాకు కూడా హక్కులుంటాయి, వాటిని మీరు పరిరక్షించాలని నేను నా స్థానం నుంచి చాలా సార్లు చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తు నేను చెప్పిన విషయం తమరి దాకా చేరలేదు. అందువల్లే నేను పోడియం వద్దకు రావడం జరిగింది. ముందుగా మీ దగ్గరకు నేను వచ్చి అధ్యక్షా, మాకు కూడా హక్కులున్నాయి, మా హక్కులు కూడా మీరు పరిరక్షించండి అని మరొకసారి అడగడం కోసం అక్కడకు వచ్చాను. ఆ సమయంలో డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మీ మీద చెయ్యి వేయడం చూశాను. వారు చేతులతో పట్టుకున్న ప్లకార్డ్ మీ ముఖానికి తగిలింది. మీరు పదే పదే చెబుతున్నప్పటికీ కూడా వారి ప్రవర్తనలో ఎటువంటి మార్పు కనబడలేదు. ఆ సమయంలో నేను అతని చెయ్యి పట్టుకుని పక్కకు తీశాను. ఈలోపు వారు నా మీద దాడి చేయడానికి ముందుకు వచ్చారు. నన్ను కాపాడటం కోసం గౌరవ సభ్యులు సుధాకర్‌బాబు నా దగ్గరకు వచ్చారు. ఆ రకంగా సభలో గొడవ జరిగింది. ఈ సందర్భంగా నేను తమరికి విన్నవించుకునేది ఒక్కటే. సభలో ఇంత మంది సభ్యులం ఉన్నాం. మాలో చాలా మంది మొదటిసారిగా ఎమ్మెల్యేలుగా ఎన్నికై శాసనసభలో అడుగుపెట్టాం. మాకు కూడా ఎన్నో ఆకాంక్షలున్నాయి. మా నియోజకవర్గ సమస్యలు, ఇబ్బందులు సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని భావిస్తున్నాం. తమరు కూడా

పెద్ద మనసుతో వాటిని పరిశీలించాలనే ఉద్దేశంతో మా ప్రాంత సమస్యలను వినండి, మాకు కూడా హక్కు ఉందని చెప్పడానికే మేం మీ స్థానం వద్దకు వచ్చాం. అయితే మా హక్కులను కాలరాస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యులు చేస్తున్న కుట్రను అందరూ అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. సభలో సమావేశాలు జరుగుతున్నప్పుడల్లా డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అనే గౌరవ సభ్యులు ముందుగా వచ్చి సభా సంప్రదాయాలను, సభా మర్యాదలను మంటగలుపుతూ మీ మీద భౌతిక దాడికి దిగుతూ ఆ రకమైన కార్యక్రమాలను చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

అధ్యక్షా, నేను మిమ్మల్ని కోరేది ఒక్కటే. ఆయన్ను rest of the period, ఈ టెన్యూర్ మొత్తం సస్పెండ్ చేస్తేగాని సభ సజావుగా ముందుకు జరగదనే దృఢమైన నమ్మకంతో నేను ఉన్నాను. మా అందరి హక్కులు మీరు కాపాడాలంటే కచ్చితంగా ఆయన్ను శాశ్వతంగా సభ నుండి సస్పెండ్ చేయాలని తమరికి విన్నవించుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.10

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA) (MINISTER FOR TOURISM, CULTURE AND YOUTH ADVANCEMENT): అధ్యక్షా, ధన్యవాదాలు. మనం ఒక విషయాన్ని గమనించాలి. చంద్రబాబు నాయుడి జీవితచరిత్ర చూస్తేనే కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోటు రాజకీయాలు, దిగజారుడు రాజకీయాలు. తాను అసెంబ్లీకి రావడం లేదు కాబట్టి ఈ చట్టసభ ప్రశాంతంగా జరగడం ఆయనకు నచ్చలేదు కాబట్టి ఈ చట్టసభను ఏదో రకంగా రచ్చసభగా మార్చాలని రోజుకొక పనికిమాలిన వాయిదా తీర్మానాన్ని తీసుకురావడం తప్ప ప్రజలకు సంబంధించిన ఒక్క సమస్య మీద అయినా వాళ్లు మాట్లాడారా అని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, జీ.ఓ.నం.1 మీద వాయిదా తీర్మానం ఇవ్వడమే ****. ఎందుకంటే, గత 4 సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి గారు చాలా ఓపిక పట్టారు. కానీ, తన పబ్లిసిటీ పిచ్చి కోసం కందుకూరులో సందుల్లో ప్రజలను ఇరికించి, ఫ్లెక్సీలు కట్టేసి, ప్లేస్ లేకుండా అక్కడ ప్రమాదం జరిగి ఎనిమిది మంది చనిపోవడం మనం చూశాము. నేటికీ ఆ సంఘటన గుర్తుకువస్తే ఎవరికైనా మనసు కలిచివేస్తుంది. బుద్ధి లేని, మనసు లేని చంద్రబాబు నాయుడికి ఏ కోశానా బాధ కలగలేదు. అందుకే కేవలం పబ్లిసిటీ కోసం మళ్లీ వెంటనే గుంటూరులో ఏవిధంగా ఇద్దరిని చంపేశారో మనం చూశాము. దాదాపు 11మందిని చంపేసిన తర్వాత ప్రజల ప్రాణాలకు అపాయం కలిగే పబ్లిక్ ప్లేసెస్‌లో కాకుండా

**** Expunged as ordered by the Chair

గ్రౌండ్స్‌లో లేదా పబ్లిక్ ప్లేసెస్‌కు దూరంగా మీటింగులు పెట్టుకోమని జీ.ఓ.ఇస్తే అది ఒక తప్పులాగా, దానిపై ఒక వాయిదా తీర్మానం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇంతమంది చంద్రబాబు నాయుడు గారి సామాజికవర్గానికి సంబంధించిన వారు సభలో ఉండగా బాల వీరాంజనేయ స్వామి గారిని మాత్రమే ముందు పెట్టి ప్రతి రోజూ ఏ విధంగా ఈ సభను పక్కదారి పట్టించాలని చూస్తున్నారో మీరు గమనించాలి. గత ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని స్పీకర్‌గా పెట్టుకుని ఈ సభను కౌరవసభ లాగా ఎలా నడిపించారో రాష్ట్ర ప్రజలందరూ చూశారు. నేడు జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గౌరవ సభగా జరుగుతున్న ఈ సభను ప్రతీరోజూ రచ్చచేసి డైవర్ట్ చేయడమే కాకుండా నేడు దారుణంగా మీకు సెక్యూరిటీగా ఉన్న వ్యక్తిని తోసేసి మీ మీదకు రావడం మేమెవరూ సహించలేము. గతంలో కూడా మేము శాసనసభ్యులుగా పనిచేశాము. మేము పోడియం వద్దకు రాకుండా వెల్‌లో ఉంటేనే రూల్స్‌కు విరుద్ధంగా గత ప్రభుత్వంలో నన్ను ఒక సంవత్సరం సస్పెండ్ చేశారు. అది కూడా మహిళల జీవితాలకు సంబంధించిన కాల్ మనీ సెక్స్ రాకెట్ కుంభకోణంలో మేము మహిళల పక్షాన పోరాడితే ఆ రోజు సమాధానం చెప్పలేక ఏవిధంగా చేశారో మనం చూశాము. కానీ, ఈరోజు వారు ప్రజలకు సంబంధించిన విషయాలు సభలో మాట్లాడకపోగా ప్రతిరోజూ చైర్ చుట్టూ చేరి పేపర్లు చింపి మీ మీద వేయడం, మిమ్మల్ని అగౌరవపర్చడం చూస్తుంటే నిజంగా మాకు బాధ కలుగుతుంది. బీసీ స్పీకర్ అయిన మిమ్మల్ని, మీ చైర్‌ను గౌరవించకుండా తెలుగుదేశం పార్టీ వారు పేపర్లు చింపి మీపై ఎలా విసిరేశారో రాబోయే 2024 ఎన్నికల్లో ఈ రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ చీటీలు చించి వాళ్లను ఈ రాష్ట్రం నుంచి బయటకు పడవేస్తారని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, బీసీలంటే చంద్రబాబునాయుడు గారికి ఎప్పుడూ చులకన అనేది మీరంతా గమనించవలసిన విషయం. గతంలో కూడా బీసీలు జడ్జిలుగా పనికిరారని లెటర్ రాసిన పెద్దమనిషి ఈ చంద్రబాబు నాయుడు. బీసీలకు *** కత్తిరిస్తానని గతంలో చంద్రబాబు నాయుడు అన్నాడు. మీరు స్పీకర్ అయిన రోజు కనీసం మిమ్మల్ని ఆ చైర్‌లో కూర్చోబెట్టడానికి కూడా రాకుండా మిమ్మల్ని అవమానించిన వ్యక్తి, ఈరోజు మీరు స్పీకర్ స్థానంలో ఉండడం సహించలేక ప్రతీరోజూ తన శాసనసభ్యులను మీ పోడియం వద్దకు పంపించి, మీపై పేపర్లు వేయించి మిమ్మల్ని ఏవిధంగా అవమానపరుస్తున్నారో అందరూ గమనిస్తున్నారు.

*** Expunged as ordered by the Chair

అధ్యక్షా, మీరు మంచివారు కాబట్టి చాలా సహనంతో ఉన్నారు. మేము గానీ, ప్రజలు గానీ ఇలాంటి సంఘటనలను సహించలేము. పోడియం వద్దకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేయాలంటే భయం పుట్టే విధంగా, మీ వద్దకు రావాలంటే భయం పుట్టే విధంగా, ఎవరైనా చైర్‌ను అగౌరవపరిస్తే తప్పకుండా పనిష్మెంట్ అనేది ఉండాలి. వారు శాశ్వతంగా ఈ చట్టసభకు రాకుండా మీరు ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నాను. ఈరోజు సభలో వారు మిమ్మల్ని అవమానపరిచి, మా ఎస్సీ శాసనసభ్యులు సుధాకర్ బాబు గారి మీద దాడిచేసి, మా ఉప ముఖ్యమంత్రి గారు నారాయణ స్వామి గారిని బూతులు తిట్టి మళ్లీ తమ ఎస్సీ శాసనసభ్యుడు బాల వీరాంజనేయ స్వామిపై వైసీపీ శాసనసభ్యులు దాడి చేశారని ప్రెస్ ముందుకు వెళ్లి చెబుతున్నారు. ఆ విధంగా వారు మాట్లాడడం నిజంగా బాధనిపిస్తుంది. ఈ చట్ట సభలో వారు దారుణాలు చేయడమే కాకుండా బయటకు వెళ్లి అబద్ధాలు చెప్పడం ఎంతవరకు సమంజసం? వీటిని కూడా దృష్టిలో పెట్టుకుని వారికి శిక్ష వేయాలని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. మరోసారి ఈ విధంగా సభలో రిపీట్ కాకుండా చూడాలని నేను కోరుకుంటున్నాను.

డా. మోపురుగుండు తిప్పేస్వామి (DR. MOPURUGUNDU THIPPESWAMY)(మడకశిర): అధ్యక్షా, నేడు ప్రశ్నోత్తరాల సమయంలో జరిగిన సంఘటన చాలా బాధనిపిస్తోంది. మీరు చాలా సీనియర్ శాసనసభ్యులు. గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. గతంలో అనేక సంఘటనలను మనం శాసనసభలో చూశాము. ఇంత దారుణంగా ప్రవర్తించడం పద్ధతి కాదు. మేమంతా ఎంతో గౌరవంగా భావించే ఆ చైర్ మీద, పవిత్రంగా ఆరాధించే ఆ వ్యక్తి మీద ఆల్‌మోస్ట్ దాడికి దిగినంత పనిచేశారు. ఒక సీనియర్ శాసనసభ్యుడిగా దీనిని నేను పూర్తిగా ఖండిస్తున్నాను. గత 40 సంవత్సరాల నుంచి మేము శాసనసభ వ్యవహారాలను గమనిస్తున్నాము. ఇంత దారుణమైన వ్యవహారం, సభ్యుల ప్రవర్తన నేను గతంలో ఎన్నడూ చూడలేదు. ఇదంతా చంద్రబాబు నాయుడు గారు ఆడిస్తున్న నాటకమని చాలా స్పష్టంగా అనిపిస్తోంది. చదువుకునే రోజుల నుంచి చంద్రబాబు నాయుడు యొక్క ప్రవర్తన ఇదే విధంగా ఉంది. చంద్రబాబు నాయుడు గారు, పెద్దలు రామచంద్రా రెడ్డి గారు, నేను సమకాలికులం. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చంద్రబాబు నాయుడు చదివితే, నేను తిరుపతి మెడికల్ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (నవ్వుతూ) డాక్టరు గారూ, మీరు ఇప్పుడు చెబుతున్న విషయాన్ని బట్టి మీ గురించి కూడా మేము ఆలోచించుకోవాల్సి వస్తుంది.

డా. మోపురుగుండు తిప్పేస్వామి (DR. MOPURUGUNDU THIPPESWAMY): అధ్యక్షా, నేను తిరుపతి మెడికల్ కళాశాలలో చదువుకున్నాను. మా మెడికల్ కళాశాల, ఆయన చదువుకున్న ఎస్వీ విశ్వవిద్యాలయం రెండూ పక్కపక్కనే ఉండేవి. కానీ, మధ్యలో ఒక గోడ అడ్డుగా ఉండేది. ప్రశాంతంగా ఉన్న ఎస్వీ విశ్వవిద్యాలయాన్ని కులాల రొంపిలోకి దింపి రెడ్డి, కమ్మ అని గొడవలు సృష్టించిన మహా వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఇప్పటికి కూడా ఆ రచ్చ జరుగుతూనే ఉంది. ఆయన ఎవరినీ ప్రశాంతంగా ఉండనివ్వడు. ఆయన ప్రశాంత వాతావరణాన్ని సహించడు. ఒక ఎస్సీ శాసనసభ్యుడిని పురికొల్పి మీ వద్దకు పంపి గొడవలు చేయిస్తున్నది చంద్రబాబు నాయుడు. దీనికి కర్త, కర్మ, క్రియ చంద్రబాబు నాయుడు గారే. గతంలో మంత్రిగా ఉన్న తమ్మినేని సీతారాం గారికి, నేడు స్పీకర్‌గా ఉన్న తమ్మినేని సీతారాం గారికి చాలా తేడా ఉంది. అధ్యక్షా, తమరు మునుపటి తమ్మినేని సీతారాం తరహాలో రౌద్రంగా మారి గౌరవ ప్రతిపక్ష సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

ఉ.11.20

శ్రీ కంబాల జోగులు (SRI KAMBALA JOGULU)(రాజాం): అధ్యక్షా, ఈ రోజు జరిగిన సంఘటన చాలా బాధాకరం. ఎందుకంటే శాసనసభ్యులను ప్రజలు ఎంతో గౌరవంతో ఓట్లు వేసి ఆశీర్వదించి ఈ సభకు పంపిస్తే సభలో ఇటువంటి సంఘటన జరిగినందుకు బాధపడుతున్నాను. మీరు ఎంతో ఓర్పు, సహనంతో ఉన్నప్పటికీ ప్రతిపక్ష సభ్యులు వ్యవహరిస్తున్న ప్రవర్తనలో భాగంగా మీ మీద పేపర్లు విసరడం, చేయి చేసుకోవడం కూడా మేము చూశాం. అది చూసి తట్టుకోలేకనే మా పార్టీసభ్యులు రావడం , వారికి, మీకు ఏమి జరుగుతుందో అని మీ స్థానం వద్దకు మేమంతా రావడం జరిగింది. సభ్యులు వీరాంజనేయ స్వామి గారి ప్రవర్తన చాలా బాధాకరం. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునికి అండగా *** ఉంచినట్లుగా ఎస్సీ శాసనసభ్యుడిని చంద్రబాబు నాయుడు వాడుకుంటున్నారు. ఎప్పుడు చూసినా సరే ఆయనే ముందుకు వెళ్లడం ఈ విధంగా ప్రవర్తించడం జరిగింది. నేను మూడవసారి ఎన్నికై ఈ సభకు వచ్చాను. 2004లో ప్రతిపక్ష శాసనసభ్యునిగా ఏ విధంగా ప్రవర్తించారో చూశాం. 2014లో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము పోడియం ముందుకు వస్తే ఎటువంటి చర్యలు తీసుకున్నారో చూశాం. ప్రివిలేజెస్ కమిటీ ముందుకు మమ్మల్ని పిలిపించారు. ఇటువంటి సంఘటనలు మున్ముందు జరగకూడదు. ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ రోజు రాష్ట్రంలో ఒక మంచి పరిపాలన జరుగుతోంది. జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వంలో ప్రజలంతా

*** Expunged as ordered by the Chair

సంతోషంగా ఉన్నారు, అరాచకాలు లేవు. శాంతి భద్రతలు సక్రమంగా ఉన్నాయి. అవినీతికి తావులేని పరిపాలన జరుగుతోంది. ఏ విధంగానైనా సరే జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వాన్ని కూల్చివేయాలన్న ఆలోచనతో వారు చేస్తున్న ఈ ప్రయత్నాలు చూస్తే చాలా బాధ అనిపిస్తోంది. ఈ సంఘటనకు పాల్పడిన గౌరవ ప్రతిపక్ష సభ్యులపై చర్యలు తీసుకోవాలి.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)ः అధ్యక్షా, జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం. ఈ సమావేశాలు ప్రారంభం అయినప్పటి నుండి ప్రతి రోజూ ప్రతిపక్ష సభ్యులు తమ వద్దకు రావడం, మొదటి గంటలో జరిగే ప్రశ్నోత్తరాలు జరగనీయకుండా చేస్తున్నారు. బడ్జెట్ సమావేశాలను అభాసుపాలు చేసే విధంగా వారి ప్రవర్తన ఉంది. అసలు వారికి శాసనసభ మీద గౌరవం ఉందా? ఎందుకు ఆ ప్రశ్న అడగాలంటే చంద్రబాబు నాయుడుగారు శాసనసభను బహిష్కరిస్తారు. వారి పార్టీకి చెందిన కొంత మంది సభ్యులు సభకు హాజరు కారు. ఉన్న సభ్యులు ప్రతి రోజూ గొడవ చేస్తున్నారు. అధికారపక్ష దళిత శాసనసభ్యునిపై ప్రతిపక్ష సభ్యులంతా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. వారు సభలో ప్రజా సమస్యల్ని ప్రస్తావిస్తే స్పందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వారికిచ్చిన సమయాన్ని ఉపయోగించుకోకపోగా గౌరవ సభాపతి స్థానం వద్దకు చేరుకుని దాడి చేయడాన్ని మేమంతా తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇప్పటికైనా వారి విధానాన్ని మార్చుకోవాలి. పోడియం మీదకు వచ్చి సభకు ఆటంకం కలుగజేయడం వంటి చర్యలపై సభలో చర్చించాల్సి ఉంది. గౌరవ ప్రతిపక్ష సభ్యులు చేసిన అప్రజాస్వామిక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

శ్రీ చిట్టిబాబు కొండేటి (SRI CHITTIBABU KONDETI)(పి.గన్నవరం)ः అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి దయవలన మొట్టమొదటిసారి ఈ సభలో అడుగుపెట్టిన మాకు ప్రతిపక్ష సభ్యులు ఆదర్శంగా నిలబడాల్సింది పోయి మా హక్కులకు భంగం కలిగిస్తూ వ్యవహరించిన తీరు బాధాకరం. ఈ రోజు వీరాంజనేయ స్వామిగారిని ముందుకు నెట్టి దౌర్జన్యానికి పాల్పడటం దురదృష్టకరం. గౌరవ సభ్యులు సుధాకర్‌బాబు గారిని దౌర్జన్యంగా నెట్టివేయడం ఎస్సీలకు జరిగిన అన్యాయంగా భావిస్తున్నాము. మాకు అన్యాయం జరగకుండా రక్షణ కల్పించాల్సిన బాధ్యత మీ మీద ఉంది. బయట కూడా దాడులు జరుగుతున్నాయి. కుల, మత రాజకీయాలను రెచ్చగొడుతున్నారు. దళిత ద్రోహి చంద్రబాబు నాయుడు అసెంబ్లీకి రాకుండా కొందరిని పురిగొల్పి అసెంబ్లీని నడవకుండా చేయడం దురదృష్టకరం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎస్సీలను కాపాడాలని మీకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి (SRI KAPU RAMACHANDRA REDDY) (GOVERNMENT WHIP): అధ్యక్షా, చిన్న పద్యము చెప్పి మొదలు పెడతాను..

తివిరి ఇసుమున తైలంబు దీయవచ్చు
దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చు
చేరి మూర్ఖుల మనసు రంజింపరాదు.

అధ్యక్షా, ఇసుకలో నుండి తైలము తీయవచ్చునేమో కానీ, ఎండమావుల్లో నీరును త్రాగవచ్చునేమో కానీ, కుందేలు కొమ్మును అయినా సాధించవచ్చునేమో కానీ ఈ *** మనసును సరిచేయడం ఎవరి వల్లనూ సాధ్యం కాదన్నది తెలుగుదేశం పార్టీకి అన్వయిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చంద్రబాబుకు అల్లరి లేకపోతే నిద్రపట్టదు. రాష్ట్ర విభజన సమయంలో తన పార్టీ శాసనసభ్యులను రెండుగా విభజించి తెలంగాణాకు మద్దతుగా కొంతమంది టీడీపీ సభ్యులను, సమైక్యాంధ్రప్రదేశ్‌కు మద్దతుగా కొంతమంది సభ్యులను ఉంచి అక్కడక్కడా గొడవ చేసి ఆనందం పొందిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. రాష్ట్ర విభజన సమయంలో కూడా అన్యాయం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఈరోజు రాజ్యాంగ పదవిలో ఉన్న మీ వద్దకు వచ్చి రాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారు.

గతంలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులను టీఆర్ఎస్ కొంత మందిని తీసుకుంటే అదే చంద్రబాబు నాయుడు ఒక పార్టీ గుర్తు మీద గెలిచిన వాళ్లను వేరే పార్టీలోకి తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధం కాదా తమ్ముళ్లు అన్నాడు. ఆ తరవాత 23మంది శాసనసభ్యులను *** కొన్నాడు. ఆయన ఆచారాలు చెప్పడానికే కానీ ఆచరించడానికి పనికి రావు. ఈ విధంగా చెబుతూ కూడా మీ దగ్గరకు వచ్చి రాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్న మిమ్మల్ని గౌరవించడం చేతగాని ఈ *** రాజ్యాంగం గురించి మాట్లాడుతుంటే చూసే వారంతా నవ్వుతున్నారు. చంద్రబాబు నాయుడుగారు గోదావరి పుష్కరాల్లో ప్రజలను చంపేశారు. ఇటీవల గుంటూరులో జరిగిన తొక్కిసలాటలో ప్రజలు చనిపోయారు. ఏదో కానుకలు అని పిలిపించి అక్కడ కూడా ప్రజలను పొట్టన పెట్టుకున్నారు. ఆనాడు విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా ఉద్యమం చేస్తున్న వారిని బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారు. ఎంతమందిని పొట్టన పెట్టుకుంటే ఆ *** తృప్తి కలుగుతుందో ఎవరికీ తెలియదు. *** లాగా ప్రజలను పొట్టన పెట్టుకుంటాడు. జీఓ నం.1ను గురించి మాట్లాడుతున్నారంటే వాళ్లకు ***ఉండాలి కదా అధ్యక్షా. ***, *** లేని పనులు చేసేది వాళ్లే, అల్లరి చేసేదీ వాళ్లే.

**** Expunged as ordered by the Chair

గౌరవనీయులు, పూజ్యులు అయిన స్పీకరుగారు బలహీన వర్గాలకు చెందిన వారు అయి ఉండవచ్చు గాక, బలహీనులు మాత్రం కాదు అని మనం చెప్పాలి. మీరు మంచి వారే కానీ బలహీనులు కాదు అన్న సందేశం భవిష్యత్‌లో వారికి చేరాలి. వారిపై తప్పకుండా కఠిన చర్యలుండాలని కోరుతున్నాను. మరొక్కసారి మీరు బలహీనులు కారు అని నిరూపిస్తూ సభా సంప్రదాయాలను కాపాడాలని కోరుతున్నాను. మీ సహనం, శాంతికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఉ.11.30

శ్రీమతి కె.వి.ఉష శ్రీచరణ్ (SMT.K.V.USHA SRICHARAN) (MINISTER FOR WOMEN, CHILDREN, DIFFERENTLY ABLED AND SENIOR CITIZENS WELFARE): థాంక్యూ అధ్యక్షా. పోడియం దగ్గర టీడీపీ సభ్యులు ఏదైతే అల్లరి చేశారో, మొత్తం ఈ వారమంతా చూస్తున్నాము. ఎప్పుడూ క్వశ్చన్ అవర్ జరగకుండా అడ్డుపడటం, ప్రతి ఒక్క చర్చలో అడ్డుపడటం, గౌరవ గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో కూడా అడ్డు పడ్డారు. బడ్జెట్ ప్రసంగించే ముందే వాళ్లు వాకౌట్ చేయడం, ఇవన్నీ చూస్తుంటే ఈ ప్రభుత్వం చాలా ఎఫిషియంట్‌గా పనిచేస్తుందని వాళ్లకు నూరు శాతం తెలిసిపోయింది కాబట్టే వాళ్లు వాకౌట్ చేస్తున్నారు.

అదే విధంగా మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఏదో జరిగిపోయిందనే సంభ్రమంలో ఇటువంటి దాడికి వాళ్లు పాల్పడుతున్నారు. వాళ్లందరికీ ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. 11సీట్లకు గాను వాళ్లు కేవలం మూడు సీట్లు గెలిచారు. Voting pattern ఒకసారి వాళ్లు చూసుకోవాలి. బయట ఏదో జరిగిపోయిందని ఈ రోజు ఇక్కడికి వచ్చి, ఒకే ప్లాట్‌ఫాం పైన బీసీ కులానికి చెందిన వ్యక్తిగా మీరు సభాపతిగా ఉన్నారు. నా దళిత సోదరుడిని అవమానపరిచే విధంగా వారు చేస్తున్నారు. బహుశా ఇండియన్ డెమోక్రసీలో అసెంబ్లీ సాక్షిగా ఎక్కడా ఒక బీసీ అయిన సభాపతిని అగౌరవపరచడం, అదే విధంగా నా దళిత సోదరుడు సుధాకర్‌బాబుపైన దాడి చేయడం, ఒకే ప్లాట్‌ఫాం పైన ఎక్కడా ఇలా చేయలేదు. అంటే వాళ్లు ప్రీ ప్లాన్డ్‌గా, చంద్రబాబునాయుడుగారు బయట ఉండి వాళ్ల సభ్యులచేత సభలో ఈ విధంగా చేయించడం చాలా అన్యాయం. ఎందుకంటే, మొదటినుంచీ ఆయనకు బీసీలంటే పడదు, ఎస్సీలంటే పడదు, ఎవరైనా ఎస్సీల కడుపులో పుట్టాలనుకుంటారా అని అంటారు. అదే విధంగా బీసీలు ఎవరైనా జడ్జిలుగా ఉంటే ఆయనకు ఎక్కడా సపోర్ట్ ఉండదు, బీసీల తోక కత్తిరిస్తానన్నారు. బీసీ వ్యక్తిగా మీరు సభాపతి స్థానంలో ఉన్నారు కాబట్టి ఇటువంటి అవకాశాలు మన ముఖ్యమంత్రివర్యులు ఇచ్చారనే ఈర్ష్యతో వాళ్లు ఈ పని చేస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఏదో జరిగిపోయిందన్న భావనలో వాళ్లు ఉన్నారు. 2007లో కూడా మనం చూస్తే, ఆరోజు కూడా టీడీపీ వాళ్లు రెండు ఎమ్మెల్సీ ఎన్నికలు

గెలిచినా కూడా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది మాత్రం డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారే. రెండు, మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు గెలిస్తే ఏదో జరిగిపోతుందన్న భ్రమలో వాళ్లు ఉన్నారు. పీడీఎఫ్ ఇలాంటి ఎన్నికల్లో గెలుస్తుంది, కానీ ఎప్పుడైనా వాళ్లు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారా అనేది వాళ్లు కొద్దిగా ఆలోచించాలి.

అదేవిధంగా పశ్చిమ రాయలసీమ ఎన్నికల్లో కూడా మనం చూస్తే మొదటి ప్రాధాన్యత ఓట్లు మనకే ఎక్కువగా వచ్చాయి. వాళ్లు ఏదో బేస్ చేసుకుని ఇలా అసెంబ్లీలో అటాక్ చేయడం చాలా తప్పు. దీనిని ఖండిస్తున్నాం. వాళ్లు జీఓ.నం.1 గురించి మాట్లాడుతున్నారు. పబ్లిక్ ప్లేసెస్‌లో పబ్లిక్‌కు harmful గా ఉంది, ఆ రోజు 11మంది చనిపోయారని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ఒక్క వాళ్ల సభలకే కాదు, అందరికీ వర్తిస్తుందని వాళ్లకు తెలిసినా కూడా, మిమ్మల్ని ఇబ్బందిపెట్టే కార్యక్రమం వాళ్లు చేశారు. దయచేసి రాబోయే రోజుల్లో you should be very strict. వాళ్లు ఇంత ఇబ్బందిపెడుతున్నా కూడా, ఎంతో ఓపిగ్గా మీరు ఉన్నారు. మీరు ఇంత ఓపిగ్గా ఉన్నారు కాబట్టే వాళ్లు అట్లా చేస్తున్నారు. రాబోయే రోజుల్లో పోడియం దగ్గరకు వాళ్లని రానీయకుండా మీరు stringent action తీసుకోవాలి.. ఎందుకంటే బీసీ, ఎస్సీల ఇంట్రస్ట్ ప్రొటెక్షన్ ఎప్పుడు కూడా ప్రభుత్వానికి, మనకు ఉంది కాబట్టి ఒక బీసీ మంత్రిగా I really pray that you have to take stringent action over this whole scenario as to what has happened today Sir. Thank you.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః ఇప్పుడు జీఓ నం.1 గురించి చర్చకు పట్టుబడుతూ వాళ్లు వాయిదా తీర్మానం ఇచ్చారు. సాధారణంగా వాయిదా తీర్మానం క్వశ్చన్ అవర్ తరవాత తీసుకోవాలని ఉంది. ఈ ప్రభుత్వంలో చేసిన నిర్ణయం కాదు అది. గత ప్రభుత్వంలోనే తేదిః05.03.2016న అప్పటి శాసనసభలో అప్పటి సభాపతిగారు ఇచ్చిన రూలింగ్. It was also decided that Adjournment Motions will be taken up after Question Hour and Zero Hour. అప్పుడు సభా నాయకుడు చంద్రబాబునాయుడుగారు. అప్పటి సభాపతి ఇచ్చిన రూలింగ్ ఇది. వాళ్లు ఇచ్చిన రూలింగ్ వాళ్లకే గుర్తు లేకపోతే ఇంతకంటే దురదృష్టకరం ఏముంటుంది? It is on the Floor of the House. అది ప్రొసీడింగ్స్‌లో ఉంది. వాటి గురించి కూడా తెలుసుకోకుండా ఫేక్‌గా, విషయం తెలుసుకోకుండా గౌరవ సభ్యులు ఈ విధంగా సభను తప్పుదోవ పట్టించి అగౌరవ పరచడం చాలా దురదృష్టకర పరిణామం. పర్టిక్యులర్‌గా ఈ సెషన్‌లో చూస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగం దగ్గరనుండి గౌరవ ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తన, తీరు, వారి సంభాషణ, వారి మాటలు, Un parliamentary comments చూస్తున్నాను. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రేమించేవాళ్లు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే ఈ వ్యవస్థకు బలం అని

భావించేవారు ఆ విధంగా శాసనసభలో బిహేవ్ చేయరు. It is a Joint Session of both Upper and Lower Houses of the Legislature.

సభా నాయకుడి ఆధ్వర్యంలో ఉభయ సభలను గవర్నరుగారు అడ్రస్ చేయడానికి వస్తే వారు ఏవిధంగా ఆరోజు బిహేవ్ చేశారో మనం చూశాం. కనీసం, గవర్నరుగారిని, వారి ప్రసంగాన్ని గౌరవించలేని కుసంస్కారం, సంస్కారహీనం, ఇంతకంటే ఏమి ఉంటుంది? ఆయన ఎవరికోసం వచ్చారు, మన రాష్ట్రం కోసమే కదా! 5కోట్ల ప్రజానీకం తీర్పు చెప్పిన శాసనసభ నుండి ఈ ప్రభుత్వం ఏమి చేసింది, ఏమి చేయబోతుందన్నది ప్రతిఫలించే విధంగా సభను గవర్నరు గారు సమన్ చేయడం సంప్రదాయం. ఆ గౌరవం కూడా ఇవ్వలేని ప్రతిపక్షం సభలో ఉండడం దురదృష్టకరమైన పరిణామం. ఈ సభలో నేను సభాపతిగా ఉండడం నాకూ ఒక విధంగా బాధగానే ఉంది. అయినా గానీ, ఈ సభ నాకు అప్పజెప్పిన గౌరవపూర్వకమైన బాధ్యతను, సభా నాయకుడు నాకు అప్పగించిన విధులను త్రికరణశుద్ధిగా discharge చేయాలనే ఆలోచనతోనే సభను నిర్వహిస్తున్నాను. నాకేమీ ఇందులో సభ్యులపట్ల vested interest, పార్టీల పట్ల మరో విధమైన స్టాండ్ గానీ లేవు. సభలో సభాపతిగానే వ్యవహరిస్తాను. అన్నింటికంటే ముఖ్యంగా, ఈ నిండు సభలో "ఎస్సీ ఎమ్మెల్యేలు" అనే పదంతో చర్చ రావడం ఏమిటి? మనం దీనిని ఎక్కడికి తీసుకువెళుతున్నాం? ఎంత దురదృష్టకరం. All the times, I am witnessing the behaviour of the particular individual, Dr. Dola Sree Bala Veeranjaneya Swamy. ఈ రాష్ట్రానికి హెడ్ ఆఫ్ ద కాన్స్టిట్యూషన్ గవర్నరుగారు. గవర్నరుగారు ప్రసంగిస్తున్నప్పుడు, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు, మంత్రులు మాట్లాడుతున్నప్పుడు వారి stereo type comments చేస్తున్నారు. ఏవైనా వారి అభిప్రాయాలుంటే గవర్నరుగారి ప్రసంగం అయిన తరవాత, వారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో అవకాశాలు ఉంటాయి. తర్వాత ఇంకా కావాలంటే వారి అభిప్రాయాల్ని, ప్రెస్ ద్వారా చెప్పుకునే అవకాశం వారికి ఉంది. సభలో కూడా మాట్లాడే అవకాశం వారికి ఉంది. అవన్నీ విడిచిపెట్టి ఆ రోజు వాళ్లు ప్రవర్తించిన తీరు అది వారికి గౌరవమో, అగౌరవమో ఈ రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకుంటారు. గవర్నరుగారు మన రాష్ట్రానికి కొత్తగా వచ్చారు. పైగా సుప్రీంకోర్టు జడ్జిగా చేసి ఇక్కడికి వచ్చిన ఆయనను, మనలో మనకు ఎన్ని ఉన్నా ఆయన్ని గౌరవించి పంపించాలి కదా! ఆయన రావటాన్ని కూడా ఆక్షేపణ చేసి దానిమీద పెద్ద రచ్చ చేసి, ఉభయ తెలుగు రాష్ట్రాలే కాకుండా నేషనల్ ప్రెస్ అటెన్షన్ draw చేసే విధంగా ఆయన వ్యక్తిత్వాన్ని, రాజ్యాంగ నిబద్ధతను ఇవాళ తుంగలోకి తొక్కారు. గవర్నర్ గారు రావడం గురించి నేను ఆరోజే చదివాను.

ఉ.11.40

This is the proceedings given by the Governor's office to Legislature Secretariat . అది మాకు ఇవ్వాలి అని అన్నారు. వీళ్లా సీనియర్ సభ్యులు? I am sorry. నేను స్పీకర్‌గా పాయింట్ ఔట్ చేస్తున్నాను. మద్రాసు, కర్నూలు, హైదరాబాదు ఉమ్మడి రాష్ట్రాలలో, అలాగే ఇక్కడ కూడా అనేక శాసనసభ సమావేశాలు జరిగాయి. గవర్నర్ రావడం శాసనసభలో టేబుల్ అజెండాగా పెడతారా? వాళ్లు ఎవరిని ప్రశ్నిస్తున్నారు? బీఏసీలో టేబుల్ అజెండాగా పెట్టాలని అంటారు. బీఏసీలో పెట్టడం ఏమిటండి? అది పెట్టరు. అది కచ్చితంగా గవర్నర్ ఆఫీస్ అండ్ లెజిస్లేచర్ సెక్రటేరియట్ మధ్య ఉండాల్సిన ప్రొసీడింగ్స్. కనీసం ఆ మాత్రం కూడా గౌరవ సభ్యులు స్టడీ చెయ్యకుండా, తెలుసుకోకుండా ఏం మాట్లాడుతున్నారు? వాళ్లను ఏమనుకోవాలి? ముఖ్యమంత్రి గారు నా ఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు, నా మైనారిటీలు అని ధైర్యంగా ఈరోజు భారతదేశంలో చెప్పగలిగే ఒక గొప్ప నాయకుడు, మానవతావాది. అలాంటి ముఖ్యమంత్రి గారు నాయకత్వం వహిస్తున్న ఈ సభలో ఎప్పుడైనా ఎక్కడైనా ఆ వివక్ష మనం చూశామా? ఈ రోజు ఏంటి ఈ విడ్డూరం? సామాజికవర్గాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం తప్ప ఏమిటిది? All the times, the one and only member simply stands up and he is commenting, whatever he likes. దానిని సభ చూస్తూ ఊరుకోవాలా? నేను చాలాసార్లు చెప్పాను. అయ్యా నీ వలన మిగిలిన సభ్యుల హక్కులు, విశేషాధికారాలు దెబ్బతింటున్నాయి. క్వశ్చన్ అవర్ సభ్యుల హక్కు. ఆ హక్కును ప్రొటెక్ట్ చెయ్యాల్సిన బాధ్యత శాసనసభాపతిగా నాపై ఉంది. మీరు ఆర్డర్‌లో రండి అని చెప్పాను. ఈరోజు ఎంత డిజార్డర్? వారు వచ్చి వాయిదా తీర్మానం ఇచ్చి, మీరు ఇప్పుడే చదవాలి సార్ అని అచ్చెన్నాయుడు గారు అన్నారు. He is a senior legislator. సీనియారిటీ అంటే ఇదా? అందుకే పరవస్తు చిన్నయ్య సూరి గారు ఒక మాట చెప్పారు. "ఎవరు బుద్ధిమంతుడో వాడు వృద్ధుడు కానీ, ఏళ్లు మీరిన వాడు వృద్ధుడు కాదు" అని. ఏమిటిది? వాళ్లు ఇలా ప్రవర్తిస్తున్నారు? అదే చిన్నయ్య సూరిగారు ఇంకొక మాట చెప్పారు. పోగాలము దాపురించినపుడు ***కనరు. అది వాళ్ల విజ్ఞతకు విడిచిపెడదాం.

కానీ ఈరోజు ఇక్కడ జరిగింది ఏమిటి? ప్రతిరోజు మీరు చూస్తున్నారు. సింపుల్‌గా వాళ్లు నా పోడియం దగ్గరకు రావడం, కొంతసేపు అక్కడ ఉంటారు. కొంతసేపు ఇక్కడకు వస్తారు. నా చైర్ వెనక్కు వస్తారు. కుడివైపుకు వస్తారు. అసలు కుడివైపుకు రాకూడదు. ప్యానల్ స్పీకర్‌ను పిలిచినప్పుడే ఒక్క ప్యానల్ స్పీకర్‌కు మాత్రమే ఇలా కుడివైపుకు వచ్చే హక్కు ఉంటుంది. స్పీకర్ వచ్చేటప్పుడు

*** Expunged as ordered by the Chair

కుడివైపునుంచి వచ్చి, దిగేటప్పుడు ఎడమవైపు నుంచి దిగివెళ్లాలి. ఈ పోడియంకు, సభా స్థానానికి కొన్ని పద్ధతులు ఉన్నాయి. కొన్ని రెగ్యులేషన్స్, కస్టమ్స్, కన్‌వెన్షన్స్ ఉన్నాయి. వాళ్లు ఇష్టం వచ్చినట్టుగా వచ్చి all the times Veeranjaneyulu is stretching my Chair. చైర్‌ను స్ట్రెస్ చేస్తారు. ముఖం మీద వేలు పెడతారు. ప్లకార్డులు ఇక్కడ లింక్ చేస్తారు. ఈరోజు వచ్చి నా ముఖం మీదా విపరీతంగా ప్లకార్డులు పెడితే నాకు సభ కనిపించడం లేదు. రెండవది అచ్చెన్నాయుడు గారికి భగవంతుడు ఎత్తును ఒక ఎడ్వాన్‌టేజ్‌గా ఇచ్చారు. అక్కడ నుంచి నాకు కనిపించకుండా అడ్డు పెడతారు. మిగిలిన సభ్యులు వెనుక నుంచి రామకృష్ణబాబు స్టీరియో ఫోనిక్. ఈ విధంగా చుట్టూ చేరి గోల చేస్తుంటే మౌనంగానే భరించాం, సహించాం. భరించాలి, సహించాలి తప్పదు. ఈ స్థానానికి ఉన్న గ్రావిటీ అది.

ఆయన నా ముఖం మీద ప్లకార్డు పెడితే ముఖం మీద పెడతావేమిటి తియ్యి అని పక్కకు ఇట్లా అంటేనే స్పీకర్ manhandling చేశారు అని గౌరవసభ్యులు అన్నారు. ఇది ఎక్కడ అన్యాయం? నేను manhandling చేసేవాడినే అయితే వారం రోజులు ఎందుకు వెయిట్ చేస్తాను? వారం రోజుల నుంచి మీరు ఇదే విడ్డూరం చేస్తున్నారు కదా ! ఇవి ఏం పనులు? ఇలా చెయ్యమని వారికి ఎవరు చెప్పి పంపించారు? యథా రాజా తథా ప్రజా అని ఊరికే రాలేదు సామెత. రాజు ఎలా ఉంటే ప్రజలు అలా ఉంటారు. నాయకుడు ఎలా ఉంటే కింద వారు కూడా అలాగే ఉంటారు. మనం ఎందుకు సంయమనంగా ఉంటున్నాము? ఎందుకు ఇన్ని రోజులు భరించారు? ప్రజలు ప్రొసీడింగ్స్‌ను గమనిస్తున్నారు. మనకు బాధ్యత కలిగిన బిజినెస్ ఉంది. ప్రజల కోసం అనేక బిల్లులు, చట్టాలు, డిమాండ్స్, బడ్జెటరీ ప్రొవిజెన్స్ ఇవన్నీ ఏయే సెక్షన్స్‌కు ఏమేమి ఇచ్చామని తెలియాలి. కాబట్టి వారు ఎంత కవ్వించినా మీరు కవ్వించబడవద్దు. అయినా ట్రెజరీ బెంచెస్ మెంబర్స్ కూడా మనుషులే కదా! శాసనసభ్యులే కదా! వాళ్లకు హక్కులు ఉన్నాయి కదా. వాళ్ల హక్కులు హరించబడుతుంటే చూస్తూ how long they will be waiting like this? ఇన్ని రోజులు భరించాం. ముఖం మీద ప్లకార్డులు పెట్టి గొడవ చేస్తున్నప్పుడు ఎలీజా గారు వచ్చి సార్ మీరు మా హక్కులను రక్షించాలి. ప్రతిసారి ఈవిధంగా జరుగుతోంది అని చెప్పి అనగా, నేను వారు చెప్పేది వింటున్నాను. అంతే వెంటనే ఎలీజా గారిని ప్లకార్డులు పెట్టి బ్లాక్ చేస్తూ ఆయన చెప్పినది నన్ను వినివ్వకుండా చేస్తే అప్పుడు నేను చేయిని కాస్త పక్కకు తొలగించాను. ఆయన చేతిలో ఉన్న ప్లకార్డు కాస్త పడిపోయింది. స్పీకర్ గారు కొట్టేశారు అని అన్నారు. స్పీకరంటే ఏమిటో ప్రపంచానికి అంతా తెలుసు. స్పీకర్ గారు అంత సులువుగా కొట్టరు. చైర్ మీద ఉండి ఆ మాట అనకూడదు. ఇది మంచి సంస్కారం కాదు. సమయపాలన సభ్యులందరి హక్కు. ఇక్కడ నుంచి నేను ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు కూడా గమనించాలి. మీ అభిప్రాయాలు కూడా తెలియజెయ్యాలి. ఈ సభ దేని కోసం? నిమిషానికి ఎంతో డబ్బు వెచ్చిస్తున్నాం. అంత విలువైన

కాలాన్ని, ధనాన్ని వృథా చేసే పరిస్థితి ఈనాడు వారి వల్ల జరుగుతున్నాయి. Upto the Session అని సస్పెండ్ చెయ్యవచ్చు, కానీ వాళ్లు కూడా సభకు రావాలి. చర్చల్లో పాల్గొనాలి. హెల్తీ డిస్కషన్స్ జరగాలి. ఎక్కడైనా తప్పుంటే వాళ్లు కూడా ఎత్తి చూపాలి. ప్రభుత్వం దానిని స్వీకరించి సరిదిద్దుకునే ప్రయత్నం చెయ్యాలనే ప్రయత్నమే ఇది. మీరు ఒకరోజే సస్పెండ్ చేశారు ఎందుకు throughout the Session అని సస్పెండ్ చెయ్యకపోయారా అని సభ్యులు అన్నారు. అది సమస్య కాదు. దానివల్ల సమస్య పరిష్కారం కానేకాదు. మన రోజమ్మను ఒక సంవత్సరం సస్పెండ్ చేశారు. సమస్య పరిష్కారం అయిపోయిందా?

ఉ.11.50

ప్రజలు ఇవన్నీ గమనించి జగన్మోహన్ రెడ్డి గారికి జడ్జిమెంటు ఇచ్చారు. కాబట్టి మనందరి కంటే శక్తివంతులు మనల్ని గమనిస్తున్న ప్రజలు. మనం వేసే అడుగు శబ్దాలను, పీల్చే ఉచ్ఛ్వాస, నిశ్వాసాలను, గుండె చప్పుడును కూడా వింటారు. వినరని అనుకుంటే పొరపాటు. ఇప్పటికిప్పుడే ఈరోజు జరిగిన సంఘటన మీద వాళ్లు తీర్పు చెప్పలేకపోవచ్చు. When time comes, they will prove their strength. కచ్చితంగా ఆ సమయంలో వాళ్ల నిర్ణయాలు వాళ్లు తీసుకుంటారు. వీళ్లు శాసనసభకి పనికి వచ్చే వాళ్లా, పనికిరాని వాళ్లా అని చూస్తారు. తప్పేమీ లేదు. మనం సంయమనంతో, సహనంతో ఉన్నామంటే అది అసమర్థతకో, చేతగానితనానికో నిదర్శనం కాదు. మన బాధ్యతలను మనం నిర్వర్తిస్తున్నాం. నిర్వర్తించాలి కూడా. ఇంకా చేయమనండి నో ప్రాబ్లమ్. ఇన్ని విషయాలు నేను భరిస్తున్నాను. నా తోటి శాసనసభ్యులే వాళ్లు కూడా. కాకపోతే సభాపతిగా ఈ సభ నన్ను గౌరవించి ఈ స్థానంలో కూర్చోబెట్టింది. వాళ్లు ప్రతులు చింపి నామీద వేస్తుంటే వాళ్లు పూలు నా నెత్తిమీద జల్లుతున్నారనే భావించాను తప్ప చిత్తు కాగితాలు నామీద వేస్తున్నారని నేను అనుకోలేదు. (అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు) వారు మారాలని ఈ సభ ద్వారా వారికి, వారి నాయకుడికి అప్పీల్ చేస్తున్నాను. లేదూ మా అప్పీల్ బాగలేదని అనుకుంటే వాళ్లని మార్చమని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. వాళ్లని మార్చి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రభుత్వం చేస్తున్న అనేక బిల్లులు, డిమాండ్స్, బడ్జెటరీ ప్రొవిజన్స్ మీద వాళ్లు మాట్లాడాలి. వాళ్లు మాట్లాడి చెబితే కాదనడం లేదు. నేను మైకు ఇచ్చిన వెంటనే డీవియేట్ అవుతారు. కన్‌స్ట్రక్టివ్, హెల్తీ సజెషన్స్ ఎప్పుడైనా, ఎక్కడైనా చేయవచ్చు. తప్పేమీ లేదు. పైగా ఇది గౌరవ సభ. అధికార పక్ష సభ్యులకు ఎంత హక్కు ఉందో ప్రతిపక్ష సభ్యులకి కూడా అంతే హక్కు ఉంది. ఒక పాజిటివ్ లైన్‌లో సభ్యులు అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం ఉంది. అలా కాకుండా వాళ్లు పోడియం వద్దకు రావడం, టక్, టక్ అని శబ్దాలు చేయడం, సీటు వెనక్కు వచ్చి గుద్దడం, పోడియం మీదకు వచ్చి ప్రతులు చింపడం, పైగా స్పీకర్ కోసం పెట్టిన స్టడీ బుక్స్‌ని, ప్రతులను చింపి

వేయడం లాంటి పనులు చేస్తున్నారు. అసలు స్పీకర్ పోడియం ముట్టుకోవడానికే ఆలోచించాలి. గతంలో కూడా రూలింగ్ ఇచ్చాం. ఇప్పుడే సభ్యులందరూ రెడ్‌లైన్ పెట్టారని చెప్పారు. పాటించే వాళ్లకే రూల్స్. మీరు చెప్పండి. మీకు ఏమి కావాలో అవి పెడదాం. (అధికార పక్ష సభ్యులనుద్దేశించి)

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): అసలు వెల్‌లోకి రాకూడదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వెల్‌లోకి రాకూడదు నిజమే.

(పోడియం మెట్లు ఎక్కకుండా గట్టి చర్యలు తీసుకోండి అని డా.ఆదిమూలపు సురేశ్ అన్నారు)

నేను దీనిమీద ఒక రూలింగ్ కూడా ఇస్తున్నాను. గతంలో ఈ సభలో మనం ఒక రూలింగ్ ఇచ్చాం. తేది.15.03.2022న మ.12.00 గం.లకు ఆరోజు in the event of grave disorder occasioned by a Member coming into the well of the House or abusing the Rules of the House persistently and wilfully obstructing its business by shouting slogans or otherwise, such Member shall, on being named by the Speaker, stand automatically suspended from the service of the House for three consecutive sittings or the remainder of the session, whichever is less. Provided that the House may, at any time, on a motion being made, resolve that such suspension be terminated. అంటే సభ అనుకుంటే ఇది చేశాం. సభకు సర్వోన్నత అధికారాలున్నాయి. ఈ సభ అనుకోవడమంటే మీరు ఆమోదిస్తేనే వాళ్లను మరలా తిరిగి వెనక్కు పిలిపించడమా, ఫర్దర్‌గా కంటిన్యూ చేయడమా అనేది it is up to you. మీరు ఇచ్చిన ఈ స్థానానికి విశేష అధికారాలున్నాయి. లేక కాదు. కానీ with the consent of the House. ఇవన్నీ చాలా సున్నితమైన గొప్ప పార్లమెంటరీ సంప్రదాయాలు. This is the beauty of the Indian parliamentary democracy. ఇవన్నీ పార్లమెంటులో ఫాలో అవుతున్న కన్‌వెన్షన్స్ కాబట్టి స్ట్రిక్ట్‌గా అమలు చేద్దాం. మనం కూడా గతంలో రూలింగ్ ఇచ్చాం. Lok Sabha has incorporated Rule 374(a) in the year 2001. It provides that “in the event of grave disorder occasioned by a member coming into the well of the House or abusing the Rules of the House persistently and wilfully obstructing its business by shouting slogans or otherwise, such member shall, on being named by the Speaker, stand automatically suspended from the service of the House for five consecutive sittings or the remainder of the session, whichever is less.

Provided that the House may, at any time, on a motion being made, resolve that such suspension be terminated. On the Speaker announcing the suspension under this rule, the member shall forthwith withdraw from the precincts of the

House." వెంటనే వెళ్లాలి అని లోక్‌సభలో ఉంది. ఇక్కడ కూడా మనం అదే రూలింగ్ ఇచ్చాం. కాబట్టి నేను గౌతమ బుద్ధుడిని కాను.

(అధికార పార్టీ సభ్యులు శ్రీ అలజంగి జోగారావు మీరు మిస్టర్ ఆంధ్ర సార్ అన్నారు.)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వినండి. నేను మిస్టర్ ఆంధ్ర కావచ్చు. మిస్టర్ భరత్‌కుమార్‌నైనా కావచ్చు. కానీ మనిషికి ఎక్కడో ఒకచోట reforming angle రావాలి. కాకపోతే శ్రీరామచంద్రుడిని మంచివాడని అంటామా, చెడ్డవాడని అంటామా? మంచివాడనే కదా! రావణాసురుడిని ఆయనే కదా సంహరించాడు! మనం తొందరపడకూడదు. శ్రీరామచంద్రుడిగా మన నాయకుడు అక్కడ ఉన్నాడు. He knows how to kill the Ravana. కాబట్టి మనం దానిని జాగ్రత్తగా చూడాలి.

శ్రీ అలజంగి జోగారావు (SRI ALAJANGI JOGARAO): మీరే సీతారాములు కదా సార్!

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మంచిది. మా తల్లిదండ్రులు నాకు గొప్ప పేరు పెట్టారు. అందుకు వారు ఈ లోకంలో లేకపోయినా వారికి ఎప్పుడూ నేను కృతజ్ఞతగా ఉంటాను. రుణపడి ఉంటాను. ఇప్పుడు నేను రూలింగ్ ఇవ్వబోతున్నాను. ఈ రోజు టీడీపీ సభ్యులు ప్రవర్తించిన తీరు అత్యంత హేయం. సభను అగౌరవపరిచారు. సభకు గౌరవం లేదు. సభాపతి స్థానానికి గౌరవం లేదు. Who is the Speaker? By name is.... ఇక్కడ కరెక్టు కాదు. Speaker place is important. The post is important. తమ్మినేని సీతారామా, లేక మరొకరా అనేది కాదు. నాకంటే ముందు గొప్పవాళ్లు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు, డి.వి.సుబ్బారెడ్డి గారు, కె.వి.వేమారెడ్డి గారు, పిడతల రంగారెడ్డి గారు, రేబాల దశరథరామి రెడ్డి గారు, దివి కొండయ్య చౌదరి గారు, కోన ప్రభాకరరావు గారు, జి.నారాయణరావు గారు, పి.రామచంద్రారెడ్డి గారు, దుద్దిళ్ల శ్రీపాదరావు గారు ఎందరో గొప్పవాళ్లు ఈ స్థానంలో ఉండి శాసనసభ గౌరవాన్ని, కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేశారు.

మ.12.00

ఈనాడు ఆదర్శనీయులుగా వాళ్లను మనం recollect చేసుకుంటున్నాం కాబట్టి ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. వ్యక్తి ఎవరనేది కాదు. గౌరవ స్పీకర్ స్థానాన్ని మనం గౌరవించాలని నా అభిప్రాయంగా తెలియజేస్తూ, నిరసన వ్యక్తం చేయడం వరకు నాకభ్యంతరం లేదు. ప్రతిపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేసుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ సభాపతి స్థానానికి వచ్చి సభ గౌరవాన్ని, హోదాను తగ్గించే విధంగా టీడీపీ సభ్యుల ప్రవర్తన గర్హనీయం, ఆక్షేపణీయం. ఇలాంటి

సంఘటనలు పునరావృతం కాకుండా మనం చూసుకోవలసిన అవసరం ఉంది. అందుకే ఈ క్రింది విధంగా నేను రూలింగ్ ఇస్తున్నాను.

"సభ్యులు ఎటువంటి పరిస్థితుల్లో అయినా పోడియం దగ్గరకు వచ్చి సభాపతి స్థానాన్ని అగౌరవపరిచే విధంగా ప్రవర్తిస్తే automatic suspension ruleను invoke చేస్తున్నానని తెలియజేస్తున్నాను".

(సభ్యులు బల్లలు చరిచారు)

This is the Ruling. August Houseకు with folded hands నేను రూలింగ్‌ను ఇస్తున్నాను. ఎట్టి పరిస్థితుల్లో కూడా నేను క్రమం తప్పను. యాక్షన్ తీసుకునేటప్పుడు సభ మొత్తం దాన్ని unanimous గా గౌరవించి ఆమోదించాలని మీ అందరికీ తెలియజేసుకుంటూ ఈ రూలింగ్ ఇస్తున్నాను.

డా.ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT)ः స్పీకర్ సార్, ఒక అభ్యర్థన ఉంది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः చెప్పండి.

డా.ఆదిమూలపు సురేశ్ (DR.AUDIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT)ः అధ్యక్షా, ఈరోజు జరిగిన ఉదంతం ఏదైతే ఉందో దాన్నంతా కచ్చితంగా ప్రివిలేజెస్ కమిటీకి రెఫర్ చేయాలి. ఆ సభ్యుల మీద కచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకోవాలి. అయితే మీరు రూలింగ్ ఇచ్చారు. చాలా సంతోషం. కానీ వాళ్లు సభలో చేసినటువంటి దుర్మార్గాన్ని అలా వదిలేస్తే కష్టం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः సిగ్నేచర్స్ పెట్టి నాకు పంపించండి, ప్రివిలేజెస్ కమిటీకి కూడా నేను రెఫర్ చేస్తాను.

డా.ఆదిమూలపు సురేశ్ (DR.AUDIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT)ः తప్పకుండా మీకు పంపిస్తాం, సార్.

MR.SPEAKER: Right, thank you. Remaining questions are deemed to have been answered.

FAMILY DOCTORS SYSTEM

L.A.Q No.1825(52)

Sarvasri/Smt/Dr.Gopireddy Srinivasa Reddy, Kaile Anil Kumar, Kottagulli Bhagya Lakshmi, Mopurugundu Thippeswamy, MLA's.

Will the Minister for Health, Medical and Family Welfare be pleased to state:

a. The details of number of YSR Village Health Centres established so far to serve the rural people in the State;
b. The details of number of Health Care Professionals recruited for this programme;
c. Whether the Family Doctors Concept introduced by the Government is going to be useful for the public; and
d. The details thereof?

HON'BLE MINISTER FOR HELATH, MEDICAL AND FAMILY WELFARE (SMT. VIDADALA RAJINI):

a. Total 10032 No.of Dr YSR Village Health Clinics are established.
b. Total 10032 CHOs (MLHPS) & 10032 ANMs are positioned in 10032 Dr.YSR Village Health Clinics.
c. Yes Sir.
d. 1. Through Family Doctor Concept, General OP, Antenatal care, postnatal care, anaemia, Hepertension and Diabetes services are being provided at Villages.

   2. From the date of soft launch of Family Doctor concept on 21.10.2022, around 52,26,019 people have availed the services. (as on 06.03.2023)

   3. Rural people need not go to Primary Health Centre for Medical Oficer Services and they can avail the same at their doorstep, as Family Doctor is visiting every Village Helath Clinics twice in a month. Pregnant women, lactating women and persons with Non Communicable diseases are availing services in their villages only.

MEDICAL EQUIPMENT AND MACHINERY IN GOVERNMENT HOSPITALS

L.A.Q No.1780(53)

Sarvasri/Smt/Dr. Anagani Satya Prasad, Nimmala Rama Naidu, Dola Sree Bala Veeranjaneya Swamy, Adireddy Bhavani, MLA's.

Will the Minister for Helath, Medical and Family Welfare be pleased to state:

a. Whether it has been brought to the notice of the Government that patients are approaching private laboratories for tests because of dysfunctional equipment and machinery in Government Hospitals in the State;
b. Whether it has also been brought to the notice of the Government that it is proned to be a financial burden on patients; and
c. The steps being taken by the Government to upkeep the equipment and maintain machinery properly in Government Hospitals?

HON'BLE MINISTER FOR HELATH, MEDICAL AND FAMILY WELFARE (SMT. VIDADALA RAJINI):

a. No sir.
b. Does not arise.
c. The Government has entrusted the "Maintenance of Equipment and Machienery in Government Hospitals" to M/s.Cyrix Helathcare Private Limited through MoU by Dorector of Health and Family Welfare. It will look after maintenance of Bio-Medical equipment in all public healthcare facilities-Teaching Hospitals, District Hospitals. Area Hospitals, Community Helath Center and SC-HWC of AP by 24X7 Centralized Call center which includes calibration, Preventive Maintenance and to provide all spare parts of the equipment.

YSR PENSION KANUKA

L.A.Q No.1823(54)

Sarvasri/Smt/Dr.Viswasarayi Kalavathi, Reddy Shanthi, Jonnalagadda Padmavathy,. Kangati Sreedevi, Vundvalli Sridevi, MLA's.

Will the Deputy Chief Minister (Panchayat Raj and Rural Development) be pleased to state:

a. The number of new pensions sanctioned by the Government under YSR Pension Kanuka till today?
b. The quantum of amount spent on this programme; and
c. The year-wise details from June, 2019 to till date?

HON'BLE DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT) (SRI BUDI MUTYALA NAIDU):

a. Sir, 24,69,765 New Pensions are sanctioned by the Government under YSR Pension Kanuka from June 2019 to till date.
b. So far, an amount of Rs.66,823.58Crores has been spent for this programme.
c. Year wise details from June, 2019 to till date are as follows:-

S. No	Financial Year	Annual Spent (Rs in Crs.)
1	2019-2020 (1st June, 2019 to 31st March, 2020)	14,400.48
2	2020-2021	16,923.86
3	2021-2022	17,389.22

4	2022-23 up to February, 2023	18,110.02

FUNDS OF JAL JEEVAN MISSION

L.A.Q No.1817(55)

Sarvasri/Smt/Dr.Dola Sree Bala Veeranjaneya Swamy, Nimmakayala China Rajappa, Nimmala Rama Naidu, MLA's.

Will the Deputy Chief Minister (Panchayat Raj and Rural Development) be pleased to state:

a. The quantum of funds allocated under Jal Jeevan Mission from 2019 by the Central Government to the State Government;
b. The details of works taken up and the expenditure incurred by the Government under the said scheme;
c. Whether it is a fact that the State Government did not allocate its share of funds; and
d. The steps taken by the Government in this regard?

HON'BLE DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT) (SRI BUDI MUTYALA NAIDU):

a. The details of funds allocated under the Jal Jeevan Mission from 2019 by the Central Government to the State Government are as follows:

Details mentioned in Annexure-I

b. The details of works taken up and the expenditure incurred by the Government under the said scheme are as follows:

Details mentioned in Annexure-II

c. No, Sir.
d. Does not arise, Sir.

ANNEXURE – I

Rs. In Crores

Year	Allocation	Releases
2019-20	372.64	372.64
2020-21	790.48	297.62
2021-22	3182.88	791.06
2022-23 (up to 01.03.23)	3458.20	0.00
Total	**7804.20**	**1461.32**

ANNEXURE –II

Rs. In Crores

Category	No of Works	Est. Cost	Cum. Expenditure (Centre and State)
Retrofitting of existing schemes	28,426	3,107.14	900.24
Augmentation of existing schemes & new SVS schemes (Phase-I)	12,706	2,194.64	
Jagananna Housing Colonies (JHC)	15,484	3,250.00	0.00
3 Ongoing Drinking water supply projects	3	1,477.00	418.27
Support & WQMSP activities (60:40)	-	425.00	116.73
6 New Drinking water supply projects	6	8,660.00	0.00
Providing drinking water facilities with 100% FHTCs @ 55LPCD (Phase-II) on saturation mode	21,674	7,668.25	0.00
Total	**78,299**	**26,782.03**	**1,435.24**

NEW RATION CARDS

L.A.Q No.1833(56)

Sarvasri/Smt/Dr. Rami Reddy Pratap Kumar Reddy, Jonnalagadda Padmavathy, Reddy Shanthi, Viswasarayi Kalavathi, MLA's.

Will the Minister for Civil Supplies be pleased to state:

a. The District-wise details of Ration Cards issued in the recent times; and
b. The criteria adopted for sanction of Ration Cards?

HON'BLE MINISTER FOR CIVIL SUPPLIES AND CONSUMER AFFAIRS (SRI KARUMURI VENKATA NAGESWARA RAO):

a. In the recent times, under Biannual Sanction Programme 7,051 Ration Cards (Rice Cards) were issued in June, 2022 and 70,806 Ration Cards (Rice Cards) were issued in December, 2022. The District wise details are as follows:

Sl.No	District	Jun-22	Dec-22	Total Cards
1	Alluri Sitharama Raju	93	1,701	1,794
2	Anakapalli	144	2,158	2,302
3	Ananthapur	454	4,122	4,576
4	Annamayya	49	2,465	2,514
5	Bapatla	68	1,441	1,509
6	Chittoor	466	3,100	3,566
7	East Godavari	479	2, 848	3,327
8	Eluru	106	2,866	2,972
9	Guntur	383	2,139	2,522
10	Kadapa	291	2,565	2,856
11	Kakinada	72	2,692	2, 764
12	Konaseema	64	2,452	2,516
13	Krishna	514	2,481	2,991
14	Kurnool	579	3,858	4,437
15	Manyam	52	1,402	1,454
16	Nandyal	88	2, 903	2,991
17	Nellore	554	3,722	4, 276
18	NTR	121	2,669	2,790
19	Palnadu	99	1,933	2,032
20	Prakasam	589	3,699	4,288
21	Sri Satya Sai	85	3,387	3,472
22	Srikakulam	361	3, 632	3,993
23	Tirupathi	110	2, 853	2,963
24	Visakhapatnam	449	1, 837	2,286
25	Vizianagaram	435	2, 792	3,227
26	West Godavari	346	3,090	3,436
Total		**7,051**	**70,807**	**77,858**

b. Eligibility Criteria for selection of beneficiaries for obtaining Ration Cards (Rice cards) is as follows:

Eligibility Criteria	
Total Family Income	In Rural Areas Rs.10,000/- per month In Urban Areas Rs.12,000/- per month
Total Family Landholding	Uniform to entire State Wet: less than 3.00 Ac Dry: less than 10.00 Ac Both together Max 10.00 Ac
Electricity Consumption	Six months average electricity consumption of the family should be Less than 300 Units per month.
Government Employee / Pensioner	No Family member should be a Government Employee / Pensioner. (All sanitary workers are exempted)
Four Wheeler	No Family member should not own a four-wheeler. (Taxis, Tractors, Autos are exempted)
Income Tax	No Income Tax Payee in the Family
Municipal Property	Property less than 1000 Sq. ft

PMAY SCHEME

L.A.Q No.1908(57)

Sarvasri/Smt/Dr. Gorantla Butchaiah Chowdary, Anagani Satya Prasad, Atchannaidu Kinjarapu, Nimmala Rama Naidu, MLA's.

Will the Minister for Housing be pleased to state:

a. The details of houses sanctioned by the Central Government to the State under PMAY Scheme since, 2014;
b. The year-wise details of houses constructed since 2014 to till now; and
c. The steps taken by the Government to complete the construction of incomplete houses?

HON'BLE MINISTER FOR HOUSING (SRI JOGI RAMESH):

a. 22,80,911 houses were sanctioned by the Central Government to the State under PMAY Scheme since 2014.
b. Year wise details of houses constructed since 2014 to till date:

SL.No	Year	No of Houses constructed
1	2014-15	-
2	2015-16	-
3	2016-17	41,734
4	2017-18	29,427
5	2018-19	56,966
6	2019-20	94,953
7	2020-21	11,922
8	2021-22	1,24,266
9	2022-23 (till date)	2,57,298
	Total	**6,16,566**

c.

- Government provides 20 MTs of sand at free of cost per beneficiary.
- Cement and Steel are provided at lesser rates than the market rates.
- Other Building Materials such as Door frames, Window frames, Electrical Items, Door Shutters etc. Are provided at lower rates than market rates.
- Loan of Rs.35,000/- is arranged to each beneficiary from banks at 3 percent.
- Critical infrastructure required for construction viz., water supply, electricity, land levelling wherever required, approach roads, shifting of electrical lines etc, is provided.

STRENGTHENING OF THE APSRTC

L.A.Q No.1843(58)

Sarvasri/Smt/Dr. Pochimareddy Ravindranath Reddy, Kaile Anil Kumar, Sri Alajangi Jogarao, MLA's.

Will the Minister for Transport be pleased to state:

a. The measures taken by the Andhra Pradesh State Road Transport Corporation (APSRTC) to increase its revenue:
b. The steps taken by the Government to strengthen the APSRTC: and
c. The details there of;

HON'BLE MINISTER FOR TRANSPORT (SRI PINIPE VISWARUPU):

a. Yes. Several measures were taken by Andhra Pradesh State Road Transport Corporation (APSRTC) to increase its revenue. As a result of these measures, the revenue of APSRTC increased to Rs.5,110.06Cr. from April, 2022 to February, 2023 compared to Rs.3,053.20Cr.of previous year.

b. & c. Yes. Several steps were taken by Government to strength APSRTC. The financial position of APSRTC improved significantly and debts to the tune of Rs.2,226Crores were cleared by APSRTC.

COMPREHENSIVE LAND SURVEY

L.A.Q No.1920(59)

Sarvasri/Smt/Dr. Yeluri Sambasiva Rao, Anagani Satya Prasada, Mantena Rama Raju, Atchnnaidu Kinjarapu, Ashok Bendalam, MLA's.

Will the Minister for Revenue be pleased to state:

a. Whether it has been brought to the notice of the Government that mistakes took place by oversight in Comprehensive Land Survey taken up by the Government;
b. Whether it has also been brought to the notice of the Government that Farmers are facing hardships due to discrepencies in size of actual land mentioned in pattadar pass book and parcel size being recorded in survey; and
c. The steps taken by the Government to address such hardships of farmers?

HON'BLE MINISTER FOR REVENUE, REGISTRATIONS AND STAMPS (SRI DHARMANA PRASADA RAO):

a. No Sir.
b. No Sir.
c. Does not arise.

POLICE RECRUITMENT IN THE STATE

L.A.Q No.1831(60)

Sarvasri/Smt/Dr. Jakkampudi Raja, Ponnada Venkata Satish Kumar, Kothari Abbaya Chowdary, Tellam Bala Raju, Rami Reddy Pratap Kumar Reddy, MLA's.

Will the Minister for Home be pleased to state:

a. Whether the Government has issued notification for recruitment of police personnel; and
b. If so, the number of police personnel likely to be recruited?

HON'BLE MINISTER FOR HOME AND DISASTER MANAGEMENT (SMT. TANETI VANITHA):

a. Yes, Notification has been issued in the year 2022 for the post of Stipendary Cadet Trainee SIs/RSIs and Stipendary Cadet Trainee Police Constables.

b. Total 411 Stipendary Cadet Trainee SIs/RSIs and 6100 Stipendary Cadet Trainee Police Constables posts are likely to be filled up.

All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1. "The copies of 24th & 25th Annual Reports of Andhra Pradesh Road Development Corporation for the Years 2019-2020 & 2020-2021, as required

under clause 39(4) of the Andhra Pradesh Road Development Corporation Act, 1998."

2. "A copy of Notification issued in G.O.Ms.No.2, Minorities Welfare (IDM-I) Department, dated:17.03.2023, as required under section 111 of The Waqf Act, 1995."

నేను గతంలో చెప్పాను, మరొకసారి ఇప్పుడు కూడా చెబుతున్నాను. కచ్చితంగా ఈ గౌరవం నాది కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి బలహీనవర్గాల వారందరికీ ముఖ్యమంత్రి గారు గౌరవం ఇచ్చారు. కచ్చితంగా నేను ఆ గౌరవాన్ని కాపాడుకుంటాను. అదే సమయంలో ఒక మాట చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు నాకు ఆ గౌరవం ఎందుకిచ్చారు? బలహీనవర్గాలకు సంబంధించిన వ్యక్తేగాని ఆయన, బలహీనుడు కాదనే అభిప్రాయంతో ముఖ్యమంత్రి గారు నన్ను ఈ స్థానంలో కూర్చోబెట్టారు. కాబట్టి మనం బలహీనులని కాదు. When time comes, we will prove it. రేపు కదనరంగంలోకి వెళుతున్నాం కదా! ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో మనం అక్కడ ప్రూవ్ చేసుకుందాం. Why unnecessarily creating nuisance here on the pious August House of the Assembly. అక్కడ మాట్లాడుకుందాం. అందరం కూడా ఈరోజు ముఖ్యమంత్రి గారిచ్చిన గౌరవాన్ని కచ్చితంగా కృతజ్ఞతాభావంతో మనం వ్యవహరించాలి. The House is adjourned for a small break for Tea.

(The House then adjourned at 12.03 p.m.)

మ.12.50

(స్వల్ప విరామానంతరం సభ గం.12.58ని.లకు పునఃప్రారంభమైంది.)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు.)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): స్కిల్ డెవలప్‌మెంట్ మరియు గ్లోబల్ సమ్మిట్‌పై నేడు సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రసంగించవలసి ఉంది. డిమాండ్లు, బిల్లులపై జరిగే చర్చలో పాల్గొంటున్న సభ్యులు సమయాన్ని దృష్టిలో ఉంచుకుని మాట్లాడవలసిందిగా నేను కోరుతున్నాను.

Now, moving of demands. I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the Demand No. XVII (17) – Municipal Administration and Urban Development.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.9,381,54,66,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Panchayat Raj & Rural Development) to move the Demand No.XXXI (31) – Panchayat Raj and Demand No. XXXII (32) – Rural Development.

SRI BUDI MUTHYALA NAIDU (DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT)): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.12,219,27,87,000/- under Demand No. XXXI (31) – Panchayat Raj".

"That the Government be granted a sum not exceeding Rs.7,512,89,63,000/- under Demand No. XXXII (32) – Rural Development".

MR.SPEAKER: I shall now request the Minister for Labour, Factories, Boilers & Insurance Medical Services to move the Demand No. XX (20) – Labour, Factories, Boilers & Insurance Medical Services.

SRI GUMMANUR JAYARAM (MINISTER FOR LABOUR, FACTORIES, BOILERS & INSURANCE MEDICAL SERVICES): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.795,80,30,000/- under Demand No. XX (20) – Labour, Factories, Boilers & Insurance Medical Services."

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Endowments) to move the Demand No.XXVI (26) – Administration of Religious Endowments.

SRI KOTTU SATYANARAYANA (DEPUTY CHIEF MINISTER (ENDOWMENTS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.232,88,74,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments".

MR.SPEAKER: I shall now request the Minister for Energy, Forests, Environment, Science & Technology; Mines & Geology to move the Demand No. XXIX (29) – Forests, Science, Technology and Environment.

SRI GUDIVADA AMARNATH (MINISTER FOR INDUSTRIES & COMMERCE, INFRASTRUCTURE & INVESTMENT, INFORMATION TECHNOLOGY): Sir, on behalf of the Minister for Energy, Forests, Environment, Science & Technology; Mines & Geology, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.685,49,56,000/- under Demand No. XXIX (29) – Forests, Science, Technology and Environment".

MR.SPEAKER: I shall now request the Minister for Industries & Commerce, Infrastructure & Investment, Information Technology to move the Demand No.

XXXVI (36) – Industries & Commerce, Infrastructure and Investment and Demand No.XXXIX (39) – Information Technology, Electronics and Communications.

SRI GUDIVADA AMARNATH (MINISTER FOR INDUSTRIES & COMMERCE, INFRASTRUCTURE & INVESTMENT, INFORMATION TECHNOLOGY): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3,897,34,40,000/- under Demand No. XXXVI (36) – Industries & Commerce, Infrastructure and Investment".

"That the Government be granted a sum not exceeding Rs.215,13,79,000/- under Demand No. XXXIX (39) – Information Technology, Electronics and Communications".

MR.SPEAKER: I shall now request the Minister for Tourism, Culture & Youth Advancement to move the Demand No. XXXVII (37) – Tourism, Art and Culture.

SMT.R.K.ROJA (MINISTER FOR TOURISM, CULTURE & YOUTH ADVANCEMENT): Sir, I beg to move:
"That the Government be granted a sum not exceeding Rs.117,92,20,000/- under Demand No. XXXVII (37) – Tourism, Art and Culture."

MR.SPEAKER: I shall now request the Minister for Energy, Forests, Environment, Science & Technology; Mines & Geology on behalf of the Chief Minister to move the Demand No.XL (40) – Public Enterprises.

DR.PEDDIREDDI RAMACHANDRA REDDY (MINISTER FOR ENERGY, FORESTS, ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY; MINES & GEOLOGY): Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1,67,00,000/- under Demand No. XL (40) – Public Enterprises".

MR.SPEAKER: Demands are moved. Cut motion No.7 is deemed to have been moved.

DEMAND NO.XX- LABOUR, FACTORIES, BIOLERS & INSURANCE MEDICAL SERVICES

7. Sri K.Atchannaidu: I beg to move:

To reduce the allotment of Rs.795,80,30,000/- for Labour, Factories, Biolers & Insurance Medical Services by Rs.100/-

బిల్డింగ్ వర్కర్స్ ఫండ్ ద్వారా కార్మికులను ఆదుకోనందుకు నిరసనగా

Now, discussion on Demands. Samineni Udayabhanu garu..

మ.1.00

శ్రీ సామినేని ఉదయభాను (SRI SAMINENI UDAYA BHANU) (GOVERNMENT WHIP): అధ్యక్షా, రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, 20 పట్టణాభివృద్ధి సంస్థలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పట్టణాల్లో ఉన్న 30 శాతం జనాభాకు అన్ని రకాల మౌలిక సౌకర్యాలను కల్పించడం కోసం రూ.9,381,54,66,000 కేటాయించడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుతం మున్సిపాలిటీలలోని పౌరుల సంతృప్తి కొరకు సేవలు అందించడం కోసం మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అనేక రకాల సదుపాయాలు కలుగజేయడం జరిగింది. అందులో ముఖ్యంగా వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా 500 రకాల సేవలు నేరుగా ప్రజలకు అందజేస్తున్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా వార్డు సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రెండు వేల మంది జనాభా కలిగిన ప్రతి చోట గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించారు. మన యువ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ప్రజలు తమకు అవసరమైన ఎటువంటి సేవలనైనా మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లకుండానే స్థానిక వార్డు, గ్రామ సచివాలయాల్లో పనిచేసే పదకొండు మంది ఉద్యోగుల ద్వారా సేవలు పొందే విధంగా అవకాశం కల్పించారు. ఇంటి నిర్మాణాలకు అనుమతులు, విద్యుత్ సరఫరా, మంచినీటి కుళాయి కనెక్షన్, శానిటేషన్ వంటి సౌకర్యాలను స్థానిక వార్డు, గ్రామ సచివాలయాల ద్వారానే కల్పించడం జరుగుతోంది.

గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రజల అవసరాలు తీర్చేందుకు ఒక్కొక్క సచివాలయంలో 11మంది ఉద్యోగులను నియమించడం జరిగింది. అక్కడ ప్రజలకు అవసరమైన భవన నిర్మాణాల అనుమతులు, మంచినీటి కుళాయి ఏర్పాటుకు అనుమతుల వంటివి ఆ సచివాలయాల్లోనే లభిస్తున్నాయి. విద్యుత్, శానిటేషన్ సేవలు కూడా స్థానిక సచివాలయాల్లోనే అందుతున్నాయి. రాష్ట్ర జనాభాలో 30శాతం జనాభా నివసించే ప్రతిచోటా వారికి ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. అధికారుల చుట్టూ తిరిగే వ్యయ ప్రయాసల నుండి ఉపశమనం కల్పించారు.

కేవలం పట్టణ ప్రాంత నిరుపేదలకు పదిహేను లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, కడప వంటి పట్టణాల్లోనూ ప్రత్యేకంగా పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటుచేసి చైర్మన్లను నియమించారు. ఆ సంస్థకు ప్రభుత్వం నుండి అందే నిధులతోపాటు

స్థానికంగా ఆ సంస్థ సమకూర్చుకునే నిధులను ఉపయోగించుకుంటూ స్మార్ట్ సిటీలు నిర్మించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

రాజధాని ప్రాంతంలో భూమిలేని కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇచ్చారు. వారికి కూడా పింఛన్లు, విద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించడం జరిగింది. సామాజిక భద్రత నిధికి రూ.8792.40కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. రాజధాని ప్రాంత అభివృద్ధి కోసం రూ.500కోట్లు ప్రత్యేక కేటాయింపులు చేసింది. భూసమీకరణలో భాగంగా భూములిచ్చిన రైతులకు చెల్లించాల్సిన వార్షిక చెల్లింపుల్లో భాగంగా రూ.240.97కోట్లు కేటాయించడం జరిగింది. నూతన రాజధాని నగరం అత్యవసర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు గాను మరో రూ.500కోట్లు కేటాయించడం జరిగింది. ఇవే కాకుండా అమృత్, Atal Mission for Rejuvenation and Urban Transformation (AMRUT) పథకం కింద దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 500పట్టణాల్లో మన రాష్ట్రంలోని పట్టణాలున్నాయి. ఆ పట్టణాల్లో భౌగోళిక సమాచార వ్యవస్థను ఉపయోగించి డిజిటల్ అభివృద్ధిని చేపట్టబోతున్నారు.

మ.1.10

అలాగే స్మార్ట్ సిటీల కింద ఎంపిక చేసిన పట్టణాల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. అలాగే ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పన, జీవన ప్రమాణాల మెరుగుదల, స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడం కోసం నాలుగు పట్టణాలకు రూ.45కోట్లు ప్రత్యేకంగా కేటాయించారు. వాటిలో విశాఖపట్టణానికి రూ.5,000కోట్లు, తిరుపతి నగరానికి రూ.5,000కోట్లు, కాకినాడకు రూ.5,000కోట్లు, అమరావతికి రూ.3,000కోట్లు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ నియంత్రణ ప్రాధికార సంస్థకు ప్రత్యేకంగా రూ.500కోట్లు కేటాయించారు. ఇవి కాకుండా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటుచేసి వాటికి కూడా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. (బెల్)

మరుగుదొడ్ల ఏర్పాట్లు, వ్యర్థ పదార్థాల నిర్వహణ, నీటి నిర్వహణ, నైపుణ్యాభివృద్ధి వంటి అనేక కార్యక్రమాల ద్వారా పట్టణాల్లో ఆధునీకరణ చేపడుతున్నారు. ఇవాళ అన్ని నగరాల్లో మౌలిక సదుపాయాలే కాకుండా బ్యూటిఫికేషన్ కోసం కూడా ప్రత్యేకంగా కార్పొరేషన్ పరిధిలో పార్కింగ్, వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తున్నాము. విజయవాడ నగరంలో ప్రతి ఏరియాలో పార్క్, విశాఖపట్టణంలో కూడా ప్రతి ఏరియాలో పార్కు, ఇలా అన్ని చోట్లా బ్యూటిఫికేషన్స్, పార్క్‌లు, వాకింగ్ ట్రాక్స్ ప్రజల అవసరాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. పట్టణాల అభివృద్ధి, అత్యంత సుందరీకరణ దిశగా మన

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో మన ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మున్సిపాలిటీలు పెట్టిన బిల్స్‌ను పురపాలక శాఖ మంత్రి గారు సీఎఫ్ఎంఎస్ ద్వారా త్వరగా మంజూరుచేస్తే అభివృద్ధిలో ఇంకా త్వరగా అడుగులు ముందుకు వేయడానికి బాగుంటుంది. అలాగే, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిల్స్ ఏవైనా అత్యవసర పనుల కోసం నిధులు కావాల్సి ఉంటే పురపాలక శాఖ మంత్రిగారు పరిశీలించి సీఎఫ్ఎంఎస్ ద్వారా త్వరితగతిన బిల్లులను విడుదల చేసినట్లయితే పట్టణాభివృద్ధి సంస్థలు మరింత బాగా అభివృద్ధి చెందుతాయని మీద్వారా తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు (SRI BOLLA BRAHMA NAIDU)(వినుకొండ): అధ్యక్షా, నాకు ఈ అవకాశం కల్పించినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రతి మున్సిపాలిటీ కూడా గతానికి, ఇప్పటికి పోల్చుకుంటే చాలా అభివృద్ధి జరిగిన పరిస్థితి ప్రజలందరికీ కనిపిస్తుంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అనేక రకాలుగా పత్రికా ప్రకటనలు ఇచ్చి ప్రచారాలు చేసుకుంది గాని ఎక్కడా పని జరిగిన పరిస్థితి లేదు. ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిన పరిస్థితులు. మాకు నాలుగు రాష్ట్రాల్లో మిల్క్ ఇండస్ట్రీ ఉంది. నేను మున్సిపాలిటీలకు వెళ్తుంటాను. కానీ, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీలకు వచ్చేటప్పటికి అభివృద్ధిలో చూస్తే ఆ నాలుగు రాష్ట్రాల కంటే మనం ముందున్నామని చెప్పుకోవడంలో ఎంతమాత్రం సందేహం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా, ఇప్పుడు బడ్జెట్‌లో మున్సిపాలిటీలకు బ్రహ్మాండంగా నిధులు కేటాయించిన ఆర్థిక శాఖమంత్రిగారికి, పురపాలక శాఖ మంత్రిగారికి మరొక్కసారి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మన ప్రభుత్వం ద్వారా ఈ రోజు అర్బన్ డెవలప్‌మెంట్ కింద కూడా చాలా అభివృద్ధి జరిగిందని గర్వంగా చెప్పగలను. ఎందుకంటే ఇతర రాష్ట్రాల్లో తిరుగుతుంటాను కాబట్టి చెబుతున్నాను. ఇతర రాష్ట్రాల్లో ఏ మున్సిపాలిటీకి వెళ్లినా గానీ, గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏ విధంగా వాళ్ల కబంధ హస్తాల్లో ఉండి, గొప్పలు చెప్పుకుని ఎలా కంపు కొట్టించారు. ఇతర రాష్ట్రాల్లో చూశాను. ఇవాళ మన రాష్ట్రంలో బ్రహ్మాండమైన డంపింగ్ యార్డులు ఉన్నాయి. గతంలో రోడ్డు మీదే వేసేసేవాళ్లు. ఇప్పుడు వాటన్నిటినీ లేటెస్ట్ టెక్నాలజీతో ఏర్పాటుచేసిన ఇండస్ట్రీ కూడా బాగుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. (బెల్)

అంతా బాగుంది. కానీ, మా వినుకొండ నియోజకవర్గానికి సంబంధించిన ఒక అంశాన్ని పురపాలక శాఖ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. మునిసిపాలిటీ ద్వారా మాకు అన్ని విధాలా అభివృ

ద్ధికి సహకరించారు. మాకు దాదాపు రూ.161కోట్లతో తాగునీటి సమస్యను పరిష్కరించిన మా మంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారికి, పురపాలక శాఖ మంత్రిగారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. గతంలో అన్నా-తమ్ముడు, అక్కా-చెల్లి, చెల్లి-అక్క, తల్లి-కొడుకు బిందెలతో కొట్లాడుకున్న రోజులు వినుకొండ నియోజకవర్గంలో ఉండేవి. తమరు కూడా ఒకసారి అటుగా వెళుతూ చూశారు. అలాంటి పరిస్థితి నుంచి ఇవాళ మాకు విముక్తి కల్పించి మంచినీటి సౌకర్యం కల్పించిన మా మంచి ముఖ్యమంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. (బెల్)

అధ్యక్షా, వినుకొండ అంటే గతంలో ఎగతాళి చేసేవారు. ఇప్పుడు అలా చేయడానికి అవకాశం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రహ్మాండంగా ఉన్న మున్సిపాలిటీల్లో తెనాలి మున్సిపాలిటీ నంబరు-1 అయితే, నంబరు-2 వినుకొండ మున్సిపాలిటీ.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

వినుకొండ పట్టణాన్ని అలా తయారుచేశారు. బ్రహ్మాండమైన ఘాట్ రోడ్డు నిర్మాణం, హైదరాబాదులో ట్యాంక్‌బండ్ మీద వెళ్తుంటే ఎలా ఉంటుందో నాగార్జునసాగర్ కెనాల్ మీద వెళ్తే అలా ఉంటుంది. అలాంటి పూల చెట్లు, అలాంటి అభివృద్ధి ఇవాళ వినుకొండలో జరిగింది. ఇవాళ వినుకొండ మున్సిపాలిటీకి షాపింగ్ కాంప్లెక్సుల అద్దె రూపంలో రూ.50లక్షల ఆదాయం వస్తుంది. మాది చిన్న మున్సిపాలిటి. మున్సిపాలిటీ పరిధిలో ఎన్ఎస్‌పిలో 250షాపులు ఏర్పాటు చేస్తున్నాము. వాటికి రూ.29కోట్ల నిధులు మేమే సమకూర్చుకున్నాం. వాటిని మున్సిపల్ అకౌంట్లో వేసేటట్లుగా గౌరవ మంత్రిగారు ఆ ఒక్క సహాయం చేస్తే చాలని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

వినుకొండ అంతా అభివృద్ధి జరిగింది, పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందింది. విద్యాశాఖ మంత్రిగారు ప్రస్తుతం సభలో లేరు. మాకు ఇంజనీరింగ్ కాలేజీ ఒకటి ఇవ్వాలని వారికి సిఫార్సు చేయమని మీద్వారా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, వినుకొండ పట్టణానికి మీరు ఒకసారి రావాలి. వినుకొండ పట్టణంలో ఎలా అభివృద్ధి జరిగిందో చూడాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా వస్తానన్నారు, మీరు కూడా ఒకసారి రావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మీకు మరొక్కసారి ధన్యవాదాలు.

(ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని, ముఖ్యమైన అంశం మాట్లాడాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రామచంద్రారెడ్డిగారూ, దయచేసి కూర్చోండి. ఇంకొకసారి అవకాశం ఇస్తాను. తరవాత మాట్లాడుదురు, దయచేసి కూర్చోండి. మినిస్టర్ గారూ, మాట్లాడండి.

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): అధ్యక్షా. డిమాండ్ నం.17, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మీద గౌరవ సభ్యులు సామినేని ఉదయభాను గారు, బ్రహ్మనాయుడుగారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల్లో మన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారి నాయకత్వాన ఏ విధంగా జీవన ప్రమాణాలు, ముఖ్యంగా పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు అందించే మౌలిక సదుపాయాల క్రమంలో తీసుకున్న అనేక విప్లవాత్మక చర్యల గురించి వారు చెప్పడం మనందరికీ తెలిసిందే. ఎందుకంటే పట్టణాలలో పరిశుభ్రత అనేది ప్రధానమైన సమస్య. మన ప్రభుత్వం వచ్చిన తరవాత సుమారు 85శాతం జనాభా పట్టణ ప్రాంతంలో ఉంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు 20 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌తోపాటు మొన్న అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కూడా ఏర్పాటు చేశాము. గ్రామీణ ప్రాంతంలో ఉన్న జనాభా ఇప్పుడు 85శాతంమేర పట్టణ ప్రాంతంలో ఉంటున్నారు.

మ.1.20

ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత ముఖ్యంగా పరిశుభ్రత గురించి, పారిశుధ్య కార్మికుల కోసం తీసుకున్న చర్యల్లో ప్రధానంగా వారి జీతభత్యాలు గత ప్రభుత్వంలో రూ.12,000లు ఇస్తుంటే, మన ప్రభుత్వం రూ.21,000లు ఇవ్వడం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో ప్రతిపక్షాలు పదే పదే పట్టణ ప్రాంతాల్లో చెత్తపన్ను గురించి మాట్లాడుతూ అవహేళన చేస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకురావాలని నేను అనుకుంటున్నాను. ఇది కేంద్రప్రభుత్వం నార్మ్. దీనిని ఇద్దరు, ముగ్గురు సభ్యులు మెన్షన్ చేశారు. ముఖ్యంగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో solid waste, liquid wasteను కలెక్ట్ చెయ్యడం, CLAP(Clean Andhra Pradesh) అనే ప్రోగ్రామ్ ద్వారా ఈ-ఆటోస్ డంపింగ్ యార్డ్స్‌కు ఇవ్వడం జరుగుతోంది. అందుచేత కేంద్ర ప్రభుత్వం యూజర్ ఛార్జీలు వసూలు చెయ్యమని చెప్పడం జరిగింది. దానిని మార్పు చేస్తూ ఈ నెల 15వ తారీఖున ఈ పన్నును ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రాపర్టీ ట్యాక్స్‌తో పాటు కలెక్ట్ చెయ్యడానికి జీవోను ఇవ్వడం జరిగిందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. So there will not be any burden on the user. ముఖ్యంగా ప్రజలకు అసౌకర్యం లేకుండా ఆరు నెలలకు ఒకసారి ప్రాపర్టీ ట్యాక్స్‌తోపాటు డిమాండ్ రైజ్ చెయ్యడం, ఆ డిమాండ్ ద్వారా ఆ అమౌంట్‌ను కలెక్ట్ చెయ్యడం జరుగుతోంది. అలాగే గౌరవసభ్యులు చెప్పినట్లు గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కన్నా ఈ ప్రభుత్వ

హయాంలో అమరావతి ఏరియాలో డెవలప్‌మెంట్స్‌కు అధికంగా నిధులు కేటాయించడం జరిగింది. మనం చేస్తున్న మార్పులకు, మన నిర్ణయాల వలన దేశ స్థాయిలో మనకు అనేక అవార్డులు రావడం జరిగిందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ముఖ్యంగా టాప్ టెన్ క్లీన్ సిటీస్‌లో ఆంధ్రప్రదేశ్‌లో మూడు సిటీస్‌లు ఉన్నాయి. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి. If you take top 100, 7 cities are there in the list of the country. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కర్నూల్, నెల్లూరు, కడప, రాజమహేంద్రవరం. ఈ విధంగా అనేక అవార్డులను సంపాదించుకోవడం జరిగింది. Safai Mitra Surakshit Shehar అని తిరుపతికి, క్లీనెస్ట్ స్టేట్ అని ఆంధ్రప్రదేశ్‌ను కూడా we figured at 7th position in Swachh Survekshan list. Pulivendula was awarded for innovation and best practices under south zone. అలాగే పుంగనూరు మున్సిపాలిటీ కూడా citizens' feedback under south zone అవార్డు గెలుచుకోవడం జరిగింది. సాలూరుకి కూడా ఒక అవార్డు వచ్చింది. ఈ విధంగా అనేక అవార్డులను కూడా మనం సంపాదించుకోవడం జరిగింది. ఇక MEPMA (Mission for Elimination of Poverty in Municipal Areas) కింద జగనన్న మహిళా మార్ట్ అని ఒక న్యూ కాన్సెప్ట్ తీసుకువచ్చారు. జగనన్న మహిళా మార్ట్‌ను ముందు పులివెందులలో ప్రారంభిస్తున్నాం. తరవాత దీనిని ఆరు నియోజకవర్గాలలో రాయచోటి, అద్దంకి, పుంగనూరు, తిరుపతి, చిత్తూరు, శ్రీకాకుళంలో మహిళలు కేవలం రూ.150లు ఒకసారి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా డిపాజిట్ చేస్తే, ప్రతినెలా రూ.20లక్షల టర్నోవర్‌తో gross profit 11%, net profit 4.5% జనరేట్ చేస్తూ వాళ్లు స్వయం శక్తి గ్రూపులుగా ఎదిగే విధంగా సాధికారత సాధించే దిశలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీనిని మళ్లీ ఈ-మార్ట్‌గా కన్వర్ట్ చేస్తూ, ఈ-మార్ట్ ను ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌తో టైఅప్ చేసుకోవడం జరిగింది. మనకు ఉన్న ప్రోడక్ట్స్ కేటలాగ్స్ అన్నింటినీ అనుసంధానం చేస్తూ ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగింది.

టిడ్కో ఇళ్ల గురించి తమకు తెలుసు. ప్రతిపక్షసభ్యులు ఇది ఎప్పుడు మా ప్రోగ్రామ్, మేం ఇచ్చింది. అవి మేం కట్టించిన ఇళ్లని, ఆ ఇళ్లను మీరు ఇంకా ఇవ్వలేదని చెబుతున్నారు. టిడ్కోలో ఈ ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు చేస్తూ ఒక రూపాయికే ఇళ్లు అని 300 చ.అ.ల ఇళ్లను ఒక లక్ష, అంటే మొత్తం 2,62,000ఇళ్లు 300 చ.అ, 365 చ.అ, 430చ.అ.ల ఇళ్లు ఉచితంగా ఇవ్వడం వలన ప్రభుత్వం అదనంగా రూ.11,000కోట్లు అదనపు భారాన్ని మోస్తూ ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగింది. దానికి సంబంధించి సుమారు రూ.1,300కోట్లు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో ముఖ్యంగా

పట్టణ ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తూ అవార్డులు గెలుచుకున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గౌరవసభ్యులు బిల్స్ గురించి అడగడం జరిగింది. 14వ ఫైనాన్స్ కమీషన్‌కు సంబంధించిన బిల్స్‌కు రూ.68కోట్లు విడుదల చెయ్యడం జరిగింది. సీఎఫ్ఎంఎస్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్స్ అన్నీ పాస్ చెయ్యడం జరుగుతుంది.

అలాగే వార్డు సచివాలయాల గురించి కూడా తమకు తెలుసు. సుమారు 4,126 వార్డు సచివాలయాలు వివిధ సేవలు అందిస్తున్నాయి. వాటికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ అప్‌గ్రెడేషన్‌కు రూ.1200కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని తెలియజేసుకుంటూ, బిల్స్ ఖచ్చితంగా క్లియర్ చేస్తామని, ఎందుకంటే మనందరికీ తెలుసు మార్చి వచ్చిందంటే almost 20% to 22% of the expenditure will be booked in March. పెండింగ్ బిల్స్ అన్నింటినీ ఖచ్చితంగా పాస్ చెయ్యడం జరుగుతుందని తెలియజేసుకుంటూ మీ ద్వారా సభను ఈ డిమాండ్‌కు సంబంధించి రూ.9381,54,66,000 ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) (SRI PUPPALA SRINIVASARAO)(VASU BABU)(ఉంగుటూరు): ధన్యవాదాలు అధ్యక్షా మన రాష్ట్రంలో అత్యంత కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి బడ్జెట్‌ను ప్రతిపాదించడంలో పంచాయతీరాజ్ శాఖకు సుమారు రూ.12,219కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖకు 7,512 కోట్లు వెరసి దాదాపు రూ.20,000కోట్ల బడ్జెట్‌ను ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఇది కాకుండా పంచాయతీరాజ్ శాఖ ద్వారా వేరే శాఖలకు సంబంధించిన సేవలన్నీ కలిపి దాదాపు రూ.50,000కోట్లు రాష్ట్రంలో ఈరోజు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా కేటాయింపు జరిపినందుకు మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇందులో అత్యంత కీలకమైన శాఖలు, ప్రాధాన్యమైన వర్గాల ప్రజలు ఉన్న ప్రాంతాలకు కేటాయింపులు జరపడం అంటే గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన ప్రజలకు కేటాయింపులు జరిపినందుకు మరొకసారి ధన్యవాదాలు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు ముగిసినా కూడా మనకు ఉన్న పరిపాలన వ్యవస్థలో ఏ గొప్ప పాలకుడు చెయ్యని సాహసం మన గౌరవ ముఖ్యమంత్రి చేసి ఒక విప్లవాత్మకమైన, విజయవంతమైన, ఆదర్శవంతమైన పరిపాలన వ్యవస్థను మనకు చూపించడం జరిగింది. మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి అయిన మన జగన్మోహన్‌రెడ్డి గారు ఇంత ధైర్యంగా చేసినందుకు ఆయన్ను ఈ సభ ద్వారా ప్రతి ఒక్కరు అభినందించాలి. మన 75 సంవత్సరాల చరిత్రలో దేశస్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జిల్లాస్థాయిలో పరిపాలన వ్యవస్థను సమర్థవంతంగా ఏర్పాటు చేసుకోగలిగాం. 80వ దశకంలో మండల వ్యవస్థ వరకు వచ్చి పరిపాలన ఆగింది. అంతకు

మించి సాహసం చేసిన వ్యక్తి, శక్తి , ఆర్థిక వ్యవస్థ గురించి ఆలోచించే ధైర్యం ఇప్పటివరకు ఏ పాలకుడూ చెయ్యలేదు. అలాంటిది మన గౌరవ ముఖ్యమంత్రి మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి అయినా కూడా తనకు ఉన్న వాస్తవిక అనుభవం, పాత చరిత్రలోని అనుభవాలు, ప్రజల కష్టాలను గ్రహించి పరిపాలన వ్యవస్థను గ్రామస్థాయి వరకు తీసుకురావాలని విప్లవాత్మకమైన ఆలోచన చేశారు. ఎవరైనా సహజంగా కొత్తగా ఏదైనా వ్యవస్థను తీసుకురావాలంటే కాంట్రాక్ట్ బేసిస్ మీదో, లేదా టెంపరరీ వ్యవస్థను తీసుకువచ్చి ట్రయల్ వేస్తారు. అటువంటిది అత్యంత దృఢమైన నిర్ణయంతో పర్మినెంట్ సిస్టంలో ప్రభుత్వం ఒకేసారి సుమారు 1,25,000 గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని, సుమారు 2,50,000మంది వాలంటీర్లను నియమించడం జరిగింది. ఒక్కొక్క సచివాలయానికి సుమారు 12 మంది అధికారులు, దాదాపు 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను తీసుకురావడం జరిగింది.

మ.1.30

అధ్యక్షా, ఈరోజు దేశ జనాభాలో 60 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత ఛాలెంజ్‌తో కూడుకున్నవి వ్యవసాయం దాని అనుబంధ రంగాలు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సేవలు అన్నీ గ్రామీణ ప్రాంతాల్లో ఉండేందుకు అగ్రికల్చరల్ అసిస్టెంట్ పోస్టు, పౌల్ట్రీ, వెటర్నరీ లేదా యానిమల్ హజ్బెండరీ, శాంతి భద్రతలకు సంబంధించిన పోలీసు, ఫిషరీస్‌కు సంబంధించిన ఫిషరీస్ అసిస్టెంట్, భూపరిపాలన సేవలు, పంచాయతీరాజ్ సేవలు, వివిధ శాఖలకు సంబంధించి ఒక పర్మినెంట్ ఉద్యోగిని గ్రామీణ వాతావరణంలో నియమించాలన్న సాహసోపేతమైన నిర్ణయం గౌరవ ముఖ్యమంత్రి తీసుకుని ఈ నాలుగు సంవత్సరాలలో విజయం సాధించి చూపారు. (బెల్) వివిధ సేవలకు గాను సుమారు రూ.3,857 కోట్లు కేటాయించినందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. 553 సేవలను రాష్ట్ర ప్రజలకు గడప గడపకు తీసుకు వెళ్లిన ఘనత మన ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. సుమారు 336 సేవలు ఉచితంగా ఇస్తూ మిగితావి నామినల్ ఫీజుతో అందిస్తున్నారు.

MR.SPEAKER: Please wind up.

శ్రీ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) (SRI PUPPALA SRINIVASARAO)(VASU BABU): అధ్యక్షా, ప్రతి గ్రామంలో అభివృద్ధి అని చెబుతారు గానీ గతంలో ఏ ప్రభుత్వమూ అభివృద్ధి చేయలేదు. వాస్తవానికి మన అభివృద్ధి గ్రామాల్లో ఉంది. గతంలో నేను సర్పంచ్‌గా పనిచేశాను. కనీసం కూర్చోడానికి కూడా అవకాశం లేని బిల్డింగులు ఉండేవి. కనీసం రిపేర్ చేయించుకోడానికి డబ్బులు కూడా పంచాయతీకి ఉండేవి కావు. కానీ ఈరోజు ప్రతి గ్రామంలో కొత్తగా రెండు మూడు

సచివాలయాలు వచ్చాయి. రూ.40 లక్షల వ్యయంతో అక్కడ సచివాలయాలు కట్టించారు. RBKలు కట్టించారు. ఆరోగ్యానికి సంబంధించి వెల్‌నెస్ సెంటర్లు కట్టించారు. (బెల్) గతంలో మెటీరియల్ కాంపోనెంట్ డబ్బులన్నీ నీరు-చెట్టు పథకంలో పెట్టిన డబ్బులు ఏ రకంగా పక్కదారి పట్టాయో చూశాం. గ్రామంలో ఇన్ని ఆఫీసులు రావడానికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు. RWS శాఖకు చక్కటి కేటాయింపులు ఇచ్చి ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఇవ్వాలనే ఆలోచన చేశారు. వృద్ధులకు పింఛను గతంలో కేవలం రూ.1,000లు ఉంటే ఈ ప్రభుత్వంలో రూ.2750లకి పెంచి కేటాయింపులు చేయడం, మహిళలకు ఇచ్చే చేయూత, మూడో విడతలో ఇచ్చే ఆసరా వీటన్నింటికీ ఈ రాష్ట్రంలో ఏ పాలకుడూ చేయని విధంగా గొప్ప కేటాయింపులు ఇచ్చారు. థాంక్యూ.

శ్రీ బూడి ముత్యాల నాయుడు (SRI BUDI MUTHYALA NAIDU) (DEPUTY CHIEF MINISTER (PANCHAYATRAJ AND RURAL DEVELOPMENT)ः అధ్యక్షా, డిమాండ్ నెం.XXXI కి సంబంధించి సభ్యులు చెప్పిందంతా నోట్ చేసుకున్నాను. రూ.12,219,27,80,000 డిమాండ్ నం.XXXI ని ఆమోదించాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Demand No.XXXII మీద శ్రీ పెట్ల ఉమా శంకర్ గణేశ్ మాట్లాడతారు.

శ్రీ పెట్ల ఉమాశంకర్ గణేశ్ (SRI PETLA UMA SANKAR GANESH)(నర్సీపట్నం): అధ్యక్షా, పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంటుకి సంబంధించిన డిమాండ్స్ మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యంగా గ్రామ/వార్డు సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థ మీద ఈ సందర్భంగా మాట్లాడతాను. ఆనాడు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డిగారు గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థని తీసుకుని వస్తానని మాట ఇచ్చి అధికారంలోకి రాగానే దేశంలో ఇప్పటివరకూ ఎక్కడా లేని విధంగా జగనన్న ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ, గ్రామ/వార్డు వాలంటరీ వ్యవస్థని తేవడం జరిగింది. ముఖ్యంగా అవినీతికి, వివక్షకు తావివ్వకూడదని, పరిపాలన ప్రజలకు చేరువ కావాలనే ప్రధాన ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టడం జరిగింది. 2019, అక్టోబర్, 2వ తేదీ మహాత్మాగాంధీ జయంతి రోజున గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ప్రతి 2000 జనాభాకు ఒక సచివాలయం ఏర్పాటు చేసి అందులో 10 మంది ప్రభుత్వ ఉద్యోగులను నియమించారు. ముఖ్యంగా ఆరోజు పాదయాత్రలో బహిరంగ సభలో మాట్లాడుతూ గ్రామాల్లో పింఛను మంజూరు చేయాలన్నా లంచం, రేషన్ కార్డు కావాలన్నా, మరుగుదొడ్లు కావాలన్నా లంచం, ఇల్లు కావాలన్నా లంచం, ఏది కావాలన్నా లంచం, లంచం లేనిదే ఏ పనీ జరగని పరిస్థితి గ్రామాల్లో

కనిపిస్తుందని ఆ దేవుని దయవలన మీ అందరి ఆశీస్సులతో అధికారంలోకి రాగానే మొత్తం ఈ వ్యవస్థని మారుస్తామని హామీ ఇచ్చారు. ఆ విధంగానే ఈరోజు గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. పథకాలను పేదల ఇంటి గుమ్మం ముందుకు తీసుకువెళ్లేలా ప్రజలు కాళ్లరిగేలా ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగే పని లేకుండా గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు.

రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాల్లో 15,000 పైగా సచివాలయాలను ఏర్పాటు చేశారు. ఇందులో గ్రామ సచివాలయాలు 11,162, వార్డు సచివాలయాలు 3,842 ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రామ/వార్డు సచివాలయాల్లో సుమారు 1,35,000 మందికి పైగా ఉద్యోగులను నియమించారు. ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒకేసారి అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారిదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఒకటి కాదు రెండు కాదు 35 ప్రభుత్వ శాఖలకు చెందిన 540 పైగా సేవలను అందిస్తున్న అద్భుతమైన వ్యవస్థగా సచివాలయ వ్యవస్థని రూపొందించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారిది. అయితే ఈరోజు చాలా సచివాలయాల్లో ఆధార్ సెంటర్లను పెట్టడం జరిగింది. అదే విధంగా స్కూల్స్, కాలేజీల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఆధార్ సేవలను అందిస్తున్నారు. ముఖ్యంగా ప్రతి సోమవారం జిల్లా కార్యాలయంలో, డివిజన్ కార్యాలయాల్లో, మండల కార్యాలయాల్లో స్పందన కార్యక్రమం జరుగుతోంది. గ్రామ/వార్డు సచివాలయాల్లో ప్రతి రోజూ మధ్యాహ్నం 3 గం.ల నుంచి 5 గం.ల వరకు స్పందన కార్యక్రమం జరుగుతున్న సంగతి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గతంలో మ్యారేజీ సర్టిఫికేట్ కావాలంటే రిజిస్ట్రార్ ఆఫీసులో తీసుకునే వాళ్లం. కానీ ఇప్పుడు సచివాలయ పరిధిలో జరిగిన వివాహాలకు అక్కడే మ్యారేజీ సర్టిఫికేట్ ఇస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమంపై ప్రతి రోజూ సచివాలయంలో మహిళా పోలీసు పర్యవేక్షణ చేస్తారు. సంక్షేమ పథకం ఏదైనా సరే పక్కాగా ఇంటికి వెళ్లి అందించే వ్యవస్థగా గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థలు అద్భుతాలు సృష్టించాయి. 7, 8 దశాబ్దాల క్రితం మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం ఇప్పుడు అక్షరాలా పల్లెల్లో వెల్లివిరుస్తోందంటే దానికి కారణం గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకు వచ్చిన ఈ గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించడం వలన గౌరవ ముఖ్యమంత్రి గారు నవశకానికి నాంది పలికారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

గ్రామ/వార్డు వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని ఆనాడు పాదయాత్రలో చెప్పారు. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ని ఏర్పాటు చేస్తామని ఏదైతే మాటిచ్చారో ఆ మాట ప్రకారం గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రామ/వార్డు వాలంటీర్ వ్యవస్థను తీసుకుని రావడం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగష్టు, 15వ తేదీ, 2019న గాంధీజీ కలలు గన్న వాలంటీర్ వ్యవస్థను ప్రారంభించారు. ప్రతీ గ్రామంలో

ప్రతి 50 ఇళ్లకు ఒక వార్డు వాలంటీర్, ప్రతి పట్టణంలో కూడా ప్రతి 100 ఇళ్లకు ఒక గ్రామ వాలంటీర్‌ను నియమించారు. రాష్ట్రంలో గ్రామ వాలంటీర్లను సుమారు 2,64,000 కి పైగా నియమించి ప్రజలకు సేవలను ప్రతి ఇంటి గుమ్మం ముందుకు తీసుకువచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని ఒక వినూత్నమైన వ్యవస్థకు గౌరవ ముఖ్యమంత్రి గారు అంకురార్పణ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తీసుకువచ్చిన గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థను వాలంటీర్ వ్యవస్థకి అనుసంధానం చేస్తూ వాలంటీర్లతో పాలనాద్భుతాలను గౌరవ ముఖ్యమంత్రి గారు సృష్టించారు. ఈ వ్యవస్థలో గొప్పతనాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాదు యావత్ భారతదేశానికీ చాటిచెప్పారు.

అధ్యక్షా, గతంలో పింఛను తీసుకోవాలంటే పింఛనుదారులు పంచాయతీ ఆఫీసు దగ్గర రోజంతా ఉండేవారు. కానీ ఈరోజు వాలంటరీ వ్యవస్థ వచ్చిన తరువాత ప్రతి నెల 1వ తేదీన సూర్యోదయానికి ముందే ప్రతి ఇంటికీ వెళ్లి తలుపుతట్టి వాలంటీర్లు పింఛను ఇస్తున్న విషయం ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఆనాడు కరోనా మహమ్మారి సమయంలో కూడా (బెల్)....

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః దయచేసి ముగించండి.

శ్రీ పెట్ల ఉమాశంకర్ గణేశ్ (SRI PETLA UMASANKAR GANESH)ః అధ్యక్షా, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే పార్టీలు చూడకుండా, రాజకీయాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు మరో 30 సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలని ఈ రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారు. ధన్యవాదాలు.

మ.1.40

MR.SPEAKER: Dy. Chief Minister for Panchayat Raj & Rural Development..

శ్రీ బూడి ముత్యాల నాయుడు (SRI BUDI MUTHYALA NAIDU) (DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT)ः అధ్యక్షా, గౌరవ సభ్యులు రూరల్ డెవెలప్‌మెంట్ డిమాండ్స్ పైన విశదంగా చెప్పారు. ముఖ్యమంత్రిగారు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పట్ల ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని వారు చెప్పారు. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారు. సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది, గ్రామ వాలంటీర్ల ద్వారా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను ప్రజల

ముంగిటకు తీసుకుపోతున్నాం. క్షేత్రస్థాయిలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ కార్యక్రమాల అమలు జరుగుతుందనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జ్యోతుల చంటిబాబు (SRI JYOTHULA CHANTI BABU)(జగ్గంపేట): ధన్యవాదాలు అధ్యక్షా, నాకు ఎండోమెంట్స్ డిమాండ్స్ సబ్జెక్ట్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం. బడ్జెట్ కేటాయింపులు ఆమోదయోగ్యంగా ఉన్నాయి. సుమారు రూ.232,88,74,000కోట్లు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఉండే విధంగా ప్రజల్లో ఆధ్యాత్మికత పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉప ముఖ్యమంత్రివర్యులను కోరుతున్నాను.

ప్రత్యేకించి ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. ఎండోమెంట్స్ భూములే కాకుండా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఎప్పుడో బ్రిటీష్ కాలంనాడు ఉన్న చుక్కల భూములను డాట్ ల్యాండ్స్ అంటున్నారు, వాటితో పాటు భూదానోద్యమ భూములున్నాయి. ముఖ్యంగా ల్యాండ్ రెవెన్యూకు సంబంధించి నిన్న సభలో తాము క్వశ్చన్ రైజ్ చేసినప్పుడు ఏ భూమి అయినా సరే, 12సంవత్సరాలుగా ఎవరి పేరుమీదనైనా హక్కులుంటే, ఆ భూమిని వాళ్లే స్వాధీనం చేసుకోవచ్చనే విధంగా ఇదివరకే ఉన్న చట్టానికి సవరణ తీసుకువచ్చినట్టుగా తెలిసింది. అందునిమిత్తం నిన్న సభలో చర్చ కూడా జరిగింది.

ఏది ఏమైనా ఈరోజు ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చింది. దేశంలోనే చాలా గొప్ప వ్యవస్థ మన రాష్ట్రంలో ఉండటం గర్వకారణం. గౌరవ ముఖ్యమంత్రివర్యులు చాలా నిశితంగా ఆలోచించి సచివాలయ వ్యవస్థను మన రాష్ట్రంలో ఏర్పాటుచేసి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో విలేజ్ సర్వేయర్‌ను ప్రభుత్వం నియమించింది. మా జగ్గంపేట నియోజకవర్గంలో సుమారు 88 గ్రామ సచివాలయాల్లో 88మంది గ్రామ రెవెన్యూ సర్వేయర్లు పనిచేస్తున్నారు. రెవెన్యూ సిబ్బందిని ఉపయోగించుకుని రెవెన్యూ శాఖకు చెందిన జిల్లా అధికారులతో కోఆర్డినేట్ చేసుకుని క్షేత్రస్థాయిలో సర్వే చేయిస్తే చాలా భూములు బయటకు వస్తాయి. ఉదాహరణకు జగ్గంపేట నియోజకవర్గంలోనే సుమారు వందలాది ఎకరాల ఎండోమెంట్స్ ల్యాండ్స్, అసైన్డ్ ల్యాండ్స్, భూదాన ల్యాండ్స్, డీకేటీ పట్టాల్యాండ్స్, ముఖ్యంగా గవర్నమెంట్ ల్యాండ్స్ అన్యాక్రాంతమైనాయి. భూమి ఆక్రమించిన యజమానులు, వారి వారసులు రెండు, మూడు తరాలుగా ఆర్ఎస్ఆర్ రికార్డ్స్ (Re-settlement Revenue Records) ట్యాంపరింగ్ చేసి భూములు ఆక్రమించుకున్నవారు వారి వారసులకు ధారాదత్తం చేశారు. ల్యాండ్ రెవెన్యూకు సంబంధించిన ప్రక్షాళన చేయడమంటే చాలా

క్లిష్టతరమైన సమస్యే అయినప్పటికీ కానీ పారదర్శకంగా పాలన నడుపుతున్న ప్రభుత్వం మీద ఉన్న నమ్మకంతో ఎవరైతే సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో మా నియోజకవర్గంలో నన్ను అప్రోచ్ అవుతున్నారు. సదరు సమస్యను గౌరవ ముఖ్యమంత్రి వర్యుల దృష్టికి తీసుకువెళ్లి, అందుకు సంబంధించి ఏదేని కమిటీ లేదా సంస్కరణలు తీసుకువచ్చి చట్టం చేయడానికి గల అవకాశాలపై శాసనసభలో ప్రస్తావిస్తే చాలా మందికి ప్రయోజనం చేకూరుతుందనే అభిప్రాయాన్ని మా ప్రాంత ప్రజలు వెలిబుచ్చారు. అందునిమిత్తం మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తూ సదరు సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను. అవకాశం ఇచ్చిన మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నమస్కారాలు, అధ్యక్ష.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (DEPUTY CHIEF MINISTER (ENDOWMENTS)): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన అంశాలకు సంబంధించి కొన్ని న్యాయపరమైన ఇబ్బందులు ఉండటం వలన Endowments Tribunal ఏర్పాటుచేసి భూములకు సంబంధించిన సమస్యలను క్లియర్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ట్రైబ్యునల్‌కు సంబంధించిన క్యాడర్ స్ట్రెంగ్త్ విషయంలో చట్ట సవరణ కూడా ప్రభుత్వం చేస్తోంది. గౌరవ సభ్యులు చెప్పిన అంశాలైన ఎండోమెంట్స్ భూముల విషయంలో తప్పనిసరిగా చర్యలు తీసుకుని భూములను ప్రభుత్వం కాపాడుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి (SRI MANUGUNTA MAHIDHAR REDDY)(కందుకూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. ఎండోమెంట్స్‌కు సంబంధించి ప్రధానంగా ఉప ముఖ్యమంత్రి గారి దృష్టికి మీద్వారా ఒక అంశాన్ని తీసుకురాదలిచాను. అనేక పట్టా భూములు ముఖ్యంగా రైతుల సొంత పట్టాభూములను, గ్రామాలను కూడా ఎండోమెంట్స్ భూముల క్రింద తప్పుగా నమోదుచేసినందువల్ల గత మూడు సంవత్సరాల నుంచి సదరు సమస్యలు పరిష్కారంకాక అనేక ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. ఈ విషయంలో ఉప ముఖ్యమంత్రి గారు దృష్టి సారించి సమస్య సత్వర పరిష్కారానికి కృషి చేయవలసిందిగా కోరుతున్నాను.

రెండవ అంశం ఎండోమెంట్స్ ట్రైబ్యునల్‌ను ఏర్పాటుచేశాం, ట్రైబ్యునల్ ద్వారా సమస్యలను పరిష్కరిస్తాం, దేవస్థానం భూములను కాపాడతామని వారు చెబుతున్నారు. కానీ ఎండోమెంట్స్ ట్రైబ్యునల్ ద్వారా ఇప్పటి వరకు నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాలకు సంబంధించి ఎన్ని కేసులను ప్రభుత్వం ఫైనలైజ్ చేయగలిగింది, మూడు జిల్లాలకు సంబంధించి ప్రభుత్వం అపాయింట్ చేసిన Legal Cellలో లా అధికారులు ఎవరైతే ఉన్నారో వారు సక్రమంగా విధి నిర్వహణలో పాలుపంచుకోవడంలేదు. ప్రభుత్వం efficient people ను పక్కనబెట్టి కేవలం ఏ ఒక్క కేసుకు కూడా

అటెండ్‌కాని వాళ్లను నియమించింది. పెండింగ్‌లో ఉన్న 4,000కేసులకు గానూ కేవలం 44కేసులనే ప్రభుత్వం ట్రైబ్యునల్ ద్వారా పరిష్కరించిందనే సమాచారం ఉంది. ట్రైబ్యునల్ పనితనాన్ని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రత్యేకమైన విధానం ఉందా?

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (DEPUTY CHIEF MINISTER (ENDOWMENTS): అధ్యక్షా, ఎండోమెంట్స్ ట్రైబ్యునల్‌కు సంబంధించి పూర్తిస్థాయిలో క్యాడర్ స్రెంగ్త్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భూములకు సంబంధించిన లావాదేవీలు ఏవైతే పెండింగ్‌లో ఉన్నాయో వాటిని త్వరితగతిన ప్రభుత్వం పరిష్కరిస్తుంది. అన్ని అడ్డంకులను తొలగించి up-to-date చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గౌరవ సభ్యులు చెప్పినట్టుగా 22–A (1) (c) క్రింద ఉన్న ఎండోమెంట్స్ భూములను రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉంచడం జరిగింది. అవన్నీ ఒక సర్వే నంబర్లో ఉన్న సబ్ డివిజన్‌కు చెందిన భూములను ఉంచడం జరిగింది. గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశంలో తప్పనిసరిగా పరిశీలించి తగు న్యాయమైన నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి (SRI MANUGUNTA MAHIDHAR REDDY): రెండు సంవత్సరాలైంది సార్.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (DEPUTY CHIEF MINISTER (ENDOWMENTS): గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశం ఎండోమెంట్స్ ట్రైబ్యునల్ పరిధిలోనిది. ట్రైబ్యునల్ ద్వారా త్వరితగతిన సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి.

MR.SPEAKER: Demands on Forests, Science and Technology... Smt U. Sridevi.

డా.ఉండవల్లి శ్రీదేవి (DR.UNDAVALLI SRIDEVI) (తాడికొండ): ధన్యవాదాలు, అధ్యక్షా. ఈరోజు అటవీ, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పర్యావరణం కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.685,49,56,000 గౌరవ మంత్రివర్యులు కేటాయింపు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు మనం అటవీ శాఖకు సంబంధించి ఎంతో ప్రాధాన్యతనిస్తున్నాం. అడవులను కాపాడుకోవలసిన బాధ్యత మనకు ఉంది. భారతదేశంలో అడవులు 33శాతం వరకు ఉండాల్సి ఉండగా 21శాతం మేర మాత్రమే మన దేశంలో అడవులు ఉన్నాయి. ముఖ్యంగా మన రాష్ట్రంలో 17శాతం వరకు అడవులున్నాయి. మన సంస్కృతిలో భిన్న మతాలు, ఆచారాల కలయిక ఉంది కనుక మనం చెట్లకు అడవులకు చాలా ప్రాధాన్యతనిచ్చాం.

అధ్యక్షా, హిందూమతంలో మర్రి చెట్టు, రావి చెట్టును పూజిస్తాం. రావి చెట్టు అంటే త్రిమూర్తుల కలయిక, అందులో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఉంటారని అంటారు. అందువల్లే అందరూ రావిచెట్టును పూజిస్తారు. మర్రి చెట్లు అయితే త్రిమూర్తుల కలయిక. ఎవరికైతే సంతానం కల్గదో వాళ్లు ఆ చెట్టు చుట్టూ తిరుగుతారు. వేప చెట్టు అంటే అమ్మవారు అని అంటారు. ఎవరికైనా చికెన్‌పాక్స్ వస్తే వాళ్లు మొదటగా రికవర్ కావడానికి వేపాకు నీటితో స్నానం చేస్తారు. మామిడి చెట్టు విషయానికొస్తే, మన ఇంటిలో జరిగే శుభకార్యాలకు, పండుగలకు మామిడి ఆకుల తోరణంతో ఇంటిని అలంకరించుకుంటాం.

అదే విధంగా బౌద్ధ మతంలో గౌతమ బుద్ధుడికి జ్ఞానోదయం అయింది రావి చెట్టు క్రిందే అని మనకు ఇక్కడ సిగ్నిఫికెన్స్ ఉంది. క్రైస్తవ మతంలో చూస్తే వెలుగు, ఆకాశాన్ని సృష్టించిన తరవాత దేవుడు జీవం ఉన్న చెట్టును సృష్టించాడని చెప్పాలి. ఇస్లామ్ మతంలోనైతే It's an act of charity. అంటే ఎవరైనా మొక్కలు నాటితే తద్వారా వచ్చే ఫలాలు 20సంవత్సరాల తరవాత వస్తాయి. ఫలాలు తినేవాళ్లు ఆస్వాదించి మొక్కలు నాటిన వాళ్లకు కృతజ్ఞతలు చెబుతారు.

''**వృక్షో రక్షతి రక్షితః**'' అని మనమంతా అనుకుంటాం. అంటే వృక్షాలు బాగుంటే మనమందరం బాగున్నట్లుగా అర్థం. అందువల్ల concrete jungleను మనం అరికట్టాలి. ఎందుకంటే మన దగ్గర పచ్చదనం శాతం తగ్గిన కారణంగా అపార్ట్‌మెంట్ కల్చర్, కమర్షియల్ కల్చర్ వచ్చింది. తద్వారా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి, గ్లోబల్ వార్మింగ్ వస్తుంది. దానివల్ల అకాల వర్షాలు, అతివృష్టి, అనావృష్టి, ఇవన్నీ జరగడం వల్ల పెనుప్రమాదాలు సంభవిస్తుంటాయి. కనుక మనం చెట్లను పెంచకపోతే విశ్వమంతా సర్వనాశనమయ్యే ప్రమాదం ఉంది. కనుక పర్యావరణాన్ని మనం పరిరక్షించుకోవాలి. అది మనందరి బాధ్యత. అదే విధంగా మనకు చెట్ల వల్ల చాలా లాభాలున్నాయి. చెట్లు పగలు కార్బన్‌డయాక్సైడ్ తీసుకుని మనకు ఆక్సిజన్ అందిస్తాయి. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో మనమంతా ఆక్సిజన్ కొరకు ఎంతో కష్టపడ్డాం. ఉదాహరణకు ఒక ఎకరంలో మనం చెట్లను నాటితే 18మందికి సంవత్సరం మొత్తం ఆక్సిజన్ అందించడమే కాకుండా almost 1.70 కేజీల pollutantsను కూడా absorb చేస్తుంది. కనుక ఎప్పుడైనా వరదలు సంభవించినప్పుడు soil erosion ను అరికట్టాలంటే మనం చెట్లను నాటాలి.

మ.1.50

There is a proverb so called, "A pond is equal to ten wells and a reservoir is equal to ten ponds. A son is equal to ten reservoirs, whereas a tree is equal to ten sons" పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు. కనుక మనమంతా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి. మొక్కే కదా,

చెట్టే కదా అని పీకేస్తే ఏమీ కాదులే అని చాలామంది అనుకుంటారు. కానీ, ఆ మొక్కను పీకేస్తే మన పీకను ఎవరూ కోయలేరు గానీ మన పీకను మనమే కోసుకున్నట్లు లెక్క. ఎందుకంటే చెట్లు లేకపోవడం వల్ల మనకు ఆక్సిజన్ తగ్గుతుంది. మన ఇంట్లో తలుపులు, కిటికీలు ఓపెన్ చేసినపుడు పచ్చదనం కనిపిస్తే మన మనసులో ఉన్న అలజడి, ఆందోళన అన్నీ తొలగిపోతాయి. Temple University in Philadelphia have done a study. గ్రామీణ ప్రాంతాల్లో చెట్లు ఎక్కువగా ఉండడం వల్ల అక్కడ నివసించే వారి మానసిక భావనలు మంచిగా ఉండి శాంతిభద్రతలు బాగుంటాయని చెబుతారు. పట్టణ ప్రాంతాల్లో చెట్లు తక్కువగా ఉంటాయి కాబట్టి అక్కడ ఎక్కువ మర్డర్లు, ఇల్లీగల్ వ్యవహారాలు ఎక్కువగా జరుగుతాయి. చెట్లు బాగా పెంచగలిగి పర్యావరణం కాపాడుకుంటే మనమంతా కూడా బాగుంటాము. "You give – I give" అని ఒక మంచి proverb కూడా ఉంది. మనం చెట్లకు కార్బన్ డయాక్సైడ్ ఇస్తే అవి మనకు తిరిగి ఆక్సిజన్ ఇస్తాయి. నేడు మన రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ కోసం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు జగనన్న పచ్చతోరణం వంటి చాలా మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రం మొత్తం మీద దాదాపు 20కోట్లకు పైగా మొక్కలు నాటడం జరుగుతోంది. Green covering is more than 1687 sq.Km. ప్రజలనే కాదు, పర్యావరణాన్ని కూడా ఆత్మీయంగా మన స్వంత బిడ్డలాగా చూసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారు. అందుకే మన ప్రభుత్వాన్ని సంక్షేమ రాజ్యంగా, గత ప్రభుత్వాన్ని సంక్షోభ రాజ్యంగా, క్షామ రాజ్యంగా చెప్పవచ్చు. కరవుకాటకాలు గత ప్రభుత్వంలో మనమంతా చూశాము. అటవీ విస్తరణ మన రాష్ట్రంలో నేడు ఎంత పెరిగిందో మనందరికీ తెలుసు. Online based management platform also has been implemented. కాలుష్యాన్ని అరికట్టి పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉంది. Osmosis and Transportation గురించి మనమంతా 10వ తరగతిలో చదువుకున్నాము.

అధ్యక్షా, నేడు చెట్లను రక్షించే బాధ్యతను గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి అప్పగించి ప్రతి చెట్టు చుట్టూ ట్రీ గార్డ్‌ను ఏర్పాటు చేయడం కోసం నిధులను కూడా మన ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. చెట్లు మనకు ఎంత ఉపయోగమో ఇంతకుముందు చెప్పడం జరిగింది. Green belt from 17 percent to 23 percent has been achieved in Andhra Pradesh. I am so glad to say that this kind of environment has been created by Y.S.Jaganmohan Reddy garu with Jagananna Pacha Thoranam. Thank you so much.

డా.పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి (DR.PEDDIREDDI RAMACHANDRAREDDY) (MINISTER FOR ENERGY, FORESTS, ENVIRONMENT, SCIENCE AND

TECHNOLOGY): అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి ఉండవల్లి శ్రీదేవి గారు మా శాఖ ద్వారా అమలుచేస్తోన్న సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భౌగోళిక ప్రాంతం 1,62,968 చదరపు కిలోమీటర్లని India State Forest Report, 2019 తెలియజేస్తోంది. మన రాష్ట్రంలో నమోదైన అటవీ ప్రాంతం 37,158 చదరపు కిలోమీటర్లు. ఇది మన రాష్ట్ర భౌగోళిక ప్రాంతంలో దాదాపు 23శాతం. అటవీ ప్రాంతం వెలుపల మనం అభివృద్ధి చేసిన పచ్చదనం 3శాతం. ఈ గణాంకాలు India State Forest Report, 2019 లో ఉన్నాయి. మన రాష్ట్రం సుసంపన్నమైన జీవన విధానం కలిగి ఉంది. మన రాష్ట్రంలో 13 వన్యప్రాణుల అభయారణ్యాలు, 3 జాతీయ పార్కులు, 3 జంతు ప్రదర్శన శాలలు, ఒక టైగర్ రిజర్వ్ పార్కు, ఒక ఎలిఫెంట్ రిజర్వ్ పార్కు ఉన్నాయి.

అధ్యక్షా, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత జగనన్న పచ్చతోరణం పథకం ద్వారా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. Compensatory Afforestation Fund Management and Planning Authority (CAMPA), Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme (MGNREGS) మొదలైన కేంద్రప్రభుత్వ నిధులతో పెద్దఎత్తున ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టాము. India State Forest Report, 2021 ప్రకారం అటవీ విస్తీర్ణం 646.9 చదరపు కిలోమీటర్లు పెరిగింది. ఈ విషయంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది. 2023-24లో పెద్దఎత్తున చేపట్టే కార్యక్రమాల్లో ప్రధానంగా నగర వనాలు అనే కార్యక్రమం ఉంది. పచ్చదనం, ఆహ్లాదకరం, మంచి ఆరోగ్యాన్ని పెంచేందుకు నగర, పట్టణ ప్రాంతాల పరిధిలో ఖాళీగా ఉన్న భూముల్లో నగరవనాలను అభివృద్ధి చేస్తున్నాము. 2023-24 సంవత్సరానికి ఈ పథకం క్రింద రూ.16కోట్లతో 23 ప్రదేశాల్లో నగరవనాలు, టెంపుల్ ఎకో పార్కులను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించడం జరిగింది.

అధ్యక్షా, మిశ్రమ ప్లాంటేషన్ అంటే 260 చదరపు కిలోమీటర్ల అవెన్యూ ప్లాంటేషన్, 13లక్షల మొక్కలు 2023-24 సంవత్సరంలో పెంచాలని నిర్ణయించడం జరిగింది. ఇప్పటికే రూ.1650కోట్లతో ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు జిల్లా, మండల స్థాయిలో జగనన్న పచ్చతోరణం కార్యక్రమాలన్నీ కూడా జరుపుకోవాలని ప్రతిపాదించడం జరిగింది. నేషనల్ గ్రీన్ ఇండియా మిషన్ ద్వారా ఉపాధి కల్పించడానికి 1656 హెక్టార్లలో ప్లాంటేషన్ కార్యక్రమం, 2,124 హెక్టార్లలో అడ్వాన్స్‌డ్ కార్యక్రమాలను నిర్వహించడం, ఇప్పటికే పెంచిన మొక్కల నిర్వహణకు గాను మొత్తం రూ.26.42కోట్లు ఖర్చుచేయడం జరుగుతోంది.

అధ్యక్షా, CAMPA ద్వారా అటవీయేతర అవసరాలకు అటవీ భూములు ఇచ్చి ఉంటాము. ఆ అటవీయేతర అవసరాలకు బదులుగా వేస్ట్‌ల్యాండ్‌ను అభివృద్ధి చేయడం కోసం రాష్ట్రంలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నాము. 2014 నుంచి 2023 వరకూ 52,920 హెక్టార్ల విస్తీర్ణం పెంచడం జరిగింది.

అధ్యక్షా, ప్రపంచంలో ఎక్కడా దొరకని విధంగా మన రాష్ట్రంలోనే ఎర్రచందనం లభ్యమవుతోంది. మన రాష్ట్రంలో ఎర్రచందనం సంరక్షణ కోసం కూడా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అనేక చర్యలు చేపట్టాము. 86 బేస్ క్యాంపులను, 50 చెక్‌పోస్టులను, నాలుగు డివిజన్లలో బోట్ పార్టీలను, రెండు డాగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశాము. అటవీ సిబ్బందికి ఆయుధాలను కూడా అందించడం జరిగింది. డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా వ్యవస్థను పటిష్టంగా అమలు చేస్తున్నాము. Anti Smuggling Task Forceను కూడా ఏర్పాటు చేశాము. ఎర్ర చందనం సంరక్షణ పథకాలను కూడా అమలు చేస్తున్నాము. ఈ మధ్య రికవర్ చేసిన 5,176 టన్నుల ఎర్రచందనాన్ని వేలం వేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దానిలో భాగంగానే తేది.22.02.2023నాడు 417.67 టన్నుల ఎర్రచందనానికి సంబంధించి 23 లాట్స్‌కు గాను, 17 లాట్స్‌కు వేలం నిర్వహించాము. దీని ద్వారా ప్రభుత్వానికి రూ.170కోట్ల ఆదాయం వచ్చింది. ఆదాయ వనరులను పెంచుకోవడమే కాకుండా పచ్చదనం, పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యానికి అనుకూలించే విధంగా నేడు ఆంధ్రప్రదేశ్‌లో అటవీశాఖ అనేక కార్యక్రమాలను చేపడుతోందని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

మ.2.00

SRI MEKAPATI VIKRAM REDDY (ATMAKUR): Hon'ble Speaker Sir, Hon'ble Chief Minister Sri Y.S.Jaganmohan Reddy garu and the people of Atmakur thank you for giving me this opportunity to speak in this August House.

Firstly, I would like to congratulate our Hon'ble Chief Minister for a forward looking and inclusive budget striking a perfect balance between welfare, development and social justice for guiding the administration on the path of reforms which have enabled the state to be a top performer in Ease of Doing Business consistently year on year. Achieving the growth rate of 11.23 percent in 2021-22 which has been one of the highest in the country even during the deadly 2nd wave of COVID was sweeping the nation. His formidable leadership under which our state has successfully concluded the 2-day Global Investors Summit, 2023 which stood as a testimony of the investors' confidence in the leadership of our Hon'ble Chief Minister.

Hon'ble Chief Minister spearheaded the signing of 352 MoUs worth over Rs.13lakh Crores investments with a potential to employ over six lakh people. In this context, I want to draw the attention of the members of this House to a key report given by the Department for Promotion of Industry and Internal Trade (DPIIT), the indicator we should all look at as called Industrial Entrepreneur Memorandum.

Sir, this metric has two parts, part-A covers, investment intention and part-B covers the commencement of commercial production and captures actual data. We will be very proud to know, at Andhra Pradesh is the only state where the investment and production which has been actually commenced is higher than the investment which has been shown as intention.

In the year 2022-23, Andhra Pradesh has shown a record Rs.45,217Crores investment, unlike any other industrial states like Gujarat, Maharashtra and Uttar Pradesh. So this goes on to prove, our Hon'ble Chief Minister "Does more and says less". It is not out of place to mention, our Chief Minister has achieved 99 percent of what he committed in the manifesto prior to the election. With this mindset, I have no doubt that all the MoUs signed will be converted to investments.

Sir, In this regard I would like to draw a special attention to one of the greatest challenges which has been seen in the world. Climate changes, the policies of all developed countries are being rewritten with control of carbon emissions. In this regard, it is a proud moment to see Andhra Pradesh under the leadership of our Hon'ble Chief Minister is emerging as the national leader in renewable and green energy production. In this investors summit alone, a new record has been set. And overall 40 MoUs having a share of Rs.9.5lakh crore investments into green energy has been done. I request the Members of this House to applaud him for his foresight in creating renewable energy and green energy based future which is yet another sign of our Hon'ble Chief Minister's farsightedness.

(Thumping from the treasury benches)

Sir, I represent Atmakur, which is one of the most remote regions in this state. For a very long time, very little outcome based industries were there and high migration of people for better opportunities outside. But, the action taken under the leadership of our Hon'ble Chief Minister and late Sri Mekapati Goutham Reddy, I am proud to state that the following have been achieved in Atmakur which enabled its emergence as the Logistics and Industrial Hub.

Atmakur has two ports, one is Krishna Patnam Port and the second one is new port which is located in Ramayapatnam which is being actively taken up by this Government. Under the leadership of our Hon'ble Chief Minister, phase-I is expected to be completed by March of next year and there are three National Highways connecting Atmakur to Krishnapatnam, Ramayapatnam ports and the city of Nellore. There is also a new Railway line between Nadikudi and Srikalahasthi crossing around 3 mandals of Atmakur. The new Sangam Barrage under the name of late Sri

Mekapati Goutham Reddy Sangam Barrage was completed last year, thanks to our Hon'ble Chief Minister. There is an active intent to complete the High level Canal from Somasila, these projects with the lowest cost has reached the maximum number of people and this project has got a National award.

Sir, with regard to skill power, Atmakur has a healthy mix of primary, secondary, intermediate, and higher education facilities with presence of 416 schools, 13 Junior Colleges, 7 Degree colleges, 2 B.Ed colleges, 3 ITIs and 1 Engineering college.

Here, I would like to specifically mention our Hon'ble Chief Minister unwavering commitment towards 'Education for All'. His pioneering schemes have ensured highest ever enrolments in the schools of Atmakur. He often says, the wealth he is creating for the next generation is by educating them.

Hon'ble Speaker Sir, the education being provided to people who have been neglected so far is not only a gift, it is also their freedom. The freedom to choose their career, the freedom to transcend their past, and more importantly, the freedom to dream. Not just in school education, his emphasis on skill development has led to a skills lab being established in Atmakur Polytechnic College, which shall impart the much needed employment oriented and cross functional skills necessary in this competitive era.

Sir, all the above just go on to prove, how our Hon'ble Chief Minister is laying a strong foundation for the bright future of our children through his path-breaking initiatives.

Regarding Social infrastructure, our Hon'ble Chief Minister through his various programmes, the entire state is witnessing a revolution in social security and livelihood for all, through, Universal healthcare, Sanitation, RBKs, Grama / Ward Sachivalayams which have had a remarkable impact on people's lives irrespective of their caste, creed, gender, religion and political affiliation.

Sir, I would also like to inform the House, under the leadership of our Chief Minister and the vision of late Sri Mekapati Goutham Reddy, an MSME park has been initiated in Narampeta at Atmakur. With regard to this, the major infrastructure works are about to be completed and ready to receive Industries of various sizes.

Sir, with your permission, I would like to request the Hon'ble Chief Minister Sir and the Minister Sir for the following. Atmakur is ready now for a multi model logistics park and a large Industrial hub. Because of the major thrust on agriculture in Atmakur, it is also ready to implement a food processing industry in this area. So also I request Hon'ble Chief Minister sir to explore the possibility of having a sister city agreement signed with any of the Asian Countries or QUAD member country like Australia which shall have a strategic significance for India also puts Nellore on the global map with greater internal engagements and collaboration.

Sir in conclusion, I am grateful to you and the Hon'ble Chief Minister for giving me this opportunity to stand here today and speak about the aspirations of my people. I truly believe that it is only under the leadership of the Hon'ble Chief Minister that the state can achieve its true potential and I am confident that he shall consider my requests and take necessary steps for the development of Atmakur. Thank you Chief Minister Sir, thank you Speaker sir.

మ 2.10

శ్రీ అమర్‌నాథ్ గుడివాడ (SRI AMARNATH GUDIVADA) (MINISTER FOR INDUSTRIES, INVESTMENT, INFRASTRUCTURE, & COMMERCE; INFORMATION TECHNOLOGY): అధ్యక్షా, గౌరవ సభ్యులు విక్రమ్‌గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో జరుగుతున్న పారిశ్రామికాభివృద్ధి గురించి చాలా వివరంగా మాట్లాడారు. అదే విధంగా వారి ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్, మౌలిక వసతుల అభివృద్ధి గురించి, వాటితోపాటు మరి కొన్ని అంశాలు అడిగారు. వారు అడిగిన ప్రశ్నలన్నింటినీ నోట్ చేసుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని తెలియజేస్తూ, ఈ డిమాండ్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: Now, voting on Demands for Grants. The question is:

"That the Cut Motion No.07 is before the House".

DEMAND NO.XX- LABOUR, FACTORIES, BIOLERS & INSURANCE MEDICAL SERVICES

7. Sri K.Atchannaidu:

To reduce the allotment of Rs.795,80,30,000/- for Labour, Factories, Biolers & Insurance Medical Services by Rs.100/-

బిల్డింగ్ వర్కర్స్ ఫండ్ ద్వారా కార్మికులను ఆదుకోనందుకు నిరసనగా

Those who are for the Cut motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The motion is negatived and the Cut motion is lost.

MR.SPEAKER: The question is:

"That the Government be granted a sum not exceeding Rs.9,381,54,66,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs.12,219,27,87,000/- under Demand No. XXXI (31) – Panchayat Raj".

"That the Government be granted a sum not exceeding Rs.7,512,89,63,000/- under Demand No. XXXII (32) – Rural Development".

"That the Government be granted a sum not exceeding Rs.795,80,30,000/- under Demand No. XX (20) – Labour, Factories, Boilers & Insurance Medical Services."

"That the Government be granted a sum not exceeding Rs.232,88,74,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments".

"That the Government be granted a sum not exceeding Rs.685,49,56,000/- under Demand No. XXIX (29) – Forest, Science, Technology and Environment".

"That the Government be granted a sum not exceeding Rs.3,897,34,40,000/- under Demand No. XXXVI (36) – Industries & Commerce, Infrastructure and Investment".

"That the Government be granted a sum not exceeding Rs.117,92,20,000/- under Demand No. XXXVII (37) – Tourism, Art and Culture".

"That the Government be granted a sum not exceeding Rs.215,13,79,000/- under Demand No. XXXIX (39) – Information Technology, Electronics and Communications".

"That the Government be granted a sum not exceeding Rs.1,67,00,000/- under Demand No. XL (40) – Public Enterprises".

Those who are for the Demands, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Demands for Grants are granted.

IV. PRESENTATION OF SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2022-2023:

MR.SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations and Stamps on behalf of the Minister for Finance, Planning, Legislative Affairs, Commercial Taxes, Industries & Commerce and Information Technology to present the Supplementary Estimates of Expenditure for 2022-2023.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE, REGISTRATIONS AND STAMPS): Sir, on behalf of the Minister for Finance, Planning, Legislative Affairs, Commercial Taxes, Industries & Commerce and Information Technology, I beg to present:

"Detailed Second Batch of Supplementary Estimates thereof for 2022- 2023."

MR.SPEAKER: Supplementary Estimates of Expenditure for 2022-2023 are presented.

Now, I would like to make some announcements.

ANNOUNCEMENT – 1

"I am to announce to the House that in view of the Biennial Elections to the Andhra Pradesh Legislative Council by the MLAs 2023 scheduled to be held on Thursday, the 23rd March, 2023, the first floor of the Assembly building will be under the control of Election Commission of India. Therefore, entry to the first floor of the Legislative Assembly building is restricted. Ministers having rooms in the first floor are kindly requested to avoid the same on that day."

ANNOUNCEMENT – 2

"I am to announce to the House that I have received the following message from the Legislative Council. In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of the Business in the Andhra Pradesh Legislative Council, I return here with a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 19th March, 2023 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration. I also state that the Andhra Pradesh Legislative Council has passed the said Bills on 20th March, 2023 without any Amendments."

1. The Andhra Pradesh Dotted Lands (Updation in Re-Settlement Register) (Amendment) Bill, 2023.
2. The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2023.
3. The Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Bill, 2023.

Now, let us take up Government Bills.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH EDUCATION (AMENDMENT) BILL, 2023. (L.A.Bill No.6 of 2023).

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for taking into consideration the Andhra Pradesh Education (Amendment) Bill, 2023.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR EDUCATION): స్పీకర్ సర్, రెండు బిల్లులు ఉన్నాయి. రెండు బిల్లులనూ ఒకేసారి ఒకదాని తరవాత ఒకటి మూవ్ చేసేస్తాను. తరవాత salient features చెబుతాను. Sir, I beg to move:

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2023 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2023 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for passing the Andhra Pradesh Education (Amendment) Bill, 2023.

అధ్యక్షా, ఈ రెండు టోకెన్స్ ఎక్కడికి వెళ్లాయి అని నేను అడుగుతున్నాను. ఎక్కడో ఒక సంస్థ ఇక్కడికి వచ్చి స్కిల్ డెవలప్‌మెంట్ చేసేటప్పుడు అసలు ఆ టోకెన్స్ హైదరాబాద్ ఎందుకు వెళ్లాయి? ఎవరికోసం వెళ్లాయి? మా ముఖ్యమంత్రి గారు అయితే అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి హామీలు నెరవేరుస్తానని ఒక దీక్షతో మమ్మల్నందరినీ కూడా ఎన్నికల్లో ప్రజలకు మనమిచ్చిన హామీల జాబితాను మీ మీ కార్యాలయాల్లోని గోడల మీ రాసి ఉంచండి, ప్రతిరోజు మీరు చూడండి అని చెప్పారు. ప్రజలకు మనమిచ్చిన ఆ హామీలే మన పవిత్ర గ్రంధం అని చెప్పి అమలు చేస్తున్నారు. కానీ చంద్రబాబు నాయుడు గారికి నిరుద్యోగ భృతి ఇస్తానన్న హామీ గుర్తుకు రాలేదు. ఎన్నికల ముందు చివరి నెలలో గుర్తుకు వచ్చింది. నిజంగా నిరుద్యోగుల మీద ప్రేమ ఉంటే స్కిల్ డెవలప్‌మెంట్ పక్కన పెట్టి అయినా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి కదా! ఎందుకు చేపట్టలేదు? కల్లబొల్లి మాటలు, కల్లబొల్లి కబుర్లు చెప్పి ఈ స్కామ్‌లన్నింటినీ చాలా కసిగా స్కిల్‌తో చేశారు. చంద్రబాబు నాయుడు గారి తనయుడు లోకేశ్ తాను చేస్తున్న పాదయాత్రలో స్పృహతో మాట్లాడటం లేదు. ఈ రోజు మీడియాలో చూశాను. గత ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబు నాయడు గారిని మోసం చేశారని స్టేట్‌మెంట్ ఇచ్చారు.

అధ్యక్షా, నేను మీ ద్వారా అడుగుతున్నాను. 2014-2019 మధ్య కాలంలో ప్రజల్ని చంద్రబాబు నాయుడు మోసం చేశారా? లేదా చంద్రబాబును ప్రజలు మోసం చేశారా? నేను చెప్పిన స్కామ్ వింటే ఎవర్ని ఎవరు మోసం చేశారో, లూటీ చేశారో తెలుస్తుంది. తండ్రీ కొడుకులు రోడ్డు ఎక్కి ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నారు. ఈ మాటలు ప్రస్తుత చర్చనీయాంశాలు కాకపోయినా కూడా అధ్యక్షా, మీ అనుమతితో చెబుతున్నాను. అధికారం వచ్చిన తరవాత వైఎస్ఆర్ కార్యకర్తల్ని రోడ్డు మీద కొట్టుకుంటూ వెళతాను అని చెబుతున్నారు. అంటే ఈ డబ్బులతో బలిసిపోయి, ఈ స్కామ్‌లతో బలిసి పోయి మాట్లాడుతున్న ఈ మాటల్ని మదం అంటారు. ప్రజల ధనాన్ని లూటీ చేసి ఇష్టానుసారంగా రోడ్లెక్కి మాట్లాడుతున్నారంటే ప్రజలు చూస్తూ ఊరుకుంటారని అనుకోవద్దని తమ ద్వారా గుర్తు

చేస్తున్నాను. అధ్యక్షా, ఏలేరు స్కామ్ మీకు గుర్తుండవచ్చు. ఈ రాష్ట్రంలోని స్కామ్‌లకే అది తాత అని చెప్పవచ్చు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో జరిగింది. అప్పటి జర్నలిస్ట్‌గా అది గుర్తించి మొట్టమొదటిగా రాసింది నేనే.

మ.3.10

ఏలేరు స్కామ్, ఫైబర్‌నెట్, ESI, Skill Development, అన్నింటికీ మించి బాహుబలి లాంటి స్కామ్ అమరావతి. అధ్యక్షా, నిన్నటి నుంచి తెలుగుదేశం వాళ్లకు ఇక్కడ పండగలా ఉంది. చూశారు కదా అధ్యక్షా, పాద్దున్న స్పీకర్‌గారి మీద దౌర్జన్యం. మూడు ఎమ్మెల్సీలు గెలిచి అధికారంలోకి వచ్చినట్టు బయట కేకులు కట్ చేసుకుంటున్నారు. వారికి పదవి, అధికారం దేనికోసం ఉంది? అమరావతిలో భూముల రేట్లు పెరగడానికే కదా! నిన్న మూడు ఎమ్మెల్సీలు గెలిచామంటున్నారు కదా! ఏదైనా గజం రేటు ఒక్క రూపాయి అక్కడ పెరిగిందా? వాళ్లను నమ్మితే... వాళ్లకు కావాల్సింది రియల్ ఎస్టేట్ boom కదా! ఇన్ని స్కామ్‌లు. ఏలేరు దగ్గర మొదలుపెడితే అమరావతి వరకు స్కాముల మీద స్కాములు. కానీ, అతని అదృష్టం ఏమంటే, దేనినైనా మేనేజ్ చేయగల స్కిల్ అతనిది. ఈ స్కిల్‌ను మాత్రం ఎవరూ కొట్టలేరు. ఏ వ్యవస్థనైనా మేనేజ్ చేస్తారు. మీడియా దగ్గరనుంచి మొదలుకొని, నేను ఇక్కడ ఈ గౌరవ సభలో చెప్పలేని అన్ని వ్యవస్థలను కూడా మేనేజ్ చేస్తారు. మేనేజ్ చేసినంత మాత్రాన ఆయన నిజాయతీపరుడిగా, ఆయన హయాంలో వారి ప్రభుత్వం ఏదో చాలా నీతివంతమైన ప్రభుత్వంలాగా భుజకీర్తులు తగిలించుకుంటే సరిపోదు. ఇప్పుడు ఈ స్కాము గురించి ఏదైతే చెప్పానో, బుద్ధి ఉన్న వారు ఎవరైనా, అడ్మినిస్ట్రేషన్ తెలిసినవారు ఎవరైనా సరే, ప్రభుత్వ వాటాను విడుదల చేసేటప్పుడు పాటించాల్సిన ఒక్క నియమం అయినా ఆనాటి ప్రభుత్వం పాటించిందా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, లెటర్ లేదు, డేటా లేదు, పైలట్ ప్రాజెక్టు లేదు, ఏదీ లేకుండా, అసలు అంతెందుకు, టెండరు ఏది? నాలాంటివాడు ఎవడో వచ్చి రూ.1000కోట్లు పెట్టి అసెంబ్లీ కడతానంటే ప్రభుత్వం ఏమి చేయాలి? ఇంకా ఎవరైనా ఇలా కడతామని వస్తారా, లేదా తెలుసుకుని వస్తే వారు ఎంతకు కడతారని అడగాలి. ఒకవేళ సీమెన్స్ కంపెనీనే వస్తే ఏమి చేయాలి? మిగతా వాళ్లను కూడా అడగాలి కదా! ఏమీ అడగలేదు, ఏమీ చేయలేదు. అందుకే చెబుతున్నాను. దీనిని తక్కువగా తీసుకోవడానికి లేదు, దీనిని చాలా గట్టిగా ఈ ప్రభుత్వం పరిశీలన, పరిశోధన చేయించి, బాధ్యుల మీద చర్యలు తీసుకోవాలి. అసలు ఆ రెండు టోకెన్లు ఎక్కడికి వెళ్లాయనే దానిమీద మనం చాలా గట్టిగా దర్యాప్తు చేయాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ అమర్‌నాథ్ గుడివాడ (SRI AMARNATH GUDIVADA) (MINISTER FOR INDUSTRIES, INVESTMENT, INFRASTRUCTURE, & COMMERCE; INFORMATION TECHNOLOGY): ధన్యవాదాలు అధ్యక్షా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పబ్లిక్ సెక్టార్ యూనిట్లు స్థాపించిన సందర్భంలో మేజర్‌గా అన్నీ హైదరాబాదును బేస్ చేసుకుంటూ ఏర్పాటైన సందర్భాలు మనందరికీ తెలుసు. ఉదాహరణకు HAL, IDPL, DRDL, BHEL, DRDO ఇటువంటి అనేక సంస్థలు. స్కిల్ అంతా ఆ ప్రాంతంలోనే కేంద్రీకృతం కావడం, దానికి సంబంధించిన ancillary units రావడం, లేదా ఆ ప్రాంతంలో ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు రావడం ఇవన్నీ మనం చూశాము. రాష్ట్ర విభజన జరిగిన తరవాత అగ్రికల్చర్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి, మన రాష్ట్రానికి జీఎస్‌డీపీ పోల్చి చూసినప్పుడు తెలంగాణకు సుమారు 19నుంచి 20శాతం వరకు ఉండేది. అలాగే దేశవ్యాప్తంగా సరాసరి చూసుకుంటే దగ్గరగా ఉండే పరిస్థితులు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ జిఎస్‌డీపి వాటా చూస్తే సుమారు 35శాతం ఉంది. ఇప్పుడున్న మన రాష్ట్రం ఒక అగ్రికల్చరల్ బేస్ స్టేట్‌గా, మేజర్‌గా అగ్రికల్చర్‌కు సంబంధించిన అవకాశాలున్న రాష్ట్రంగా ఉన్న సందర్భంలో ఈ ప్రాంతంలో చదువుకున్న యువతకు, డిగ్రీలు చదువుకుని ప్రొఫెషనల్ కోర్సులు చేసి బయటకి వస్తున్నవాళ్లందరికీ స్కిల్ ఎంత ముఖ్యమైనదనేది మనకు తెలుసు. వీళ్లందరినీ ఈ రాష్ట్రాన్ని అటువైపుగా నడిపించాల్సిన అవసరం ఆ రాష్ట్ర నాయకత్వం మీద ఉంటుంది. రాష్ట్రంలో ఏర్పాటుచేసే పరిశ్రమలకు, ఇతరత్రా సంస్థలకు అన్ని వనరులతోపాటు మేజర్ రా మెటీరియల్ అన్నది skilled workforce. ఆ స్కిల్డ్ వర్క్ ఫోర్స్‌కు కావాల్సిన ట్రైనింగ్స్, నైపుణ్యాభివృద్ధి రాష్ట్రంలో ఉన్న యువతకు అవకాశాలు కల్పించే విధానంలో ప్రముఖ పాత్ర ప్రభుత్వాలు పోషించాల్సిన అవసరం ఉంటుంది. అందులో భాగంగా, ఈ రోజు మన రికార్డులను చూస్తే 71శాతం వర్కింగ్ ఏజ్ గ్రూప్ కలిగిన రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. మిగిలిన రాష్ట్రాలతో పోల్చి చూస్తే మొదటి రెండు స్థానాల్లో వర్కింగ్ ఏజ్ గ్రూప్ కలిగిన రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఇది Sample Registration System and Statistical Report, Ministry of Home Affairs విడుదల చేసిన సర్వే. ఈ సర్వే ప్రకారం 71శాతం వర్కింగ్ ఏజ్ గ్రూప్ కలిగిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెబుతున్నారు.

గడిచిన కాలంలో ఏమి జరిగిందనేది గౌరవ సహచర సభ్యులు కన్నబాబుగారు చెప్పారు. 2014 నుంచి 2019వరకు స్కిల్ సెంటర్లలో ట్రైనింగులన్నీ ప్రైవేటు ఏజెన్సీల నేతృత్వంలోనే జరిగేవి. కానీ మన ప్రభుత్వం వచ్చిన తరవాత ఈ రాష్ట్రంలో ఉండే డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో, ఐటిఐలలో, National

Academy of Construction (NAC)లో వీటన్నింటిలో స్కిల్‌ను ఎస్టాబ్లిష్ చేయాలనే ఉద్దేశంతో 192స్కిల్ హబ్స్‌ను ఏర్పాటు చేశాము. ఐటిఐలలో దాదాపు 38, పాలిటెక్నిక్‌లో 32, ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 61, జూనియర్ కాలేజీల్లో 20, న్యాక్‌లో 27, మిగలిన ప్రాంతాల్లో 14స్కిల్స్ హబ్స్‌ను ఎస్టాబ్లిష్ చేసే కార్యక్రమం మనం చేశాము. 192స్కిల్ హబ్స్‌ను అభివృద్ధి చేయడానికి, లేదా స్కిల్ యూనివర్సిటీని ఎస్టాబ్లిష్ చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక హైరార్కీని పెట్టి రూ.25కోట్లు ఖర్చు చేశాము. తద్వారా ఎంతమందికి మనం నైపుణ్యాభివృద్ధి ఇస్తున్నామనేదానికి ఇవన్నీ ఉదాహరణలు. గతంలో 2014-19మధ్యలో ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీలు ఏ విధమైన దయనీయ పరిస్థితుల్లో ఉండేవో మనం చూశాం. ఇప్పుడు ఈ 192స్కిల్ హబ్స్ పరిధిలో 90,000మంది ఎన్‌రోల్ చేసుకున్నారు. ఇప్పటికే సుమారు 8,852మందికి ట్రైనింగ్ పూర్తి చేసి, 72.5శాతం ప్లేస్‌మెంట్స్ క్రియేట్ చేశాం, దానిని 90శాతం వరకు తీసుకెళ్లాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నారు, ఇవన్నీ చేసుకుంటూ వెళ్తున్నాము. వాటితోపాటు ఇండస్ట్రీని, స్కిల్‌ను కనెక్ట్ చేసే విధంగా ప్రభుత్వం దగ్గరుండి వాటికి సంబంధించిన శాఖాధికారులు, క్రింది సిబ్బంది, ఎవరెవరు వస్తున్నారు, ఎవరెవరు ఎన్‌రోల్ అవుతున్నారు, వారికి సంబంధించిన ఆధార్ వెరిఫికేషన్, రాష్ట్రంలో ఉన్న దాదాపు 276 ఇండస్ట్రీస్‌తో ఆ స్కిల్ హబ్స్‌ను కనెక్ట్‌చేసే కార్యక్రమం చేశాము. ట్రైనింగ్ అయి సర్టిఫికేషన్ ఇచ్చిన తరవాత ఎవరిని కనెక్ట్ చేయాలనేది ప్రతి ఇన్‌స్టిట్యూట్‌కు సంబంధించి వివరంగా మన దగ్గర ఉంటుంది. దానితోపాటు ఎంప్లాయిమెంట్ వచ్చిన తరవాత వెరిఫికేషన్ ప్రాసెస్ కూడా మనం దగ్గరుండి చూసుకునే కార్యక్రమాలను చేస్తున్నాము.

మ.3.20

నిన్న గౌరవ ఆర్థిక మంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. మొన్న ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో దాదాపు 22 ఎంఓయూలు చేసుకున్నాం. వారితో ముందుకు వెళ్లే కార్యక్రమం కూడా చేయబోతున్నాం. SIEMENS స్కామ్‌కు సంబంధించిన సబ్జెక్ట్ వచ్చినప్పుడు దాదాపు రూ.3,300కోట్లతో Centre of Excellenceలో 6 clusters ఏర్పాటు చేస్తామని, ఈ ప్రాజెక్ట్‌కు రూ.3,300కోట్లు ఖర్చవుతుందని సోదరులు కన్నబాబుగారు వివరించారు. అయితే ఈ శిక్షణా కేంద్రాల పేరు చెప్పి ఏ రకంగా డబ్బులు తిన్నారో, ఈ అవినీతి *** దొడ్డిదారిన ప్రభుత్వ నిధులను ఏ రకంగా భోజనం చేశాయో అనే వాటిమీద వివరంగా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. చంద్రబాబునాయుడుగారి గురించి, ఆయన కర్జూర నాయుడు గారికి పుట్టిన దగ్గర నుంచి, తరవాత నందమూరి తారక రామారావు గారికి అల్లుడు

*** Expunged as ordered by the Chair

అయినంతవరకు ఈ సబ్జెక్ట్ అంతా పెద్దగా ఆసక్తిగా ఉండదు. ఎందుకంటే 2ఎకరాలతో మొదలు పెట్టిన వ్యక్తి ఇంత పెద్దయెత్తున ఏ రకంగా ఎదిగాడు అనేది మాకంటే మీకు బాగా తెలుసు.

అయితే ఆయన 1995లో ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి మొట్టమొదట ఏలేరు స్కామ్ నుంచి చూస్తే, ఆ స్కామ్ గురించి మాట్లాడాలంటే, ఒక ఎకరానికి మహా అయితే కొబ్బరి చెట్లు ఒక 40 ఉంటాయి. కానీ ఆయన acquisition timeలో రాసింది ఎకరానికి 1000కొబ్బరి చెట్లు. ఎకరానికి 1000కొబ్బరి చెట్ల పేరు చెప్పి ఏ రకంగా డబ్బులు కాజేశారో మనం చూశాం. తరవాత బ్రిటీష్ కాలం నుంచి మనకు తెలుసు. ఆయన బ్రిటీషు వారి కంటే తెలివైన వాడు అని అనుకున్నారేమో తెలియదు కానీ, మనమే ఒక ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకుని స్టాంప్ పేపర్లు ప్రింట్ చేసుకోవచ్చు అనే తెలివితేటలు ఎవరికి రాలేదు. ఆయన స్టాంప్ పేపర్ కుంభకోణం కూడా అందరికీ తెలుసు. హైటెక్ సిటీ నుంచి హైటెక్ సిటీ పరిసర ప్రాంతాల్లో ఉన్న భూములకు సంబంధించి, ఇందాక సోదరులు చెప్పినట్టు అమరావతి భూ కుంభకోణం వరకు ఆయన స్కాంల గురించి తెలుసు. అప్పట్లో 2003లో ఢిల్లీరావు అనే వ్యక్తి రూ.2000కోట్ల విలువైన 850 ఎకరాల భూములను రూ.50,000లకు IMG (Indian International Management Group) Bharath అనే సంస్థకు అప్పజెప్పారు. ఈ ఐఎంజి భారత్ అనే సంస్థ హైదరాబాదుకు వస్తే ఒలంపిక్స్ హైదరాబాదులో నిర్వహించవచ్చు అనే మాట అప్పట్లో చెప్పేవారు. ఐఎంజి భారత్ తరవాత ఏ రకమైన స్టేట్‌మెంట్ ఇచ్చిందో మనమందరం చూశాం. గతంలో మైక్రోసాఫ్ట్ ఆంధ్రప్రదేశ్‌కు వస్తోందంటే మైక్రోసాఫ్ట్ ఏ రకంగా స్టేట్‌మెంట్ ఇచ్చిందో, ఐఎంజి భారత్ వాళ్లు క్లియర్‌గా మాకు, దానికి అసలు సంబంధం లేదని చెప్పింది. ఇటువంటి స్కాంల దగ్గర నుండి తీసుకుంటే, ఇక SIMENSకు వస్తే, ఈ సంస్థ రూ.3300కోట్లు మేం establish చేస్తాం, అందులో 10శాతం రాష్ట్ర ప్రభుత్వం కడితే మిగిలినవి మేం చూసుకుంటామనే మాట వారు చెప్పడం, తండ్రి కొడుకులు ఇద్దరూ బుర్ర ఊపడం జరిగింది.

మనం పండగ సమయాల్లో చూస్తుంటాం. చీర కొంటే కార్ ఫ్రీ అని అంటారు. పాపం అందరూ చీరలు కొనుక్కుంటారు. తరవాత ఎప్పుడైనా లాటరీ తగిలితే కార్ వస్తుంది. తరవాత euro lottery అని ఉంటుంది. ఈ మధ్య కాలంలో మనకు కూడా ఫోన్లు వస్తున్నాయి. అయ్యా మీరు రూ.10కోట్లు గెలుచుకున్నారు. రూ.లక్ష కడితే మీకు రూ.10కోట్లు handover చేస్తామని ఫోన్ చేస్తారు. అలాగే కొంతమందికి మెయిల్స్‌లో మెసేజ్‌లు కూడా వస్తుంటాయి. అలా వీళ్లు 10శాతం కడితే, వాళ్లు 90 శాతం పెట్టుబడి పెడతారట. ఈ 10శాతం కట్టిన తరవాత 90 శాతం వారు ఇచ్చిన గ్రాంట్‌తో కలిపి ఈ రాష్ట్రంలో ఉన్న యువతకు నైపుణ్యంలో శిక్షణ ఇప్పించి తద్వారా రాష్ట్రంలో ఉన్న యువతకు ఉపాధి

కల్పించడమనేది ఈ సబ్జెక్ట్. దీనిమీద వచ్చిన అనుమానాలు అవన్నీ చూసిన తరవాత Forensic Audit Report మనం కోరగా Sarath and Associates అనే సంస్థ ముందుకు వచ్చింది. వారు 30 పేజీల రిపోర్ట్ ఇచ్చారు. వారు ఇచ్చిన కంక్లూజన్‌లో Design Tech and SIEMENS reportedly diverted the funds to the tune of Rs.241Crores + payment made to ACI through various Shell Companies. Mr.Soumayadri Sekhar Bose is also called as Mr.Suman Bose. The signatures are completely different. Do not appeared to be a valid agreement. The SIEMENS and Design Tech both have not brought grant in aid of Rs.2951Crores as per the original scheme. The IT Skill Projects Private Limited incorporated one month after the execution of MoU and having no previous experience.

కాబట్టి Skiller అనే కంపెనీ మేజర్‌గా రూ.241కోట్లలో రూ.173కోట్లు జమ అయిన అకౌంట్ ఏదైతే ఉందో ఆ అగ్రిమెంట్ చేసుకున్న కంపెనీ అనేది కేవలం నెలరోజులలో స్థాపించిన కంపెని. ఆ కంపెనీకి ఈ రూ.240కోట్లలలో రూ.173కోట్లు excluding taxes వీళ్లు ట్రాన్స్‌ఫర్ చేసుకునే కార్యక్రమాన్ని చేయడం జరిగింది. తరవాత ఫిబ్రవరి 3, గడిచిన సంవత్సరం స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి SIMENS కంపెనీకి కొన్ని ప్రశ్నలు వేస్తే ఆ SIMENS, MD & CEO ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ SIMENS India does not have a scheme of sponsoring grant-in-aid in the manner suggested by you. SIMENS India Software offers only a discount on the cost of the products. అంటే grant-in-aid కానీ, మీరు 10శాతం కడితే మేం 90 శాతం కడతామనే స్కీంలు, పాజెక్ట్‌లు మా దగ్గర అసలు ఏం లేవు. అటువంటి దానితో మాకు సంబంధం లేదు. ఎప్పుడైనా, ఎవరైనా సాఫ్ట్‌వేర్ తీసుకోవాలన్నా, కావాలన్నా మేం డిస్కౌంట్ రేట్స్ మాత్రమే ఇస్తాం అనే మాట వారు సమాధానంగా చెప్పారు. SIMENS India software has not received any work order in relation to Andhra Pradesh Skill Development Corporation Projects or from Design Tech. ఈ Suman Bose అనే వ్యక్తి గురించి ఇందాక నుంచి ఏదైతే చర్చిస్తున్నామో అసలు ఈ Suman Bose అనే వ్యక్తి ఈ డబ్బులు అన్నీ కూడా enroute అయిపోయిన తరవాత 10శాతం కాజేద్దామనే కార్యక్రమం చేశారో, దానికి సంబంధించి Suman Bose అనే వ్యక్తి 2018 మార్చి 27 నుంచి ఆ కంపెనీలో ఉద్యోగం మానేశాడు. ప్రజల ధనానికి custodian గా ఉండాల్సిన ప్రభుత్వం ఇవన్నీ చేసింది.

ఇందాక మా గౌరవసభ్యులు చెప్పినట్టు 64 కళలలో దొంగతనం కూడా ఒకటి. దొంగతనంలో నోబెల్ ప్రైజ్ ఇస్తే మొదట పోటిపడే వ్యక్తి, సాధించుకునే వ్యక్తి చంద్రబాబునాయుడు. ఇక యాక్టింగ్‌లో ఆస్కార్, దొంగతనాలలో నోబుల్ ప్రైజ్ ఇటువంటివి అన్నీ.... రాష్ట్రంలో ఉన్న యువకులకు ఏరకంగా నైపుణ్యాన్ని ఇవ్వాలి, ఏరకంగా రాష్ట్రంలో పరిశ్రమలు వస్తే దాంట్లో అవకాశాలు కల్పించాలి తద్వారా ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు, యువతకు సంబంధించి ఏరకంగా మంచి చెయ్యాలో అవన్నీ చెయ్యడం

మానేసి డబ్బులు కొట్టేసే కార్యక్రమం చేసి, Enroute చేసుకున్నారు. తద్వారా అక్కడి నుంచి Shell Companies అన్నింటికీ కూడా వారు పంపించాలనుకున్నవి పంపించడం జరిగింది. ఇవన్నీ జరుగుతున్న క్రమంలో గడిచిన వారం రోజులుగా 10మందిని ఈడీ అరెస్ట్ చెయ్యడం మనం చూస్తున్నాం. ఇవన్నీ జరిగిన తరవాత రోజు మన అసెంబ్లీ ప్రొసీడింగ్స్ కూడా చూస్తున్నాం. రోజూ వచ్చి గొడవ పడడం, వెళ్లిపోవడం. దీనిమీద ఎక్కడ పెద్దయెత్తున చర్చ జరుగుతుంది? ఈయన చేసిన దొంగ పనులన్నీ కూడా ప్రజలకు ఎక్కడ చేరుతాయేమోనని ఏదో ఒక రకంగా గొడవపెట్టాలనే ఉద్దేశంతో రోజూ సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఎంక్వైరీ జరుగుతోంది. ఇంత మంది అరెస్ట్ అయిన తరవాత ఇంక మిగిలేది ఎవరుంటారు సూత్రధారి తప్ప. బహుశా చివరికి ఈడీ చివరి అంకలో ఉండి ఉంటుంది. ఎందుకంటే సీఐడి అండ్ ఈడీ రెండూ దీనిమీద ఇన్వెస్టిగేషన్ చేస్తున్నాయి. వ్యవస్థలను ఏ రకంగా మేనేజ్ చెయ్యాలనే తాపత్రయంతో ఆయన ప్రయత్నాలు చేస్తుంటాడు. బహుశా ఆయనకు ఏరకంగా మేనేజ్ చెయ్యాలనే దానిపై ఇంటరెస్ట్‌తో ముందుకు వెళ్తున్నాడు.

మ.3.30

అధ్యక్షా, ఇవన్నీ చూసిన తరువాత, ఆయన భార్యనేదో అన్నారన్న సాకు చూపించి అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లారు. నాకు ఇప్పుడు ఏమనిపిస్తున్నదంటే ఇటువంటి విషయాలన్నీ మనం బయటకు తీస్తే సమాధానం చెప్పలేక, ఏరకంగా ప్రజలకు సమాధానం చెప్పుకోవాలో తెలియక చివరకు తన భార్యను కూడా వీధిన పెట్టి రాజకీయాలకు వాడుకున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు. పెద్దఎత్తున ఈ స్కామ్స్ అన్నీ చేసి ప్రజా ధనాన్ని దోచేశారు. రాష్ట్రంలో ఉన్న యువతకు ఉపాధి కల్పించాల్సి ఉన్నా, వారికిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా నిరుద్యోగ భృతి రూ.2,000లు అన్నాడు. జాబు కావాలంటే బాబు రావాలన్నాడు. జాబ్ ఆయన కొడుకుకి, డబ్బేమో ఆయనకు..... ఆ భృతి అంతా ఆయన తీసుకున్నాడు. ఇంత పెద్దఎత్తున స్కామ్స్ చేసి మరలా ప్రపంచం అంతా నన్ను చూసి నేర్చుకోవాలి, ప్రపంచానికి నీతులు చెబుతామంటే ఎలా? మీద్వారా ఈ రాష్ట్రంలో చదువుకున్న వ్యక్తులను, విజ్ఞుల్ని, యువకులని అందర్నీ ఆలోచన చేయమని కోరుతున్నాను. రాష్ట్రంలోని యువత నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన, రాష్ట్రంలోని యువత భవిష్యత్తుకు సంబంధించిన ప్రజా సొమ్ముని ఆరోజున చంద్రబాబు నాయుడు గారు ఏరకంగా కాజేశాడు? ప్రజల ఆస్తులను, ప్రభుత్వ సొమ్మును ఏ రకంగా కాజేశాడో ఒకసారి గమనించమని మీద్వారా వారిని కోరుతున్నాను. ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్స్ త్వరలోనే చివరి అంకంలోకి వస్తున్నట్లుగా కనబడుతున్నది. ఇవన్నీ ప్రజలకు తెలియచేయాలనే ఉద్దేశంతో ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర చరిత్రలోనే కాకుండా దేశ చరిత్రలోనే నిరుద్యోగులు, విద్యార్థుల పేరిట జరిగిన అతి పెద్ద స్కామ్ గురించి నాలుగు మాటలు చెప్పాలనుకుంటున్నాను. ఎందుకంటే స్కిల్ పేరిట ఏ రకంగా గత ప్రభుత్వంలో దోచేశారన్నది సభ ద్వారా సభలో ఉన్న ఎంఎల్ఏలు అందరికీ తెలియజేయడమే కాకుండా ఈ సభ ద్వారా ప్రజలందరికీ అవగతం అయ్యేలా ఈ పర్టిక్యులర్ టాపిక్ మీద స్పష్టత ఇవ్వడం కోసం ఇంకా అందరికీ బాగా అర్థమయ్యే విధంగా అందరికీ తెలియాలనే ఉద్దేశంతో నాలుగు మాటలు సభ ద్వారా తెలియజేయాలనుకుంటున్నాను. ఎందుకంటే పిల్లల స్కిల్స్ అభివృద్ధి చేసి తద్వారా వాళ్లకు ఉద్యోగావకాశాలు మెరుగుపరచాలని ఏ ప్రభుత్వమైనా ఆలోచన చేయాలి. కానీ స్కిల్లింగ్ పేరుతో ఏకంగా డబ్బులు దోచేయడం నిజంగా చంద్రబాబు నాయుడుగారికి మాత్రమే తెలిసిన గొప్ప స్కిల్. ఇటువంటి స్కిల్ ద్వారా ఏ రకంగా మన పిల్లలకు నష్టం జరిగింది, ఒక వ్యవస్థను భ్రష్టుపట్టిస్తూ గత ప్రభుత్వంలో అడుగులు ఏవిధంగా పడ్డాయి అనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉంది. అధ్యక్షా, ఇది ఏ విధంగా ఉందంటే రూ.100ల పని చేస్తామని చెప్పి రూ.10లు అడ్వాన్సుగా తీసుకుని ఆ రూ.10లని దోచుకున్న వ్యవహారం ఏ విధంగా ఉంటుందో అదే మాదిరిగా ఈ వ్యవహారం ఉంది. అధ్యక్షా, అమెరికాలో గానీ, యూరప్‌లో గానీ మీకు లాటరీ తగిలింది, పది మిలియన్ డాలర్లు మీ పేరుమీద వచ్చాయి. అర్జంట్‌గా మీరు రూ.10 లక్షలు కట్టండి , మీరు ఆ డబ్బులు కడితే మీకు లాటరీ తగిలిన ఆ పది మిలియన్ డాలర్లు వస్తాయి అని ఎవరైనా చెప్పి ఆ రూ.10 లక్షలు డబ్బులు కట్టించుకుని ఆ రూ.10 లక్షలు దోచేసే కార్యక్రమం ఏ మాదిరిగా జరుగుతుందో అదే మాదిరి ఈ రాష్ట్రంలో ఈ సీమెన్స్ పేరు చెప్పి జరిగిన ఒక పెద్ద స్కామ్ ఇది.

అధ్యక్షా, ఇలాంటి గొప్ప స్కామ్‌ని సాక్షాత్తూ నారా చంద్రబాబు నాయుడు గారే నడిపారన్నది నా ప్రసంగంలో రకరకాల ఆధారాలు కూడా సభ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ తెలియచెప్పేలా చూపిస్తాను. ప్రభుత్వ డబ్బు అక్షరాలా రూ.371 కోట్లు. రూ.55 కోట్లు ఒక్కో సెంటర్‌కు ఇచ్చేలా ఆరు సెంటర్లు ప్లస్ జీఎస్టీ కలుపుకుంటే దాదాపు రూ.371 కోట్లు హారతి కర్పూరంలా మాయమైపోయాయి. ఈ స్కామ్ గురించి మనం చర్చిస్తున్నాం. ఈ డబ్బు షెల్ కంపెనీల ద్వారా రకరకాల రూటింగ్ చేసి మరలా ఆ షెల్ కంపెనీల నుంచి చంద్రబాబు నాయుడుగారికి వచ్చిన పరిస్థితులు. ఇదంతా ఒక స్కిల్డ్ క్రిమినల్ చేసిన స్కామ్. లీగల్ టెర్మినాలజీలో Partners of crime proceeds అనే ఒక పదం ఉంది. It comes under that category. అధికార దుర్వినియోగానికి కూడా it comes under that category.

ఆశ్చర్యమేమంటే కేబినెట్‌లో ఒకటి చెప్పి ఆ కేబినెట్‌లో చెప్పిన దాని మేరకు జీవో కూడా ఇస్యూ చేసి ఆ తరువాత కేబినెట్ లేదు, జీవో లేదు. వీటికి విరుద్ధంగా ఆ తరువాత ఒప్పందం చేసుకుని డబ్బులు కొట్టేసే వ్యవహారాలు జరిగాయి. ప్రజా ధనాన్ని దోచేయడంలో చంద్రబాబు గారి చాతుర్యం చూడాలంటే దానికి పర్‌ఫెక్ట్ ఉదాహరణ ఈ స్కిల్ స్కామ్. ఈ స్కిల్ స్కామ్ రాష్ట్రంలో మొదలై విదేశాలకు కూడా షెల్ కంపెనీల ద్వారా పాకిన పరిస్థితులు. తరువాత అటు నుంచి డబ్బులు మరలా మన దేశంలోకి, అటు నుంచి హైదరాబాద్‌కి వచ్చిన పరిస్థితులు. అధ్యక్షా, సీఐడీతో మొదలుపెడితే జీఎస్టీ, ఇంటెలిజెన్స్, ఐ.టి., ఈ.డీ. ఈ విధంగా ఏజెన్సీలన్నీ దర్యాప్తు చేస్తున్న స్కామ్ ఇది.

మ.3.40

స్కామ్‌లో దోచేసిన సొమ్మును విదేశాలకు, అక్కడ్నుంచి తిరిగి దేశంలోకి తెప్పించారు. షెల్ కంపెనీల ద్వారా విదేశాలకు, మళ్లీ దేశంలోకి తెప్పించిన తరవాత ఏకంగా చంద్రబాబు నాయుడుగారికి హైదరాబాద్‌లో ఉన్న నివాసం వరకు దోచేసిన డబ్బును తరలించిన పరిస్థితులు.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ఆయన మనుషులు, వ్యూహం ప్రకారం ఒక ముఠాగా ఏర్పడి ఒకటి, రెండు కాదు స్కిల్ డెవెలప్‌మెంట్ పేరుతో ఏకంగా రూ.371కోట్లు దోచేశారు. యువతకు శిక్షణ పేరిట డబ్బు దోచేయడం అన్నిటికన్నా బాధాకరమైన విషయం. సొమ్ము దోచేయడానికి చంద్రబాబు నాయుడుగారికి ఉన్న విజన్ ఏమిటో ఇక్కడ బాగా కనిపిస్తున్నది. చేయని స్కిల్ డెవెలప్‌మెంట్ ఎలా చూపించాలి, దోచేసిన డబ్బును ఎలా జేబులోకి తెచ్చుకోవాలి, చట్టానికి దొరక్కుండా ఏయే డాక్యుమెంట్లను ముందుగానే మాయం చేయాలి, ఒకవేళ ఇన్వెస్టిగేషన్ జరిగితే తప్పించుకోవడానికి ఏమి చేయాలి, అసలు విచారణే జరగకుండా ఏమి చేయాలనేటువంటివన్నీ ముందుగానే ఊహించుకుని చంద్రబాబు నాయుడు గారు రూపకల్పన చేసినట్టుగా రకరకాలుగా కనిపిస్తోంది. వారు ముందుగానే అన్నింటినీ ఊహించుకుని గొప్ప విజన్‌తో ఈ కార్యక్రమాన్ని చేసిన పరిస్థితులు చూస్తే ఒక క్రిమినల్ మాత్రమే ఈ మాదిరిగా చేయగలుగుతారు.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY) (GOVERNMENT WHIP): అవినీతికి విజన్, సార్.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అవినీతికి నిజంగానే విజన్.

(సభ్యుల నవ్వులు)

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు జూన్, 2014లో అధికారం చేపట్టిన రెండు నెలలకే స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఊపిరి పోసుకుంది. అందుకోసం తమకు కావలసిన మనుషులను స్కిల్

డెవలప్‌మెంట్ కార్పొరేషన్లోకి తీసుకువచ్చి అక్కడ నుంచి కథ నడిపించారు. ప్రభుత్వంలో ఒక పూర్తిస్థాయి చర్చ లేదు. ఏదైనా ఒక ప్రపోజల్ ప్రభుత్వానికి వచ్చి అప్రూవ్ చేయవలసి వచ్చినప్పుడు, ప్రభుత్వంలో పూర్తిస్థాయి చర్చ జరగాలి కానీ అటువంటిదెక్కడా జరగలేదు. ప్రాజెక్టుకు సంబంధించి డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేయించాలి. నిజంగా పేపర్ మీద పెట్టి ఏ రకంగా ట్రాన్స్‌లేట్ అవుతుందనే డీపీఆర్ చేయించాలి, అదీ లేదు. ఖర్చులకు సంబంధించి ప్రాజెక్టుకు ఎంత ఖర్చు అవుతుంది, ఏమౌతుందని నిర్ధారణ చేయాలి, అది కూడా చేయలేదు. కనీసం టెండర్ ప్రక్రియ కూడా స్కిల్ డెవలప్‌మెంట్‌లో జరగలేదు. ఇట్లాంటి కార్యక్రమం కేవలం చంద్రబాబు నాయుడుగారి లాంటి వ్యక్తికే సాధ్యపడుతుంది.

అధ్యక్షా, సీమెన్స్ కంపెనీ, ఇండియాలో పనిచేస్తున్న ఒక ఉన్నత్యోద్యోగితో లోపాయికారిగా ఆనాటి ప్రభుత్వం లాలూచీ పడింది. ఆ ఉద్యోగిని వాడుకుని ప్రాజెక్టు పేరిట దోపిడీ ప్రారంభించారు. ప్రాజెక్టు మొత్తం ఖర్చు రూ.3,356కోట్లు. అందులో ప్రభుత్వ వాటా 10శాతం. డీపీఆర్‌లో వాళ్లే చెప్పుకున్నారు. మొత్తం ప్రాజెక్టు ఖర్చు రూ.3,356కోట్లు, అందులో ప్రభుత్వ వాటా 10శాతం, 90శాతం సీమెన్స్ కంపెనీ ఖర్చు భరిస్తుందని చెప్పారు. అంటే Grant-in-aid. ఒక ప్రైవేటు సంస్థ Grant-in-aid క్రింద 90 శాతం ఖర్చు వాళ్లు పెట్టుకుంటారటని స్కామ్ రూపకల్పన చేశారు. అంటే దాదాపు రూ.3,000కోట్లు ఒక ప్రైవేట్ సంస్థ అయిన సీమెన్స్ కంపెనీ పెట్టుబడి పెడుతుందని ప్రచారం చేసుకున్నారు. ప్రపంచంలో ఏక్కడైనా ఒక ప్రైవేటు కంపెనీ రూ.3వేల కోట్లు గ్రాంట్‌గా ఇస్తుందా? అసలు ఆలోచన చేయడానికైనా సాధ్యమా? పోనీ చంద్రబాబు నాయుడు గారి అందమైన ముఖాన్ని చూసి ఏమైనా ఇస్తున్నారా? (సభ్యుల నవ్వులు) కనీసం ఆ ఆలోచనైనా రావాలి కదా! ఏరకంగా ఒక ప్రైవేటు సంస్థ రూ.3వేల కోట్ల గ్రాంట్ ఏరకంగా ఇస్తుందనే ఆలోచన చేయలేదు. సాధారణంగా ఒక రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఒక ప్రాజెక్టు టేకప్ చేయాలంటే ఒక పద్ధతి ఉంటుంది. ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రాజెక్టు ఎలా అమలు చేస్తారు, దాని మీద ప్రభుత్వ వాటా ఎంత, మిగిలిన వాటా ఎంత, ప్రభుత్వం ఏ రూపంలో డబ్బు ఖర్చు చేస్తుంది, మిగిలిన వాటా సొమ్ము ఏ రూపంలో ఎవరిస్తారు, లేదా ప్రతి స్థాయిలో ఖర్చు ఎంత ఉంటుంది, ఏ రకంగా నిధులు వస్తాయి, టార్గెట్ ఎప్పటిలోగా పూర్తి అవుతుంది, ఏ స్థాయిలో ఎవరి బాధ్యత ఎంత ఉంటుందనే అన్ని రకాల కోణాల్లో అధ్యయనం చేసి best available practicesను డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్‌లోకి తీసుకువచ్చిన తరవాత డీపీఆర్‌ను సర్టిఫై చేయాల్సి ఉంటుంది. ఇవేవీ స్కిల్ డెవెలప్‌మెంట్‌లో ఆనాడు జరగలేదు. డీపీఆర్‌ను కూడా తయారు చేయించ లేదు.

అధ్యక్షా, ఇదివరకు చెప్పుకున్నట్టుగా ముందస్తుగానే సీమెన్స్ కంపెనీలో ఉన్నత స్థాయిలో పనిచేస్తూ లాలూచీ పడిన ఇద్దరు వ్యక్తులు తమకు తాముగా తయారుచేసుకున్న అంచనా వ్యయాన్ని డీపీఆర్‌గా చూపిస్తూ స్కిల్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి ఒక నోట్ పెట్టించారు. అంటే వాళ్లంత వాళ్లే ఒక మనిషిని ఐడెంటిఫై చేసి, ఆ మనిషితో కంపెనీ పేరుతో ఒక ప్రపోజల్ పెట్టించి దాన్ని ఏమాత్రం అధ్యయనం చేయించకుండా, ఏమాత్రం విచారణ చేయకుండా ఏకంగా అంచనా వ్యయాన్ని డీపీఆర్‌గా చూపిస్తూ స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి నోట్ పెట్టించారు.

ప్రభుత్వంలో సెక్రటరీ స్థాయి లేదా ఆ పై స్థాయిని ఓవర్‌లుక్ చేస్తూ ఏకంగా కేబినెట్‌లోకి నోట్‌ను తీసుకువచ్చారు. కేబినెట్‌లో అదొక స్పెషల్ ఐటమ్ క్రిందకు చేర్చారు. కేబినెట్‌లోకి నోట్ రావడం, వెంటనే కేబినెట్ ఓ.కె. చెప్పడం, ఆ తరవాత జీ.వో. విడుదల కావడం జరిగింది. అన్నీ ఆగమేఘాల మీద జరిగిపోయాయి.

అధ్యక్షా, ప్రాజెక్టు అధ్యయనం చేయని, ఎవరో ఇచ్చిన డీపీఆర్‌ను ఈ పద్ధతిలో కేబినెట్‌కు నోట్ పెట్టడమన్నది నియమ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. కానీ చంద్రబాబు నాయుడు గారి పాలనలో అన్నీ పూర్తిగా బేఖాతర్ చేసిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. రూల్స్ అన్నీ బేఖాతర్, ప్రొసీజర్ అంతా బేఖాతర్, పద్ధతులు, ట్రెడిషన్స్ అన్ని కూడా బేఖాతర్.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు చెప్పిందే వేదం అన్నట్టుగా నడిపించారు. ఈ స్కామ్ బండారం అంతా బయటపడుతూ వచ్చింది. స్కామ్‌ను మన ప్రభుత్వం ఏర్పడిన తరవాత త్రవ్వింది కాదు. చంద్రబాబు నాయుడు గారి హయాంలోనే స్కామ్ వాసన వచ్చింది. కానీ ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, ఎల్లో మీడియా ఏ ఒక్కరు కూడా స్కామ్‌పై మాట్లాడలేదు. చివరికి చంద్రబాబు నాయుడు గారి దత్తపుత్రుడు కూడా అడగలేదు. (సభ్యులు షేమ్, షేమ్ అన్నారు)

అధ్యక్షా, ఎవరైనా ఇంత పెద్ద మొత్తంలో డబ్బు యథేచ్ఛగా కాజేస్తుంటే ఎందుకు వారంతా మౌనంగా ఉన్నారు?

మ.3.50

ఇంతకుముందు పబ్లిక్ మీటింగులలో కూడా దీనికి గల కారణం గురించి నేను చెబుతూ ఉన్నాను. డి.పి.టి. అంటే దోచుకో, పంచుకో, తినుకో అనేది వారి విధానం. ఎవడూ అడగడు, ఎవడూ రాయడు, ఎవడూ చూపడు, ప్రశ్నిస్తాను అన్నవాడు ప్రశ్నించడు. ఈ విషయానికి వస్తే, ఇంతకంటే పచ్చి అవినీతి ఎక్కడా కూడా మనం చూసి ఉండము. ఆరోజు కేబినెట్ తీర్మానం మేరకు ఒక జీఓ ఇచ్చి, ఆ జీఓలో ఒక విధంగా, దానికి విరుద్ధంగా ఒప్పందం ఉంది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కోసం రాష్ట్రంలో 6 క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని ఒక్కొక్క క్లస్టర్‌లో ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, 5 టెక్నికల్ స్కిల్

డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ విధంగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ తీర్మానం ఆధారంగా విడుదల చేసిన జీవోలో ఉంది. ఒక క్లస్టర్‌లో ఉన్న ఒక్కొక్క సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కోసం రూ.546కోట్లు ఖర్చు చేస్తామని, 90శాతం ఖర్చును సీమెన్స్, డిజైన్ టెక్ కంపెనీలు గ్రాంట్-ఇన్-ఎయిడ్ రూపంలో అందిస్తాయని, మిగిలిన 10శాతం ఖర్చు అంటే రూ.55కోట్లు మాత్రమే ఒక్కొక్క సెంటర్‌కు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని జీవో ద్వారా స్పష్టంగా చెప్పారు. ఈ లెక్కల ప్రకారం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 10శాతం సుమారు రూ.370కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుందని జీవోలో ఇచ్చారు. ఈ ఒప్పందం ప్రకారం మిగిలిన రూ.3వేలకోట్లు ఒక ప్రైవేటు సంస్థ అయిన సీమెన్స్ సంస్థ ఉదారంగా గ్రాంట్-ఇన్-ఎయిడ్ రూపంలో ఇవ్వాలి. ఈ విషయాన్ని కేబినెట్‌లో పెట్టి జీవోలో కూడా వ్రాశారు. ఏదైనా ప్రాజెక్టు వ్యయంలో భాగంగా గ్రాంట్-ఇన్-ఎయిడ్ రూపంలో డబ్బు వచ్చిందంటే, సులభమైన భాషలో చెప్పాలంటే ఈ డబ్బును తిరిగి మనం చెల్లించవలసిన అవసరం లేదు. గ్రాంట్-ఇన్-ఎయిడ్ అంటే డబ్బు ఉదారంగా మనకు ఉచితంగా ఇచ్చినట్లు లెక్క, కానీ, కేబినెట్ నిర్ణయం ప్రకారం విడుదల చేసిన జీవోకు విరుద్ధంగా ఒప్పందంలో 90శాతం గ్రాంట్-ఇన్-ఎయిడ్ ప్రస్తావన అనేది పూర్తిగా ఎగిరిపోయింది. ఆ పదమే ఎక్కడా కనిపించదు. ప్రభుత్వం ఇవ్వవలసిన 10శాతం కంట్రిబ్యూషన్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్‌గా మారిపోయింది. ఆనాటి ప్రభుత్వం విడుదల చేసిన జీవో, ఎంఓయు రెండూ కూడా ఒకసారి స్లైడ్స్ రూపంలో చూద్దాము.

(పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సదరు జీవో, ఎంఓయూను సభలో ప్రదర్శిస్తూ, వాటిలో ఉన్న కొన్ని ముఖ్యమైన వాక్యాలను గౌరవ ముఖ్యమంత్రి చదివి వినిపించారు.)

A cluster comprising Center of Excellence (COE) and 5 Technical Skill Development Institutions (TSDIs) and Skill Development Centers (SDCs) would be established at a cost of Rs.546crores with SIEMENS and Design Tech providing grant-in-aid of Rs.491crores and Government share being Rs.55crores. To establish SIEMENS clusters each costing Rs.546Crores with the Government contribution being limited to 10 percent of the cost. కేబినెట్ ఆమోదం మేరకు అప్పటి ప్రభుత్వం ఈ విధంగా జీవో ఇచ్చింది. After careful examination, the Government hereby accord permission for entering into Memorandum of Understanding (MoU) and A.P. State Skill Development Corporation for an amount of Rs.370Crores. 10 percent cost of the Project from the current year's budget allocation with 90 percent being met by the grant from Technology Partners. ఈ అంశాన్ని కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపి ఈ విధంగా జీవో ఇచ్చారు. జీవో విడుదల చేసిన తర్వాత ఆ కంపెనీతో ఒప్పందం, కంపెనీ అని కూడా అనకూడదు. మొత్తం ఒక తప్పుడు వ్యవస్థనే సృష్టించారు.

అధ్యక్షా, ఆ కంపెనీతో అప్పటి ప్రభుత్వం చేసుకున్న ఎంఓయూ ఒకసారి చూద్దాము. కేబినెట్ తీర్మానం, దాని ద్వారా విడుదల చేసిన జిఓ కూడా గాలిలో కలిసిపోయాయి. ఎంఓయూకు వచ్చేసరికి జీవోకు సంబంధం లేకుండా పూర్తిగా మార్చేసిన పరిస్థితి కనిపిస్తుంది. ఎంఓయూలో ఈ విధంగా వ్రాసుకున్నారు. In consideration of the above obligations agreed to be undertaken by SISW and Design Tech, APSSDC shall ensure that a total sum of Rs.330Crores exclusive of applicable taxes, which shall be paid by the Government of AP towards financial assistance. ఇక్కడ 10శాతం contribution అనే పదం ఎగిరిపోయి financial assistance క్రింద రూ.330కోట్లు ఇచ్చే విధంగా ఎంఓయూలో ఇచ్చారు. ఇక్కడ స్కామ్‌కు బీజం పడిపోయింది. The amount has been sanctioned vide letter No. ..... , dated. ..... , the sanction of said amount is subject to terms and conditions mentioned in the sanction letter. ఏ శాంక్షన్డ్ లెటర్? ఇక్కడ అన్నీ డాష్‌లే ఉన్నాయి. The above said financial assistance is sanctioned for all capital expenditures, software licenses and any other recurring costs... కేబినెట్ తీర్మానం నుంచి జిఓలో ఒక విధంగా ఉంటే, జిఓ నుంచి ఎంఓయూకు వచ్చేసరికి పూర్తిగా మారిపోయిన పరిస్థితులు స్పష్టంగా ఇక్కడ కనిపిస్తున్నాయి.

సా.4.00

కుదుర్చుకున్న ఒప్పంద పత్రంలో ఏ లెటరు ఆధారంగా, ఏ తేదీన జారీ చేసిన ఏ జీవో ఆధారంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నారన్న విషయాన్ని కూడా రాయలేదు. ఖాళీగా ఉంచారు. ఈ విషయాలన్నీ కూడా ఈ వివరాలు నింపాల్సిన చోట నింపకుండా ఖాళీ విడిచిపెట్టారు. కనీసం ఏ తేదీన ఒప్పందం కుదిరిందనేది కూడా డాక్యుమెంట్‌లో రాయలేదు. అధ్యక్షా, జీవోలో ఉన్నది ఒప్పందంలో లేనప్పుడు ఎలా సంతకాలు చేశారు? జీవో వేరే, ఒప్పందం వేరే. ఎలా సంతకాలు చేశారు? చంద్రబాబు నాయుడు గారి స్క్రిప్ట్, డైరెక్షన్ లేకుండానే ఇంత పెద్ద ప్రాజెక్ట్‌పై ఈ రకంగా ఒప్పందాలు జరుగుతాయా? ఇన్ని వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి ఇవ్వగలుగుతారా అన్నది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. దోచుకో, పంచుకో, తినుకో అన్నదానికి అడుగులు పడ్డాయన్న దానికి నిజంగా ఊహకు అందని విధంగా జరుగుతోంది.

అధ్యక్షా, ప్రభుత్వం నుండి పది శాతం డబ్బులు విడుదల చేసినప్పుడు సీమెన్స్ నుండి రావల్సిన గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఒక్క పైసా కూడా రాలేదు. ప్రభుత్వం నుండి పది శాతం డబ్బులు విడుదల చేసినప్పుడు సీమెన్స్ నుండి ఉదారంగా ప్రభుత్వానికి ఇవ్వాల్సిన ఒక్క పైసా కూడా రాలేదు. రాకుండానే ప్రభుత్వం కేవలం మూడు నెలల కాలంలోనే ఐదు విడతల్లో రూ.370 కోట్లు విడుదల చేసింది. అంటే ప్రభుత్వం నుండి ఇన్‌స్టాల్మెంట్ పోతుంది ఆ మొత్తాలు షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబుకు చేరుకున్న

వెంటనే మళ్లీ రెండవ విడత సొమ్ము విడుదల చేస్తారు. మూడు నెలల కాలంలోనే ఐదు దఫాలుగా రూ.370కోట్లు విడుదల చేసింది.

డబ్బులు ఇవ్వడం వీళ్లు రూట్ చేసుకోవడం మళ్లా సెకండ్ ఇన్‌స్టాల్మెంట్ ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, నేను బటన్ నొక్కితే డి.బి.టి ద్వారా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి ప్రభుత్వం నుండి నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి.

(సభలో చప్పట్లు)

కానీ గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు బటన్ నొక్కితే ఆ మొత్తం ప్రభుత్వం నుండి వెళ్లిన ఆ మొత్తాలు అటు తిరిగి, ఇటు తిరిగి బాబు ఖాతాలోకి చేరే డి.పి.టి కార్యక్రమం జరిగింది. దోచుకో, పంచుకో, తినుకో అనే కార్యక్రమం ఇంత దారుణంగా జరిగింది. ఇక్కడ ఇంకా ఆశ్చర్యకరమైన విషయాలేమంటే ఈ డబ్బు విడుదలపై ఆర్థిక శాఖాధికారులు అభ్యంతరాలు లేవనెత్తిన సందర్భంలో.. ఏ విధంగా ఇస్తామని అభ్యంతరం చెప్పినప్పుడు ఎవరు విడుదల చేయమని ఆదేశాలిచ్చారో సాక్షాత్తూ చంద్రబాబు కాదా అనే విషయాన్ని స్వయంగా అప్పటి ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ముఖ్యమంత్రి చంద్రబాబు డబ్బులు వెంటనే విడుదల చేయమని ఆదేశాలు ఇచ్చినట్లుగా తన నోట్ ఫైల్‌లో చెప్పారు. అధ్యక్షా, ఆ నోట్ ఫైల్‌ను సభలో ప్రదర్శించేందుకు అమనుతించాలని కోరుతున్నాను.

(సభలో వీడియో ప్రదర్శించడం జరిగింది)

The Chief Secretary spoke to me today requesting for immediate clearance of the file Mr. Ganta Subba Rao met me and handed over minutes of the meeting by Chief Minister, dated 05th September, 2015. Letter of SIEMENS dated 21st August and requested for release of money as decided by the Chief Minster considering the discussions of Chief Secretary / Chief Minister. Orders of Chief Secretary at Para No.31 on page No.46 be implemented. ఏకంగా ముఖ్యమంత్రి గారి పేరుతో Secretary Principle Finance Secretaryకు ఈ విషయాన్ని over rule చేస్తు రాసిన లేఖ ఇది. డబ్బు విడుదలపై దిగువ స్థాయిలో ఆర్థిక శాఖాధికారులు అభ్యంతరాలు లేవదీయగా డబ్బు విడుదల చేయమని ఆదేశాలు ఇచ్చారంటే ఇదే విషయాన్ని ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ తన నోట్ ఫైల్‌లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుగారు వెంటనే విడుదల చేయమని చెప్పారంటూ తన నోట్ ఫైల్‌లో రాసుకున్నారు. ఇవి తాను స్వయంగా నోట్ ఫైల్ ద్వారా చెప్పిన మాటలు. అధ్యక్షా మరొక నోట్ ఫైల్ కూడా చూపిస్తాను. అధ్యక్షా, ఆ నోట్ ఫైల్‌ను సభలో ప్రదర్శించేందుకు అమనుతించాలని కోరుతున్నాను.

(సభలో వీడియో (C.No.13/SRM/2015) ప్రదర్శించడం జరిగింది)

ముఖ్యమంత్రి గారు చెప్పారు కనుక నిధులు విడుదల చేయమని ముఖ్యకార్యదర్శి నేరుగా ఫైల్‌పై రాశారు. Para No.27 is agreed to in meeting conducted by C.M. Finance may release Budget Release Order (BRO) accordingly. ఈ స్కామ్‌లో ఇన్ని సాక్ష్యాధారాలను చూపిస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారు ప్రధాన ముద్దాయి అవునా కాదా అని చెప్పడానికి ఇంకా నిదర్శనాలు కావాలా అని అడుగుతున్నాను.

(సభలో చప్పట్లు)

అధ్యక్షా, అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వం నుండి విడుదల చేసిన ఈ డబ్బు ఎక్కడికి పోయింది. తీగలాగితే డొంకంతా కూడా కదిలింది. మన అధికారులే కాదు సీమెన్స్ సంస్థ వారు కూడా Internal enquiry చేశారు. 164 సీఆర్‌పీసీ కింద సీమెన్స్ సంస్థ మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోకు, ఎంఓయూకు, తమకు ఎలాంటి సంబంధం లేదని వారు కోర్టులో చెప్పారు. సీమెన్స్ సంస్థ అంతర్గతంగా విచారణ చేసుకుని ఆ నివేదికను మనకు ఇచ్చారు. వారు 164 సీఆర్‌పీసీ కింద మేజిస్ట్రేట్ ముందు వాగ్మూలం ఇవ్వడం మరో aspect అయితే ప్రభుత్వ జారీ చేసిన జీవోకు ఎంఓయూకు తమకు ఎలాంటి సంబంధం లేదని వారు కోర్టుకు తెలపడం ఒక aspect అయితే, తమ కంపెనీలో పనిచేసే సుమన్ బోస్ అనే వ్యక్తి మేనేజ్మెంట్‌ను కానీ లీగల్ టీమ్‌ను గానీ సంప్రదించలేదని సీమెన్స్ వాళ్లు కోర్టుకు తెలియజేయడమే కాకుండా సీమెన్స్ ఎలాంటి గ్రాంట్-ఇన్-ఎయిడ్ కానీ ఆర్థిక సహాయం కార్యక్రమాలు కానీ ఎప్పుడూ నిర్వహించలేదని, అసలు ఎలాంటి స్కీమ్‌లు తమ సంస్థలో లేవని చెప్పడం జరిగింది.

సా.4.10

Based on the material facts established during this investigation as well as testimonial evidence, it can be concluded that there are strong indications which point to the fact that Mr.Bose, Ex.SISW, CEO played an active role in a scheme together with mentioned external vendors and their owners with the purpose of misusing public funds. This behaviour, more likely than not, represents violation of local laws.

With regard to Mr.Sharma and Mr.Kurup, the facts established during the investigation clearly show that both of them were very close to Mr.Bose and part of his team and assisted Mr.Bose to control and manage external entities with no connection to SISW whatsoever and both of them were aware of the described

scheme where money from state funds was misused but they never raised the issue with compliance.

అధ్యక్షా, సీమెన్స్ సంస్థ మేజిస్ట్రేట్ దగ్గర సీఆర్‌పీసీ సెక్షన్ 164స్టేట్‌మెంట్ ఇవ్వడమే కాకుండా, వాళ్ల నివేదికను కూడా సమర్పించిన పరిస్థితి. అంటే రూ.370కోట్లు డబ్బులు ఇచ్చారు. డబ్బులు రాలేదని వాళ్లు చెబుతున్నారు. మరి ఈ డబ్బులు ఎవరికి వెళ్లాయి?

(అధికార పార్టీ సభ్యులు చంద్రబాబునాయుడుగారికే వెళ్లాయని అన్నారు)

అటు తిరిగి ఇటు తిరిగి షెల్ కంపెనీల ద్వారా ఏకంగా వాళ్లు హైదరాబాదుకు తెప్పించుకునే కార్యక్రమాలు జరుగుతుంటే, మనం ఏ ప్రపంచంలో ఉన్నామనే ఆలోచన చేయమని అడుగుతున్నాను. అంటే రూ.370కోట్లు గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడుగారు, ఆయన మనుషులు తినేశారని చాలా క్లియర్‌గా తెలిసిపోతుంది. ఈ డబ్బు ఒకటి కాదు, రెండు కాదు. ఇప్పటివరకూ చూస్తే అనేక షెల్ కంపెనీల ద్వారా చేతులు మారి, మనీ ల్యాండరింగ్ చేసి వాళ్ల చేతుల్లోకి వచ్చింది. వాస్తవంగా ఈ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ గురించి ఒక వ్యక్తి రాష్ట్రంలో ఉన్న ఏసీబీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఒక విజిల్ బ్లోయర్ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఇలాంటి స్కామ్ జరుగుతోందని జూన్ 2018లో రాష్ట్రం ఏసీబీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అంటే మన ప్రభుత్వంలో కాదు, వాళ్ల ప్రభుత్వంలోనే. అప్పుడు ఏసీబీ విచారణ మొదలుపెట్టింది. విచారణ మొదలుపెట్టిన ఏసీబీ, ఆ తరవాత వారికి వచ్చిన ఆదేశాలతో దానిని ముందుకు కొనసాగించకుండా ఆ ఫైలును పక్కన పెట్టేసింది. ఏసీబీని ఇన్వెస్టిగేట్ చేయకుండా అడ్డుకున్నది ఎవరు?

(చంద్రబాబే అని అధికారపార్టీ సభ్యులు అన్నారు)

ACB reports to CM. అధ్యక్షా, ఇదంతా పెద్దది అవుతుందని ఎప్పుడైతే తెలిసిందో వెంటనే క్లీనింగ్ ఆపరేషన్స్ మొదలుపెట్టి, దానికి సంబంధించిన నోట్ ఫైల్స్‌ను మాయం చేయడం మొదలుపెట్టారు. ఎంత తెలివైనవాడైనా, తనకు ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని అనుకున్నా, ఎంతో తెలివిగా చేశానని తనకు అనిపించినా, ఏదో ఒక పొరపాటు ఎక్కడో ఒకసారి చేస్తూ ఉంటారు.

అధ్యక్షా, వివిధ శాఖల్లో వివిధ షాడో ఫైల్స్ ఉన్నాయి. వీటి ద్వారా ఈ వ్యవహారం మొత్తం అంతా మనం తవ్వడం మొదలుపెట్టాం. అందుకనే ఈ నోట్ ఫైల్స్ అన్నీ బయటకు వస్తున్నాయి. ఈ స్కిల్ స్కామ్‌లో ప్రధాన పాత్ర పోషించిన ఈ PVSP / Skiller ఏదైతే ఉందో అది, ఈ డిజైన్ టెక్, PVSP అనే పేరును వారు మళ్లీ మార్చి Skiller అని పెట్టారు. PVSP / Skiller, Design Tech ఈ రెండు

కంపెనీలు Service Tax కట్టకుండా Cell VAT కోసం క్లెయిమ్ చేశాయి. ఎక్కడ బయటకి వచ్చిందంటే, ఎంత గొప్పగా వాళ్లు రచన చేసినా కూడా దేవుడు మొట్టికాయలు వేయాలనుకున్నప్పుడు ఎక్కడో కచ్చితంగా పడతాయి. అధ్యక్షా, ఈ సర్వీస్ ట్యాక్స్ కట్టకుండా Cell VAT కోసం క్లెయిమ్ చేశారు. ఇన్ని కోట్ల రూపాయల మేర క్లెయిమ్ చేయడంతో జీఎస్టీ అధికారులకు అనుమానం వచ్చి ఆ కంపెనీ లావాదేవీలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారు. ఈ డబ్బులు బోగస్ ఇన్‌వాయిస్‌లతో siphon off చేసినట్టుగా జీఎస్టీ ఇంటెలిజెన్స్ విభాగం వెల్లడి చేసింది. ఇది 2017లోనే బయటపడింది. అంటే మన ప్రభుత్వంలో కాదు, ఇది కూడా అప్పటి ప్రభుత్వంలోనే. ఇది బోగస్ ఇన్‌వాయిస్‌లతో సైఫన్‌ఆఫ్ చేసినట్టుగా జీఎస్టీ ఇంటెలిజెన్స్ 2017లోనే బయటపెట్టినా కూడా బాబుగారి రాష్ట్ర ప్రభుత్వంలో స్పందన లేదు. ఎందుకు స్పందించలేదు? ఈ స్కామ్‌లో సాక్షాత్తూ చంద్రబాబునాయుడుగారే అడుగులు వేయించారు కాబట్టి స్పందించలేదు.

చివరికి, సీమెన్స్ సంస్థ అంతర్గత విచారణ చేసి వాళ్లు తేల్చిన విషయాలను మన ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాలన్నింటినీ మన సీఐడీ దర్యాప్తు చేసి నేరగాళ్లను, అందుకు సహకరించిన వారిని అరెస్టు చేస్తూ ఉంటే, ఇదంతా రాజకీయ కక్ష సాధింపు అని ఎల్లో మీడియా గగ్గోలు పెడుతోంది. ఆ ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5 వాళ్ల బాధ వర్ణణాతీతం.

(సభలో నవ్వులు)

ఇంత దారుణమైన స్కామ్ జరుగుతూ ఉంటే, స్కామ్‌లో ఇన్ని ఆధారాలతో సహా రుజువయ్యే పరిస్థితులు కనిపిస్తూ ఉంటే, ఈ స్కామ్ మీద అరెస్టులు జరుగుతూ ఉంటే, ఇదంతా రాజకీయ కక్ష సాధింపు అని ఎల్లో పార్టీ, ఎల్లో మీడియాలు చెబుతున్నాయి. ఈ కేసులో నిజం ఏంటంటే, కేంద్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నలుగురిని అరెస్ట్ చేసింది. అరెస్ట్ చేసిన తరవాత వాళ్లు ట్వీట్ కూడా చేశారు. ఈడీ అరెస్ట్ చేసి, ఈడీ ఏమి ట్వీట్ చేసిందనేది ఒకసారి స్క్రీన్‌లో చూస్తే ED has arrested Soumyadri Shekhar Bose alias Suman Bose, Ex.MD of M/s Siemens Industry Software India Pvt Ltd (SISW), Vikas Vinayak Khanvelkar, MD of M/s Designtech Systems Pvt. Ltd, Mukul Chandra Agrawal, Ex.Financial Advisor and authorised signatory of M/s Skillar Enterprises India Pvt.Ltd and Suresh Goyal, CA in a money laundering case for diversion and misutilisation of funds. The Hon'ble Special PMLA Court, Visakhapatnam has granted 7 days ED custody till 20th March, 2023.

ఈడీ అరెస్ట్ చేసి వాళ్లను PMLA Court కు ప్రొడ్యూస్ చేసి ఏడు రోజుల పాటు తేదిః20.03.2023వరకు అంటే ఈ రోజు వరకు ఈడీ కస్టడీలో ఉంచింది. దారుణంగా స్కామ్ చేసి

పట్టుబడ్డారు. పట్టుబడిన తరవాత చంద్రబాబునాయుడుగారిలోభయం, ఈ గజ దొంగల ముఠా అని చెబుతూ ఉంటాను. దోచుకో, పంచుకో, తినుకో బ్యాచ్. ఈ ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5లు తట్టుకోలేక ఎంత బాధపడుతున్నాయో, వాళ్ల ఆక్రోశం, బమ్మిని తిమ్మి చేయడానికి, తిమ్మిని బమ్మి చేయడానికి ఎంతో కష్టపడుతున్నారు. ఇది వాస్తవం అంటే కాదు అని ఇలా కథలు కథలుగా అల్లేసి చంద్రబాబునాయుడుగారిని కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తూ ఉంటే, ఇంత దారుణంగా ఈ గజ దొంగల ముఠా గత ప్రభుత్వంలో ఆపరేట్ చేసిందని చెప్పడానికి ఇవే నిదర్శనాలు అని చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

సా.4.20

డిటిపి (దోచుకో, తినుకో, పంచుకో) సాక్ష్యం, ఆధారాలతో సహా ..

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః ఇప్పుడు సమయం 4.20 అయ్యింది సార్.

(సభలో నవ్వులు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY)ః కరెక్ట్‌గా ఇది అయిపోయేసరికి సమయం కూడా 4.20. కరెక్ట్‌గా ఇదే టైంలోనే జరిగింది. అధ్యక్షా, ఇది చంద్రబాబు గారు చేసిన నిలువ దోపిడీ భాగోతం. ఈ గజ దొంగల ముఠా ఇన్ని దారుణాలు చేసి, చట్టం నుంచి తప్పించుకోడానికి వేస్తున్న ఎత్తులు అన్నీ ఇన్నీ కాదు. అయినప్పటికీ నేరగాళ్లకు ఎప్పుడైనా సరైన సమయంలో దేవుడు మొట్టికాయలు వేస్తాడు. ప్రజలు కూడా కచ్చితంగా ఇప్పటికే మొట్టికాయలు వేశారు. ఇటువంటి గజదొంగల ముఠా ఇక మళ్లీ ఏ రోజు కూడా రాజ్యాధికారం చూడకుండా ప్రజలు ఇంకా గట్టిగా మొట్టికాయలు వేసే రోజులు కూడా దగ్గర్లో ఉన్నాయి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే ఈ విషయం మీద చర్చ జరుగుతోంది. వక్రీకరించే కార్యక్రమాలు రకరకాలుగా జరుగుతున్నాయి. వాళ్ల దగ్గర మీడియాలు ఎక్కువ ఉన్నాయి. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5 ఉంది. వాళ్లు నిజాన్ని అబద్ధం చెయ్యగలుగుతారు. ఒక అబద్ధాన్ని నిజం చెయ్యగలుగుతారు. అంత skilled manpower, skilled establishments వాళ్ల దగ్గర ఉన్నాయి. కాబట్టి కనీసం ఈ సభ ద్వారా వాస్తవాలు ఏమిటి అనేది మన శాసనసభ్యులకే కాకుండా బయట ప్రజలందరికీ కూడా తెలియచెప్పే ఒక ప్రయత్నంలో భాగంగా సాక్ష్యాలు, ఆధారాలతో సహా చూపించడం జరిగింది. థాంక్యూ అధ్యక్షా...

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 9.AM on Thursday.

(The House then adjourned at 04.22 P.M. to meet again at 09.00 am on Thursday, the 23rd March, 2023)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”